



అందం.. అదిరిపోవాలి

Sunday Special



- పురుషుల్లో అందంపై పెరుగుతున్న ఆసక్తి
- శరీరాకృతిపై ప్రత్యేక శ్రద్ధ
- మగవారికీ ప్రత్యేక బ్యూటీ పార్లర్‌లు
- స్కిన్ కేర్ ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ

అందంపై మగువలకే మక్కువ ఎక్కువ అన్నది నిన్నటి మాట.. నేడు మగానుభావుల్లోనూ సౌందర్య తృష్ణ పెరిగిపోతోంది. ఇందుకు వయసూ అడ్డం కావడం లేదు.. ఇద్దరు ముగ్గురు పిల్లల తండ్రులకూ అందంపై మమకారం పెరుగుతోంది. ఆ ఆసక్తి వారిని ఇప్పుడిప్పుడే బ్యూటీపార్లర్ల వైపు అడుగులు వేయిస్తోంది. పురుషుల్లో అందంపై పెరుగుతున్న ఆసక్తిపై ఈవారం 'సండే స్పెషల్'... 10



ఆంధ్రజ్యోతి
అమరావతి విజయవాడ

ANDHRAJYOTHY | ఆదివారం 13 ఆగస్టు 2017 | 20 పేజీలు | ★★★★★



ఈ గోతుల ఒప్పందమేంటి?

- నగర రహదారులపై అడ్డంగా తవ్వకాలు
- గ్యాస్ లైన్‌ల కోసమని జవాబు
- ఒప్పంద వివరాలు వెల్లడించాలని నేతల డిమాండ్

అడ్డగోలు తవ్వకాలపై అవగాహన లేదు. తవ్వక ఒప్పందాలపై ఆరానే లేదు. పుష్కరాల సందర్భంగా కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన రోడ్లను గ్యాస్ లైన్ల పేరిట అడ్డంగా తవ్వుకుంటూ పోతుంటే కార్పొరేషన్ అధికారులు పరోక్షంగా సహకరిసున్నారు. స్థానికులు ప్రశ్నించే వరకు తవ్వకాలపై కార్పొరేటర్లకు కూడా అవగాహన లేకపోవడం గమనార్హం. సమాచారం ఇవ్వాల్సిన వీఎంసీ పెద్దలు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. 14



దేదీప్యం

- పవిత్ర సంగమంలో వైభవంగా నిత్య నవహారతుల వార్షికోత్సవం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- 360 మంది కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు

9



చిన్నాపురానికి వరాల జల్లు

- పల్లె నిద్రలో కలెక్టర్ లక్ష్మీకాంతం 7



భారీ బందోబస్తు నడుమ

బందరు రోడ్డులో ఆక్రమణల తొలగింపు 8

కుడి ఎడమైనా..



చేతి వాటాన్ని నిర్ణయించేది మెదడే

నేడు అంతర్జాతీయ లెఫ్ట్‌హ్యాండర్స్ డే

సత్యనారాయణపురం / విజయవాడ ఫీచర్స్

ఎడమ చేతితో డబ్బులు ఇస్తే కోపంగా చూస్తారు.. రాస్తుంటే వింతగా చూస్తారు. ఆ చేతితో ఏదైనా వస్తువు ఇస్తే కుడి చేత్తో ఇవ్వమంటారు. ఎడం చేత్తో నమస్కారం చేస్తే ముఖం చిట్లిస్తారు. ఎవరి నమ్మకం ఎలా ఉన్నా, ఎడమ చేతి వాటం అంగవైకల్యం కాదని డాక్టర్లు చెబుతున్నారు. ఇదంతా ఎలా ఉన్నా ఆగస్టు 13ను వరల్డ్ లెఫ్ట్ హ్యాండర్స్ డేగా జరుపుకుంటున్నారు. ఈ ఆచారం 1992లో మొదలైంది. ఎడమచేతి వాటం వారంతా తమ ప్రత్యేకతను, గుర్తింపును తెలియచెప్పేందుకు 1990లో ఓ సంఘాన్ని కూడా స్థాపించారు. కవలల్లో 76 శాతం మందికి ఈ లక్షణం వచ్చే అవకాశం ఉంటుందని పరిశోధనలు తెలియ చేస్తున్నాయి. నగరంలోని ఎడమ చేతి వాటం ఉన్న వారిని పలకరించగా ఇదేమీ ప్రత్యేక లక్షణంగా భావించట్లేదన్నారు. తాము అందరి లాంటి వారమే అంటున్నారు.

ఎడమచేతి వాటానికి కారణాలు

తల్లి గర్భంలో ఉన్నప్పుడే జన్యుపరమైన కారణాల వల్ల ఎడమచేతి ఉపయోగం అలవాటు అవుతుంది. పసిపిల్లలు తాము నోటి దగ్గరగా ఏ చేయి ఉంచుతున్నారో గమనించడం ద్వారా పరిశీలించవచ్చు. కుడి చేతికి అనారోగ్య కారణాల వల్ల ఎడమ చేతిని ఉపయోగించడం అలవాటు చేసుకుంటారు. మస్తిష్కంలోని కుడి ఎడమ పార్శ్వాల అభివృద్ధిలో తేడా వల్ల కూడా ఎడమ చేతి అలవాటు వస్తుంది. గర్భంలో ఉన్న శిశువు అనేక సార్లు అల్ట్రా సౌండ్ పరీక్షలకు గురికావడం వల్ల కూడా ఎడమ చేతివాటం వచ్చే అవకాశం ఉంది.

ఆశ్చర్యకరమైన నిజాలు

ఎడమ చేతి వాటం ఉన్న వారిలో అధిక శాతం కుడివైపునకు అభిముఖంగా ఉండేలా చిత్రాలు గీస్తారు. కవలల్లో ఒకరికి ఎడమ చేతి వాటం ఉండే అవకాశం ఎక్కువగా ఉంది. టెన్నిస్, బేస్‌బాల్, స్విమ్మింగ్ ఆటలు ఆడేవారు ఎడమ చేతి వాటం వారే అధికంగా ఉంటారు. వీరికి సర్దుకుపోయే స్వభావం ఉంటుంది. మా కింతోష్ కంప్యూటర్‌ను కనుగొన్న ఐదుగురిలో నలుగురు ఎడమ చేతి వాటం వారే. అపోలో అంతరిక్షానికి వెళ్లిన నలుగురిలో ఒకరు ఎడమ చేతి వాటం వారే. వీరిలో భాషానైపుణ్యాలు, అధిక ప్రజ్ఞావంతులుగా ఉంటారు.



ఎందరో ప్రముఖులు..

జాతిపిత మహాత్మా గాంధీ, ప్రధాని నరేంద్రమోది, టాటా గ్రూప్ అధినేత రతన్ టాటా, క్రికెట్ గాడ్‌గా సుప్రసిద్ధుడైన మన సచిన్ టెండూల్కర్, బిగ్ బీ అమితాబ్‌బచ్చన్, ప్రపంచ ప్రసిద్ధ గ్రీక్ తత్వవేత్త అరిస్టాటిల్, విశ్వవిఖ్యాత ఫుట్‌బాలర్ పీలె ది గ్రేట్, చందమామపై తొలిగా కాలూనిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ప్రఖ్యాత చిత్రకారుడు లియొనార్డో డావిన్సీ, ప్రసిద్ధ సైంటిస్ట్ మేరీ క్యూరీ, విశ్వవిఖ్యాత పారిశ్రామిక వేత్త హెన్రీ ఫోర్డ్, చివరి ఎనిమిది మంది అమెరికా అధ్యక్షుల్లో ఐదుగురిది ఎడమచేతి వాటమే (బరాక్ ఒబామా, బిల్‌క్లింటన్, జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్, రొనాల్డ్ రీగన్, గెరాల్డ్ ఫోర్డ్), టెన్నిస్ దిగ్గజాలు జాన్ మెక్‌న్రో, రాఫెల్ నదాల్‌ల శక్తి సామర్థ్యాలు బుద్ధి జీవిగా మనిషి సత్తాను చాటాయి.

లెఫ్ట్ హ్యాండర్స్‌డే ఆవిర్భవించిందిలా...,


ప్రపంచ జనాభాలో పది శాతం మంది ఎడమ చేతి వాటం వ్యక్తులు ఉన్నారు. దైనందిన అవసరాలకు కుడి చేతి వాటం వ్యక్తులు ఉపయోగించే వస్తువులనే వాడాల్సి వస్తోంది. దీంతో శతాబ్దాలుగా ఎడమ చేతి వాటం ఉన్న వారు అసౌకర్యానికి గురికావాల్సి వస్తోంది. లెఫ్ట్‌హ్యాండర్స్ ఎదుర్కొంటున్న ఈ రకమైన ఇబ్బందులతో వారి సామర్థ్యాలపై ప్రభావం చూపిస్తోందని కుడిచేతి వాటం వ్యక్తులు వాడే వస్తువులకు తాము వాడాల్సిన వాటికి నడుమ వ్యత్యాసంపై అందరికీ అవగాహన కల్పించాలని 1976 ఆగస్టు 13న లెఫ్ట్‌హ్యాండర్స్ ఇంటర్నేషనల్‌గా ఏర్పడ్డారు. నాటి నుంచి ఏటా ఆగస్టు 13ను అంతర్జాతీయ ఎడమచేతి వాటం వ్యక్తుల దినోత్సవంగా వ్యవహరిస్తున్నారు. ఏటా ఆగస్టు 13న ప్రపంచ వ్యాప్తంగా ఎడమ చేతి వ్యక్తుల బలాలు, బలహీనతలు, అనుకూలతలు, అననుకూలతలపై లెఫ్ట్‌హ్యాండర్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో చర్చలు, సదస్సులు నిర్వహిస్తున్నారు. మనదేశంలోనూ గత కొన్నేళ్లుగా ఆగస్టు 13న ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నారు.



అదొక ప్రత్యేక గుర్తింపు

ఎడమచేతితో రాసే అలవాటు నాకు పుట్టుకతో వచ్చింది. దాని వల్ల నాకేమి ఇబ్బంది లేదు. కుడి చేత్తో రాసేవారికి సమానంగా, అంతే వేగంగా రాయగలను. ఎడమ చేత్తో రాయడం వల్ల అందరూ నన్ను ప్రత్యేకంగా చూస్తారు.

- ఉపద్రష్ట లక్ష్మణసూరి, ఫిజిక్స్ లెక్చరర్ చైతన్యకళాశాల



దైనందిన వస్తువుల వాడకంలో లెఫ్టీస్‌ను బాధించే అంశాలివే

- స్పైరల్ బౌండ్ నోట్‌బుక్‌లో రాస్తుంటే చేతి కింద స్పైరల్ రింగ్స్ గుచ్చుకుంటూ ఉంటాయి. అది వారి చేతిరాతను ప్రభావితం చేస్తుంది.
- కంప్యూటర్ కీ బోర్డులో నెంబర్ ప్యాడ్ కుడిచేతివైపు ఉండటం వలన లెఫ్టీస్ ఇబ్బంది పడుతుంటారు.
- బాల్ పాయింట్ పెన్‌తో రాసే సమయంలో బాల్ మొండికేస్తుంటుంది.
- ఐపాడ్ వాడేవారికి ఎడమచేతిలో పాడ్‌ను పట్టుకుంటే పేజీని జరపాలంటే ఇబ్బందిగా ఉంటుంది.
- కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థుల కుర్చీలకు రైటింగ్ డెస్కులు కుడి చేతివైపే ఏర్పాటు చేయడం
- కెమెరా బటన్ కుడిచేతివైపే ఉండటం వలన ఎడమ చేతి వాటం వారికి ఫొటో తీయడం ఇబ్బందిగా ఉంటుంది.
- చేతి గడియారాల్లో సమయాన్ని మార్చే బటన్‌లు, మరలు కుడి చేతివైపే ఏర్పాటు చేయడం వలన లెఫ్టీస్ పరిస్థితి దారుణంగా ఉంటోంది.
- డోర్‌లు తెరవడానికి కుడిచేతినే ఉపయోగించేలా ఏర్పాట్లు చేయడం ఇబ్బందుల పాలుచేస్తోంది.
- వంటింట్లో వాడే కత్తులు, పీలర్స్, ఓవెన్‌లు కుడిచేతి వాటం వారికే అనుకూలంగా రూపొందిస్తున్నారు.
- ఎడమచేతి వారు గిటార్ వాయించాలంటే తిరగతిప్పాల్సిందే.
- పవర్‌టూల్స్, పెయింట్ రోలర్స్, బాక్స్ కటర్స్, గార్డెన్ కట్టర్స్, రెంచ్‌లు కుడిచేతి వాటం వారికే రూపొందించారు.



సెంటిమెంట్లకు దూరంగా ఉండాలి

ఎడమ చేతితో రాయటం అనేది కేవలం శారీరక నిర్మాణ క్రమంలో జరిగిన కొన్ని మార్పుల వల్ల ఏర్పడే ప్రక్రియ మాత్రమే. దీనిలో ఎటువంటి మూఢ నమ్మకాలు సెంటిమెంట్లు పెట్టుకోవటం అనవసరం. కండరాల పెరుగుదల నిర్మాణంలో మార్పుల వల్ల ఇలా జరుగుతుంది. ప్రాచీన సంప్రదాయంలో ఎడమ చేతితో చిన్న వస్తువు ఇచ్చినా తీసుకోరు. ఎడమచేతి వాటం ఉన్న వ్యక్తులను వింతగా పరిశీలనగా చూడకుండా వారిని మనలో ఒకరిగా చూడాలి. అప్పుడే స్వేచ్ఛగా సమాజంలో అందరితో పాటు కలిసి ఉంటారు.

- డాక్టర్ బి.ప్రసాద్, సైకాలజిస్ట్ విజయవాడ

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 21 నుంచి నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 11వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను శనివారం జారీ చేస్తారు. సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నాం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

కుటుంబ కలహాలతో దంపతుల ఆత్మహత్య

కోనాయపాలెం (చందర్లపాడు): కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన చందర్లపాడు మండలం కోనాయ పాలెంలో జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన దంపతులు కన్నెకంటి దాసు (40), కన్నెకంటి బుజ్జి (36)లకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. శుక్రవారం రాత్రి దంపతులు గొడవపడి పురుగుల మందు తాగారు.

సొంతంగా అర ఎకరం పొలం ఉన్న దాసు మరో మూడెకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. వ్యవసాయంలో కలసి రాక అప్పులపాలయ్యాడు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం భార్యాభర్తల మధ్య చెలరేగిన చిన్న వివాదం వారి ఆత్మహత్యలకు దారి తీసింది. భార్యతో గొడవ పడిన దాసు ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగే ప్రయత్నం చేయడంతో చిన్న కుమారుడు వంశీ అడ్డుకున్నాడు. అంతలోనే భార్య బుజ్జి హఠాత్తుగా పురుగుల మందు తాగింది. దీంతో పిల్లలు ముగ్గురు తల్లిని రక్షించుకునే ప్రయత్నం చేస్తుండగా, తండ్రి కూడా పురుగుల మందు తాగాడు. ఇరువురినీ నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. ఇరువురూ మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. కుమార్తె స్నేహ డిగ్రీ పూర్తి చేసి టైలరింగ్ చేస్తోంది. పెద్ద కుమారుడు నవీన్ ఇంటర్ పూర్తి చేయగా, చిన్న కుమారుడు వంశీ ఇంటర్ చదువుతున్నాడు. మృతదేహాలను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్‌లు సందర్శించి నివాళులర్పించారు.



ఆత్మహత్యకు పాల్పడ్డ దంపతులు దాసు, బుజ్జి మృతదేహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

- మూలపాడులో ఊక లారీని వెనుక నుంచి ఢీకొన్న కారు
- తల్లీకూతుళ్ల మృతి
- ఇద్దరు పిల్లలు, డ్రైవర్‌కు గాయాలు
- కంకిపాడులో లారీ ఢీకొని విశ్రాంత ఉద్యోగి మృతి

మూలపాడు (ఇబ్రహీంపట్నం): జాతీయ రహదారిపై మూలపాడు వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీకూతుళ్లు మృతి చెందారు. హైదరాబాద్ వైపు నుంచి భీమవరం వెళుతున్న కారు మూలపాడు వద్ద ఊక లారీని ఢీ కొంది. ఈ ప్రమాదంలో కంతేటి రాజేశ్వరి (55) అక్కడికక్కడే మృతి చెందగా కంతేటి గాయత్రి (32) తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కారులో ప్రయాణిస్తున్న గాయత్రి కుమార్తెలు శ్రీజ (8), సహస్ర (7)లకు స్వల్ప గాయాలు, కారు డ్రైవర్ లోకేష్ (22)కు తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ప్రకారం హైదరాబాద్ జీడిమెట్లలో గాయత్రి టెక్నాలజీస్ పేరుతో వ్యాపారంలో స్థిరపడ్డ ఎం.ఎస్.రాజు కుటుంబం భీమవరం సమీపంలో బంధువుల గృహ ప్రవేశానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. జీడిమెట్ల నుంచి టీఎస్ 08 ఈజడ్ 0005 కారులో బయలుదేరి వెళ్తుండగా మూలపాడు వద్ద ముందు వెళుతున్న ఊక లారీ అకస్మాత్తుగా పక్కకు రావటంతో వెనుక వేగంగా వస్తున్న కారుకు ఊక తగలటంతో ఊక కారుపై పడింది. డ్రైవర్‌కు దారి కనిపించక లారీని వెనుక నుంచి ఢీ కొట్టడంతో ఇరుక్కుపోయింది. ప్రమాదంలో రాజేశ్వరి మెడ తెగిపోవటంతో అక్కడక్కడే మృతి చెందింది. గాయత్రిని గొల్లపూడిలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ తరలించారు.



మృతి చెందిన తల్లీకూతుళ్లు రాజేశ్వరి, గాయత్రి


విశ్రాంత ఉద్యోగి మోహనరావు

కంకిపాడు: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం మంతెన గ్రామానికి చెందిన రైల్వే విశ్రాంత ఉద్యోగి వీరంకి మోహనరావు (70) కంకిపాడులోని అమ్ముల కేశవ రావు బజారులో ఇల్లు నిర్మించుకుంటున్నారు. మంతెన నుంచి కోడలితో పాటు ఇంటిని చూసేందుకు వచ్చాడు. బస్టాండ్ సెంటర్‌లో అమూల్య టీ సెంటర్ వద్ద విజయవాడ నుంచి ఉయ్యూరు వైపు వెళ్తున్న లారీ ఢీ కొంది. ఈ ప్రమాదంలో మోహన రావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై హనీష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

ప్రమాదానికి ట్రాఫిక్ ప్రధాన కారణం

బస్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండటంతో ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా అమూల్య టీ స్టాల్ వద్ద టీ తాగేందుకు అధిక శాతం మంది వాహనదారులు రోడ్డుపై నిలుపుతున్నారు. మరో వైపు ఉయ్యూరు వెళ్లే ఆటోలు, రోడ్డు సైడు చిన్న వ్యాపారులు అధికంగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇందులో భాగంగానే రోడ్డు ప్రమాదం జరిగిందని స్థానికులు వాపోతున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధం.. తప్పిన ప్రాణాపాయం

కంకిపాడు: వైర్లు షార్ట్ అయి కారుకు మంటలు వ్యాపించాయి. ఈ సంఘటన కంకిపాడులో శనివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కోమటిగుంట లాకులు సెంటర్‌కు చెందిన సిరివెళ్ల రామకృష్ణ కుటుంబ సభ్యులు మంగళగిరిలో బంధువుల ఇంట్లో వివాహ వేడుకకు హాజరయ్యారు. తిరిగి ఇంటికి వస్తుండగా కంకిపాడు ఎస్‌బీఐ సెంటర్‌లో కారు ఇంజన్ భాగంలో వైర్లు షార్ట్ అయి మంటలు వ్యాపించాయి. ప్రమాదాన్ని గుర్తించిన రామకృష్ణ, అతని కుటుంబ సభ్యులు కారును రోడ్డు పక్కన నిలిపివేసి కారులో నుంచి దిగేశారు. సమాచారం అందుకున్న కంకిపాడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కారు ఇంజన్ భాగం దగ్ధమైంది. ఎలాంటి ప్రాణ హాని జరగలేదు. దీంతో స్థానికులు, పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.


దగ్ధమవుతున్న కారు

నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలు సీజ్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నిబంధనలు పాటించని వాహనాలను రవాణా శాఖ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి రవాణా శాఖ ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. జిల్లా ఉప రవాణా శాఖాధికారి (డీటీసీ) మీరాప్రసాద్ నేతృత్వంలో సిబ్బంది దాడులు చేశారు. ఈ క్రమంలో న్యూ మార్నింగ్ ట్రావెల్స్‌కు చెందిన పీవీ 05 సీ 3366 నంబర్ బస్సు ఎలాంటి పన్నులు చెల్లించకుండా విశాఖ నుంచి గుంటూరు వెళుతోంది. దీంతో దానిని అక్కడికక్కడే సీజ్ చేశారు. వరంగల్ నుంచి ఒంగోలుకు గ్రానైట్ ఓవర్ లోడుతో వెళ్తున్న ఏపీ 27 డబ్ల్యూ 8559 నంబర్ వాహనాన్ని గుర్తించి సీజ్ చేశారు. ఏపీ 16 టీహెచ్ 3844, ఏపీ 05 టీటీ 6567 నంబర్ కలిగిన రెండు మ్యాక్సీ క్యాబ్‌లు పన్ను చెల్లించనందుకు సీజ్ చేశారు. తెలంగాణకు చెందిన టీఎస్ 7యూఈ 3806, టీఎస్ 08 యూఏ 3591, టీఎస్ 07 యూడీ 0154 నంబర్ కలిగిన మూడు మ్యాక్సీ క్యాబ్‌లను సీజ్ చేశారు.

చింతలపూడి ఎత్తిపోతలతో తొలగనున్న రైతుల ఇబ్బందులు

జి.కొండూరు: చింతలపూడి ఎత్తిపోతల పథకంతో ఈప్రాంత రైతులు సాగు నీటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని జి.కొండూరు మండల రైతు మాజీ ప్రధాన కార్యదర్శి, టీడీపీ సీనియర్ నేత మరీదు వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ మంత్రి దేవినేని ఉమా పలు చెరువులకు పైపులైన్లు వేయించి జి.కొండూరు మండలంలోని ఆరు చెరువులకు గోదావరి జలాలు సాగునీరుగా అందిస్తున్నారని కొనియాడారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: లై
నారాయణ : నేనే రాజు నేనే మంత్రి


నిర్మాణ దశలో షాదీఖానా

చురుగ్గా షాదీఖానా నిర్మాణ పనులు

కవులూరు (జి.కొండూరు): మండల పరిధిలోని కవులూరులో ముస్లిం ఏరియాలో ముస్లిం వెల్ఫేర్ ఫండ్స్ రూ.20 లక్షలతో షాదీఖానా నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ముస్లింల కోసం ఇక్కడ షాదీఖానా నిర్మించేదుకు గత నాలుగు మాసాల క్రితం మంత్రి ఉమా భూమి పూజ చేశారు. ఫస్ట్ ఫ్లోర్ శ్లాబ్ పూర్తయింది. మరి కొద్ది రోజుల్లో రెండో ఫ్లోర్ శ్లాబ్ మొదలు పెట్టనున్నట్లు ముస్లిం పెద్దలు తెలిపారు. షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు మంత్రి ఉమాకు ముస్లిం పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.


పనులు పరిశీలిస్తున్న పెదసాంబయ్య

డొంక రోడ్డుకు మరమ్మతులు

జి.కొండూరు: మండల పరిధిలోని వెల్లటూరు పడమర చెరువుకు వెళ్లే డొంక రోడ్డుకు నీటి సంఘం అధ్యక్షుడు పగడాల పెద సాంబయ్య శనివారం మరమ్మతులు చేయించారు. వాహనాల రద్దీకి, వర్షాలకు డొంక మొత్తం బురదకయ్యగా తయారవ్వడంతో రైతులు పొలాల్లోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆయన తన సొంత నిధులతో గత రెండు రోజుల నుంచి డొంకలోని బురదను బుల్‌డోజర్ సాయంతో బయటకు నెట్టించి ఇసుక మట్టితో మరమ్మతులు చేయించారు. ఇప్పుడు డొంకలో రాకపోకలు సాగించే వీలుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ వైర్లపై పచ్చని తీగె తొలగింపు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]



జి.కొండూరు: మండల కేంద్రమైన జి.కొండూరులో థియేటర్ రోడ్డులో ఓ విద్యుత్ స్తంభానికి ఉన్న విద్యుత్ వైర్లకు పాకిన పచ్చిని తీగెను విద్యుత్ సిబ్బంది తొలగించారు. ఈనెల 12న నిర్లక్ష్యానికి నిదర్శనం ఈచిత్రం అనే కథనం ప్రచురితమైంది. అందులో ప్రమాదకర స్థితిలో విద్యుత్ వైర్లకు తీగె పాకిన విషయాన్ని వివరించడంతో స్పందిన విద్యుత్ సిబ్బంది వైర్లపై పాకిన తీగెను శనివారం తొలగించారు.

చంద్రన్న బీమా అందజేత

వెలగలేరు (జి.కొండూరు): మండల పరిధిలోని వెలగలేరులో ఓ కుటుంబానికి టీడీపీ నేతలు శనివారం చంద్రన్న బీమా తక్షణ సాయం అందించారు. గ్రామానికి చెందిన మందాడి కోటేశ్వరరావు అనే వ్యక్తి అనారోగ్య కారణాలతో శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. అతనికి మంజూరైన చంద్రన్న బీమా తక్షణ సాయం రూ. 5 వేలను అతని భార్య కృష్ణవేణికి టీడీపీ నేతలు అందించారు.

వరద నీరు వృథాకు చెక్

- పులివాగులో బెడ్ డ్యాం మరమ్మతు పనులు పూర్తి
- గంగాదేవి సప్లై చానల్‌కు సైడ్ వాల్ నిర్మాణం
- మంత్రి ఉమా కృషికి రైతుల ప్రశంసల జల్లు

జి.కొండూరు: తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాగునీటి కష్టాలు చెప్పవలనవి కావు. చుక్క నీరు కనిపించినా రైతులకు ప్రాణం లేచివస్తుంది. నీరు వృథాగా పోతే రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారక తప్పదు. ఈ పరిస్థితుల నుంచి రైతుల్ని కాపాడాలంటే ప్రతి నీటి బొట్టును కాపాడుకోక తప్పదు. ఈ క్రమంలో ప్రభుత్వం వనరులుపైన దృష్టి సారించింది. ఇందులో భాగంగా పులివాగులో దశాబ్దాల క్రితం మరమ్మతులకు గురై ఉన్న బెడ్‌డ్యాంకు మరమ్మతులు చేయించింది. పులివాగు వరద నీరు వృథాగా బుడమేరులోకి మళ్లకుండా నిలువరించేందుకు నిర్మించిన ఈబెడ్‌డ్యాంకు అవసరమైన మరమ్మతులతో పాటు రైతులకు ప్రయోజనం కలిగించేలా పనులు చేపట్టడం విశేషం.

సుమారు మూడు దశాబ్దాల క్రితం పినపాక గంగాదేవి చెరువు సప్లై చానల్ సమీపంలో పులివాగులో నిర్మించిన బెడ్ డ్యాం మరమ్మతులకు గురయింది. దీంతో ప్రతి వర్షాకాంలో పులివాగుకు వరద వస్తే అది ఇక్కడ నిల్వ ఉండకుండా నేరుగా బుడమేరులోకి వృథాగా పోతుది. దీంతో గంగాదేవి చెరువుకు సాగు నీరు సప్లై చానల్ ద్వారా చేరడం లేదు. పైగా సప్లై చానల్‌కు ఉన్న ఇనుప షట్టర్లు దొంగలు తస్కరించారు. ఈ బెడ్‌డ్యాం స్థితిగతులను మంత్రి ఉమా స్థానిక టీడీపీ నేతల ద్వారా తెలుసుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన నాబార్డు నుంచి రూ.46 లక్షలు మంజూరు చేయించారు. ఆ నిధులతో బెడ్ డ్యాం మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయించారు. దీంతో పాటు లోపలి వాల్‌కు రెండు చెవికట్లు కట్టారు. దిగువ భాగంలో యాప్రాన్ ఏర్పాటు చేశారు. గంగాదేవి చెరువు సప్లై చానల్‌కు సుమారు 30 మీటర్ల మేర కాలువను బలోపేతం చేశారు. సాగునీరు సరఫరా చేసుకునే విధంగా రెండు షట్టర్లను ఏర్పాటు చేశారు. పనులు పూర్తి కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


బెడ్‌డ్యాం దిగువున పూర్తి చేసిన యాప్రాన్


సప్లై చానల్‌కు సైడ్‌వాల్

మంత్రి ఉమా వల్లే సాధ్యం



ఏళ్ల తరబడి దెబ్బతిన పడి ఉన్న బెడ్‌డ్యాం మరమ్మతులకు నోచుకోకపోవడంతో రైతులు పడే ఇబ్బందుల్ని తెలుసుకున్న మంత్రి ఉమా నిధులు విడుదల చేసి అధికారుల్ని పరుగులు పెట్టించి సకాలంలో పనులు పూర్తయ్యేలా చేశారు.

-వి. వెంకటేశ్వరరావు (టీడీపీ నేత)

చెరువు ఆయకట్టుకు ఢోకా లేదు



పినపాక గంగాదేవి చెరువు కింద ఉన్న 300 ఎకరాల ఆయకట్టుకు ఢోకా లేదు. బెడ్‌డ్యాం మరమ్మతులు పూర్తి కావడంతో పులివాగులో వృథాగా పోయే వరదకు అడ్డుకట్ట పడినట్లైంది. సప్లై చానల్ సైతం బాగుపడింది.

నాగేశ్వరరావు (నీటి సంఘం అధ్యక్షుడు)


కృష్ణుడు వేషధారణలో విద్యార్థులు

ఆకట్టుకున్న కృష్ణాష్టమి వేడుకలు

జి.కొండూరు: శ్రీవెంకటేశ్వర విద్యాలయంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పలువురు చిన్నారులు గోపికల వేషధారణలో, బాలురు చిన్ని కృష్ణుడు వేషధారణతో అలరించారు. ముద్దు ముద్దు మాటలతో గోపికలు చిన్ని కృష్ణులను ఆట పట్టించారు. అనంతరం ఐదవ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని ఆనందరంగా గడిపారు. ఈసందర్భంగా అంతరించి పోతున్న సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రిపైనా ఉందని పాఠశాల డైరెక్టర్ గరిమెళ్ల సుబ్బారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రేణుక, ఉపాధ్యాయులు ఉన్నారు.

అభివృద్ధి పనులను ప్రచారం చేయాలి

రెడ్డిగూడెం: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కుదపలో మండల టీడీపీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాల్లోని సమస్యలను గ్రామ పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు.

వనం - మనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోటకూర నారాయణరావు, టీడీపీ ఉపాధ్యక్షుడు విజయబాబు, కుదప సర్పంచ్ భిక్షాలు, విస్సన్నపేట 25 డీసీ ఛైర్మన్ నాదెళ్ల కేశిబాబు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మల్లవల్లి ప్రహ్లాద్, కుదప గ్రామపార్టీ అధ్యక్షుడు సత్యం పాల్గొన్నారు.

ధన్వంతరి వైద్య శిబిరం నేడు

జి.కొండూరు: మండల పరిధిలోని కవులూరు ధన్వంతరి వైద్యశాలలో ధన్వంతరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 13న ఆదివారం ఉచిత మధుమేహ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ జువ్వా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

టీడీపీ మండల సమావేశం రేపు

జి.కొండూరు: టీడీపీ మండల కార్యకర్తల సమావేశం ఈనెల 14 సోమవారం సాయంత్రం కోడూరు బీసీ కాలనీ సమీపంలో నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఉయ్యూరు వెంకట నరసింహారావు, కొల్లి నాగేశ్వరరావులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

హమీద్ అన్సారీ వ్యాఖ్యలు గర్హనీయం

మైలవరం టౌన్: దేశంలోని ముస్లింలలో అభద్రతా భావం ఉందని హమీద్ అన్సారీ అనడం తగదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రఘునాథరెడ్డి అన్నారు. శనివారం మైలవరంలో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లపాటు ఉప రాష్ట్రపతిగా పనిచేసిన అన్సారీ కాంగ్రెస్ భావాజాలంతో మాట్లాడుతున్నారన్నారు. దేశంలో ముస్లింలు ఎవరూ అభదత్రాభావానికి గురవ్వడం లేదని, గతంలో వాజ్‌పేయ్, ప్రస్తుతం నరేంద్ర మోదీలు ముస్లింల జీవన విధానానికి తగిన విధంగా పరిపాలన చేస్తున్నారన్నారు.

పల్లెకూ పాకిన గంజాయి

- పోలవరం కాల్వ కట్టపై దమ్మర దమ్..
- విజయవాడ నుంచి వస్తున్న గంజాయి
- నిఘా పెట్టాలంటున్న స్థానికులు

విజయవాడ రూరల్ : గంజాయి అలవాటు గ్రామీణ ప్రాంతలకు పాకింది. విజయవాడ నగరానికి సమీపంలోని గ్రామాలను గంజాయి వ్యాపారులు టార్గెట్ చేసుకుంటున్నారు. తమకు తెలిసిన ఒకరిద్దరి ద్వారా గ్రామాల్లోని యువతను గంజాయి మత్తులో జోగేలా చేస్తున్నారు. రూరల్ మండలం నున్నలో ఇటీవల గంజాయి వినియోగం విపరీతంగా పెరిగింది. 15 ఏళ్ల వయస్సు నుంచి 20 ఏళ్ల వరకు వయస్సున్న యువతను వ్యాపారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. నున్నలోని పోలవరం కుడి ప్రధాన కాల్వ కట్టపై ప్రతి రోజూ సాయంత్రం గంజాయి అమ్మకాలు సాగుతున్న ట్లు స్థానికులు చెబుతున్నారు. పదుల సంఖ్యలో కుర్రకారు కాల్వ కట్టపై గంజాయి పీల్చుతూ మత్తులో జోగుతున్నారని ఈ ప్రాంత రైతులు తెలిపారు. కాల్వ కట్ట పొడవునా నలుగురైదుగురు గ్రూపులుగా ఉండి గంజాయి తాగుతున్నారు. ఇటీవలే నున్న రూరల్ పోలీసులు గంజాయి మత్తులో ఘర్షణకు దిగిన యువతపై కేసు నమోదు చేశారు. అయినప్పటికీ ఎక్కడా గంజాయి అమ్మకాలు ఆగటంలేదు. ఈ విషయంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. పోలవరం కాల్వ కట్టపై నిఘా ఏర్పాటు చేసి గంజాయి మత్తు నుంచి యువతను కాపాడాలని కోరుతున్నారు.

ఘనంగా వనమహోత్సవం

కొండపల్లి : స్థానిక క్రాంతి హైస్కూల్‌లో శనివారం ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో 68వ వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ వెనిగళ్ల అమ్మాజీ మాట్లాడుతూ మొక్కలను సంరక్షించడం మన అందరి బాధ్యతని, దాని వల్ల మానవుల మనుగడ మెరుగవుతుందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వన సంరక్షణ అవశ్యకత గురించి వివరించారు. ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ మొక్కతో మానవ జీవతం ముడిపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వెనిగళ్ళ మురళి, ఫారెస్ట్ అధికారులు కల్యాణి, హరిబాబు, ఎస్.సుధాకర్, పి.శివకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళితవాడలో మురుగు తొలగింపు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

జి.కొండూరు: మండల పరిధిలోని వెల్లటూరులోని దళితవాడలో రోడ్లపై ఖాళీ స్థలాల్లో నిలిచిన వర్షపు నీటిని బయటకు పంపే చర్యలు పంచాయతీ కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు చేపట్టారు. ఈనెల 12న ఆంధ్రజ్యోతిలో దయనీయం అనే కథనంలో వెల్లటూరు దళితవాడ వాసుల కష్టాలను వివరించాం. దీంతో అధికారులు స్పందించారు. అధ్వానంగా ఉన్న రోడ్లను బాగు చేయించారు. మురుగు నీరు బయటకు పంపేందుకు అన్ని చర్యలు చేపట్టారు. అధికారుల్ని కదిలించి ఏళ్ల తరబడి తిష్ట వేసిన సమస్యను పరిష్కరింప చేసినందుకు గాను దళిత వాడ వాసులు ఆంధ్రజ్యోతికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

రూ.99,100 నగదు స్వాధీనం

జి.కొండూరు: మండల పరిధిలోని పికపాక శివారు కడింపోతవరం గ్రామం సమీపంలో ఓజామాయిల్ తోటలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న జూద కేంద్రంపై ఎస్సై డి.రాజేష్ శుక్రవారం అర్ధరాత్రి సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేశారు. 11 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.99,100ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

హ్యాపీ సండే భారం భరించలేం

విజయవాడ రూరల్ : పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారాన్ని మోపే హ్యాపీ సండే కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తా శ్రీనివాసరావు డిమాండు చేశారు. ప్రతి వారం హ్యాపీ సండే నిర్వహించటం వల్ల వేలాది సెలవు దినాన్ని కోల్పోవటమే కాకుండా తమపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు నివేదించినా ఏమాత్రం పట్టించుకోవటంలేదని తెలిపారు. విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సంఘం జిల్లా సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో హ్యాపీ సండే నిర్వహణ, కార్యదర్శులపై అదనపు భారం తదితర వాటిపై చర్చించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ హ్యాపీ సండే కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులపై రెవెన్యూ, మండల పరిషత్ అధికారుల పెత్తనం పెరిగిపోయిందన్నారు. ఈ సమా వేశంలో సంఘం గౌరవాధ్యక్షుడు డీవై దాసు, రాష్ట్ర నాయకుడు రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, విజయవాడ డివిజన్ అధ్యక్షుడు జీబీ శ్రీనివాసరావు, కోశాధికారి కోటేశ్వరరావు, నాయకులు మస్తాన్‌రావు పాల్గొన్నారు.

కార్పెంటర్ కుటుంబానికి ఆర్థిక సాయం

మైలవరం టౌన్: స్థానిక దేవునిచెరువుకు చెందిన కార్పెంటర్ వర్కర్ సురోజు తిరుపతిరావు శనివారం గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా మైలవరం మండల కార్పెంటర్ ఓనర్ అండ్ వర్కర్ అసోసియేషన్ సభ్యులు తిరుపతిరావు కుటుంబానికి రూ.మూడు వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మృతికి సంతాపంగా షాపులు మూసివేసి కార్పెంటర్లు నివాళులర్పించారు.

పేకాట నిర్వాహకుడి అరెస్టు

జి.కొండూరు: మండల పరిధిలో పలుచోట్ల పేకాట నిర్వహిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్న వైనమిది. మండల పరిధిలోని కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన దొంతాల జీవన్‌కుమార్ కొంతకాలంగా వ్యసనపరుల వద్ద నుంచి కొంత నగదును వసూళ్లు చేసి పేకాట శిబిరాలను గుట్టుచప్పుడు కాకుండా ప్రదేశాలు మార్చి మార్చి నిర్వహిస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

శుక్రవారం అర్ధరాత్రి జరిగిన పేకాట శిబిరంపై దాడిలో ఇతన్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

బైపాస్ రోడ్డులో గుంతను పూడ్చరూ



ప్రమాదకరంగా గుంత

గొల్లపూడి : నిత్యం రోజుకు వందలాది వాహనలు తిరుగుతూ ఉండే గొల్లపూడి బైపాస్ రోడ్డులో పెద్ద గుంతపడింది. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులు ఆ గుంటలో పడి ప్రమాదాల భారినపడుతున్నారు. గుంతలో నీళ్ల చేరడంతో అది కానరావడంలేదు. గుంటలోకి దిగిన ద్విచక్ర వాహనదారులు పడిపోతున్నారు. సంబంధిత అధికారులు గుంతను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

జి.కొండూరు: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడాలని తెలుగుదేశం నాయకులు అన్నారు. మండల పరిధిలోని దుగ్గిరాలపాడులోని ప్రధాన వీదుల్లో వనం మనం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం నేతలు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట కృష్ణారావు, నీటిసంఘం అధ్యక్షుడ నరసింహారావు, శివశంకరప్రసాద్, మాజీ సర్పంచ్ బాలయ్య, తదితరులున్నారు.



మొక్కలు నాటుతున్న టీడీపీ నాయకులు



బహుమతులు సాధించిన విద్యార్థులతో ప్రతినిధులు

సృజనాత్మకతను వెలికితీయాలి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని విజయవాడ చిల్డ్రన్ ట్యూటోరియల్ సొసైటీ అధ్యక్షుడు పి.కె.సాంబశివరావు అన్నారు. వీసీఎస్ కొండపల్లి డివిజన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం, చేతిరాత, నీతి పద్యాలపై పోటీలను కొండపల్లి ఈఎం హైస్కూల్‌లో శనివారం నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాడెంట్ కె.మల్లిఖార్జునరావు, వెనిగళ్ల మురళీమోహన్, బాలచందర్, వి.వెంకటేశ్వరరావు, హబీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కృష్ణాష్టమి వేడుకలు

గొల్లపూడి : గొల్లపూడి ఇండియన్‌స్ప్రింగ్స్ స్కూల్‌లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. విద్యార్థులు కృష్ణుని వేషధారణలో, విద్యార్థినీలు రాధ వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. చిన్ని కృష్ణులు ఉట్టి కొట్టే విధానం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో స్కూల్ జాయింట్ డైరక్టర్ కొమ్మారెడ్డి చైతన్య ఇన్‌చార్జి వాణి, పద్మజ, రోటరీ క్లబ్ గొల్లపూడి ప్రెసిడెంట్ చౌదరి, సుధీర్, రత్నబాబు, దామోదర్ పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో..

నున్న (విజయవాడ రూరల్): విజయవాడ రూరల్ మండలం నున్న రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో ఈ వేడుకలలో పాల్గొని అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ పి నీలిమా విద్యార్థులకు కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో నున్న బ్రాంచ్ అకడమిక్ ఆఫీసర్లు జ్యోతి, సీత, మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.



గొల్లపూడి ఇండియన్ స్ప్రింగ్స్‌లో..



నున్న రవీంద్రభారతి విద్యార్థులు..

శ్రీ చైతన్యలో ఘనంగా కృష్ణాష్టమి

ఇబ్రహీంపట్నం: శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, సత్యభామ వేషధారణలో అలరించారు. పాఠశాల ఆవరణలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయరాజు మాట్లాడుతూ సంప్రదాయ పండుగల సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని తెలియజేస్తాయన్నారు.

విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్

శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులకు శనివారం తట్టు, రూబెల్లా నివారణకు ఎమ్మాఆర్ వ్యాక్సిన్‌ను స్థానిక ఎఎన్‌ఎంలు వేశారు. వ్యాధి నివారణకు పాఠశాల పిల్లల అందరూ ఎమ్మాఆర్ వ్యాక్సిన వేసుకోవాలని ప్రిన్సిపాల్ విజయరాజు విద్యార్థులకు సూచించారు.



కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు

ధూమ్...ధామ్‌గా దసరా ఉత్సవాలు





- లక్ష కుంకుమార్చన టికెట్లు రుసుములో మార్పు లేదు
- నాలుగుకోట్లకు పైగా వ్యయం
- ఎక్కడా దుబారా చేసేది లేదు
- భక్తులకు అసౌకర్యం కలిగించం
- దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఈవో ఎ.సూర్యకుమారి

ఆంధ్రజ్యోతి, విజయవాడ: రానున్న దసరా ఉత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహిస్తామని దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎ.సూర్యకుమారి చెప్పారు. దసరా ఉత్సవాలలో నిర్వహించే ప్రత్యేక లక్ష కుంకుమార్చన రుసుములలో ఎటువంటి మార్పు లేదని తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఊరేగింపులలో ప్రత్యేకత కనిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. శనివారం ఆమె ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో దసరా ఉత్సవాలు, ఇతర అంశాలపై మాట్లాడారు...

? ఈసారి దసరా ఉత్సవాల్లో ప్రత్యేకతలేమైనా ఉన్నాయా

● ఈసారి దసరా ఉత్సవాలలో ప్రత్యేకతలు తప్పనిసరిగా ఉంటాయి. ఉత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ముఖ్యంగా ఈసారి కొండపై ఉన్న చండీశ్వరుడి ఉత్సవ మూర్తిని కూడా ఊరేగింపులోకి తీసుకురావాలని అనుకుంటున్నాం. ఇంతవరకు చండీశ్వరుడి ఉత్సవ మూర్తిని ఎవరూ ఊరేగింపులోకి తీసుకురాలేదు. ప్రత్యేకంగా ఊరేగింపులో వినియోగించేందుకు కంచి నుంచి ప్రత్యేకమైన గొడుగులు, పూణే నుంచి కూడా ప్రత్యేకమైన గొడుగులను తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. పశ్చిమబెంగాల్ నుంచి గర్భ నృత్య బృందాన్ని కూడా రప్పించి ప్రదర్శన ఇప్పించాలని చూస్తున్నాం. అర్జున వీధిలో ఉత్సవాన్ని ధూమ్ ధామ్‌గా నిర్వహించాలని అనుకుంటున్నాం. కోలాట బృందాలు, ఇతరత్రాకళాబృదాలను పెద్ద సంఖ్యలో రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం... తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అనుకుంటున్నాం, లేజర్‌షో నిర్వాహకులతో కూడా మాట్లాడుతున్నాం.

? దసరా ఉత్సవాలలో లక్షకుంకుమార్చన రుసుములను నిర్ణయించారా

● దసరా ఉత్సవాల్లో లక్ష కుంకుమార్చన రుసుములు కిందటేడాదివే. ఈ వారంలోనే ఆన్‌లైన్‌ద్వారా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించడానికి ప్రయత్నిస్తున్నాం. మరోవైపు మీ సేవా కేంద్రాల వారితో కూడా సంప్రదిస్తున్నాం. వారితో ఒప్పందం కుదిరితే, ఆలయంలో ప్రతి షిఫ్ట్‌కు ఎంతమంది భక్తులను అనుమతించగలమో చూసి ఆమేరకు టికెట్లను బుకింగ్‌కోసం విడుదల చేయాలని చూస్తున్నాం. టికెట్ బుకింగ్ కోసం భక్తులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకంటాం. దీని పై ఇంకా ఆలోచన చేస్తున్నాం. లక్ష కుంకుమార్చన ప్రత్యేక రుసుం సాధారణ రోజుల్లో రూ.3000. మూల నక్షత్రం నాడు రూ.5000 చొప్పున రుసుం ఉండనున్నది. ఒక్కో షిఫ్ట్‌కు 200 నుంచి 250మంది దంపతులను అనుమతించే అవకాశం ఉంటుంది.

? దసరా ఉత్సవాలలో ఎంత మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు

● సాధారణంగానే ఇప్పుడు రోజుకు 30 వేలమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఇటీవల ముగిసిన శాకంబరీ ఉత్సవాలలో చివరిరోజున 55 వేల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. శుక్ర, ఆదివారాలలో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.ఈ దృష్ట్యా దసరా ఉత్సవాలలో కనీసం రోజుకు లక్షమంది వస్తారని అంచనా వేస్తున్నాం.

?రూ.300 టికెట్ ధరను తగ్గిస్తున్నారా

● ఇటీవల జరిగిన శాకంబరీ ఉత్సవాల సమయంలో కొందరు భక్తులు రూ.100 టికెట్ కొనుగోలు చేసి దర్శనం చేసుకుని, అమ్మవారిని మరింతగా చూడాలన్న ఆసక్తితో రూ.300 టికెట్ కొనుగోలు చేసి అమ్మవారి దర్శనానికి వెళ్ళారు. భక్తులు రూ.300 రుసుంకు అలవాటుపడ్డారు. వాస్తవంగా కిందటిసారి రుసుం రూ.500 చేయాలని అనుకున్నాం. అయితే ఒత్తిడి రావడంతో రూ.300 చేశాం. దీనిపై ప్రభుత్వమే ఉత్తర్వులు ఇచ్చింది. మేం పెం చింది కాదు. ఆనాడు ప్రిన్సిపల్ సెక్రటరీ కూడా నోటిమాటగా రూ.300కు ఆమోదం తెలిపారు. దానిపై ఇంతవరకు రాతపూర్వకంగా ఏదీ లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అయితే రూ.300 టికెట్‌ను కొనసాగించాలనే అనుకు ంటున్నాం, భక్తులు కూడా అలవాటుపడ్డారు. ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటే దానిని అమలు చేస్తాం..

?అమ్మవారి హుండీ ఆదాయం పెరిగిందా?

● అమ్మవారి హుండీ ఆదాయం గతం కంటె పెరిగింది, వాస్తవంగా ఆలయానికి ఆదాయం హుండీ, టికెట్ దర్శనాల ద్వారానే ఎక్కువగా వస్తుంది. హుండీ ఆదాయం సగటున రోజుకు 5 నుంచి 6 లక్షల మేరకు వస్తోంది, దసరా ఉత్సవాలలో మరింత పెరగవచ్చు. శాకంబరి ఉత్సవాలలో టికెట్ దర్శనం ద్వారా రూ.20లక్షలు ఆదాయం వచ్చింది. దసరా ఉత్సవాలలో మరింతగా భక్తులు టికెట్ కొనుగోలు చేస్తారనుకోవచ్చు.

?అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మార్పులున్నాయా

● అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మార్పులు ఏమీ చేయడం లేదు. కిందటేడాది అన్నపూర్ణాదేవి అలంకారం రోజున 55 వేల మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈసారి మరింత మందికి అన్నప్రసాద వితరణ జరుగుతుంది. వాస్తవంగా ఎక్కువ మందికి భోజనం ఏర్పాటు చేయాలంటే ఇప్పుడు డిపాజిట్లపై వస్తున్న వడ్డీ సరిపోదు. అప్పటికి కిందటసారి నిధులను డైవర్ట్ చేశాం.

? దసరా ఉత్సవాల వ్యయం నాలుగు కోట్లకు పైగా అంటున్నారు కదా

● దసరా ఉత్సవాల వ్యయం నాలుగు కోట్ల రూపాయలకు పైగానే అవుతుంది. పోలీసు బందోబస్తుకు సుమారు కోటి రూపాయలు, కార్పొరేషన్ వారు పారిశద్ధ్యం నిర్వహించింది వారికి కోటి రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. మిగతావి క్యూలకని, ఇతరత్రా వాహనాల ఏర్పాటుకని ఉంటాయి. ఎక్కడా ఒక్క రూపాయి కూడా వృధా కానివ్వబోం. అన్ని విషయాలను కూడా ట్రస్ట్‌బోర్డుతో చర్చించాకే అమలు చేస్తాం. విజయవాడ ఆర్టీసీ బస్సుస్టేషన్‌లో ఎంక్వయిరీ ఆఫీసును పెట్టబోతున్నాం, అద్దె విషయంలో ఆర్టీసీ అధికారులతో చర్చిస్తున్నాం. దసరాలలో భక్తులను మహామండపంలోంచి కూడా కొండపైకి పంపించాలని అనుకుంటున్నాం. మహామండపంలో కొన్ని మార్పు లు చేస్తున్నాం. ఆరో అంతస్తును ఖాళీ చేయించి భక్తులు వచ్చేందుకు వీలుగా రూపొందిస్తున్నాం. హై స్పీడ్ లిఫ్టులు కూడా సిద్ధమవుతున్నాయి.

పవిత్రోత్సవాలు ప్రారంభం

వన్‌టౌన్ : దుర్గగుడిలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. అందులో భాగంగా శనివారం ఆలయశుద్ధి, అమ్మవారి స్నపనాభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్టాపన, మండప దేవతాహవనములు, కూష్మాండహోమాలు నిర్వహించగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ.సూర్యకుమారి పవిత్రోత్సవ పూజాధికాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కె.సూర్యలత, సీహెచ్ సాంబసుశీలాదేవి, జి.పద్మశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.



ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశాలు

- 'డిక్కి' దక్షిణ భారత అధ్యక్షుడు రవికుమార్



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న నల్లా రవికుమార్

గుంటూరు (సంగడిగుంట): దళితులు పారిశ్రామికంగా ఎదిగేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని డిక్కి (దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ) దక్షిణ భారత అధ్యక్షుడు నల్లా రవికుమార్ అన్నారు. శనివారం అరండల్‌పేటలో డిక్కీ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో దళితులకు ఉన్న వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ రాయితీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రవికుమార్ మాట్లాడుతూ పట్టు పరిశ్రమలో ఉన్న పథకాలు దళితులకు ఉన్న అవకాశాలు, రాయితీలు, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌లో వెండర్ రిజిస్ట్రేషన్ వలన దళితులకు కలిగే లాభాలు, ఉపయోగాలు తెలిపారు. జౌళిశాఖలో ఉన్న పథకాలు దళితులకు కోటి రూపాయల వరకు ఎటువంటి సెక్యూరిటీ లేకుండా బ్యాంకులు ఎలా ఇస్తాయనేదానిపై వివరణ ఇచ్చారు. ప్రాజెక్టు రిపోర్టు ఎలా తయారు చేయాలి.. నాలుగు శాతం ప్రొక్యూర్‌మెంట్ పాలసీ దళితులకు ఏ విధంగా ఉపయోగపడేది పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల ఆనంద్ అధ్యక్షత వహించగా ఎన్ఎస్ఐసీ విజయవాడ మేనేజర్ రాఘవరావు, కె.చంద్రమౌళి, బాపూరావు, అజయ్‌కుమార్, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, 350 మంది దళిత ఔత్సాహికులు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ చార్జీలకు పార్శిల్, కొరియర్ సర్వీస్

ఆర్టీసీ విజయవాడ జోన్ ఈడీ వెంకటేశ్వరరావు

బస్‌స్టేషన్ (వన్‌టౌన్) విజయవాడ : ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ అభివృద్ధితో పాటు, ప్రజలకు తక్కువ చార్జీలతో వివిధ రకాల సరుకులు, కవర్లను ఆర్టీసీ పార్శిల్ కొరియర్ సర్వీస్ ద్వారా రవాణా చేస్తుందని ఆ సంస్థ విజయవాడ జోన్ ఈడీ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం నగరంలో రాజీవ్‌గాంధి హోల్‌సేల్ మార్కెట్‌లో రెండు బ్రాంచ్‌లు, ఆటోనగర్‌లో ఒక బ్రాంచ్, విద్యాధరపురం ఆర్టీసీ డిపో ఆవరణంలో ఒక నూతన కార్యాలయాన్ని ఈడీ ఎన్.వెంకటేశ్వరరావు, ఆర్ఎం పి.వి.రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడీ ఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా రవాణాలో అగ్రగామి సంస్థయైన ఎపిఎస్ ఆర్టీసీ ఇప్పుడు తక్కువ చార్జిలకు సరుకులు, కొరియర్ రవాణాతో ప్రముఖ పాత్ర వహించబోతోందని అన్నారు. పార్శిల్స్, కవర్లు, వివిధ రకాలైన సరుకులను అత్యంత పదిలంగా అతితక్కువ ఖర్చుతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తుందని తెలిపారు. పార్శిల్ రవాణాకు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉచిత బీమా సౌకర్యం కూడా కలదని, కాంట్రాక్ట్ పద్ధతిపై సూపర్ లగ్జరీ బస్సుల డిక్కీలు ఎసి బస్సులలో దిగువన గల లగేజి కంపార్ట్‌మెంట్లు, హైర్‌బస్సులు, తెలుగు, వెలుగు బస్సుల టాపులు సరుకుర వాణాకు లీజుకు ఇవ్వనున్నట్టు ఈడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపివి.రామారావుతో పాటు ఈడీ (కమర్షియల్) ఆర్.శశిధర్, సీటీఎం (కార్గో), గోపినాథ్‌రెడ్డి, డీసీటీఎంలు నాగేంద్రప్రసాద్, మూర్తి, శ్రీరాములు, కార్గో ఏటీఎం అనగాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఈడీ వెంకటేశ్వరరావు

మహానేత.. బీఆర్ అంబేద్కర్

● కొనియాడిన పలువురు వక్తలు ● అంబేద్కర్ సీరియల్ నటీనటులకు అవార్డుల ప్రదానం





అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు, తదితరులు వర్ల రామయ్యకు అంబేద్కర్ పురస్కారం అందజేస్తున్నదృశ్యం

తెనాలి కల్చరల్ : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహానేత అని పలువురు కొనియాడారు. స్థానిక బోసురోడ్డులోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం, ఎన్టీఆర్ కళావేదికపై శనివారం సాయంత్రం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దర్శకుడు దిలీప్‌రాజా అధ్యక్షతన అంబేద్కర్ 100 ఎపిసోడ్ల సీరియల్ నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా సీరియల్‌లో నటించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అంబేద్కర్ అవార్డుల ప్రధానోత్సవ సభ జరిగింది. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సాంఘిక సంక్షేమ గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య, ఎక్సైజ్ శాఖ మంత్రి కొత్తపల్లి జవహర్, ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కె.శకుంతల, ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు తదితరులు వేదికపై ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచ మేధావిగా అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞగా చాటారన్నారు. సీరియల్‌లో అంబేద్కర్ పాత్రదారులు వర్ల రామయ్య, గోవాడ వెంకట్, షణ్ముక, మాస్టర్ వార్షిక్, లాలా లాజపతిరాయ్ పాత్ర పోషించిన ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, ఇతర పాత్రలు పోషించిన శృతి, పద్మ, భార్గవి, బెజవాడ నాగమణి, మోనాలిసా, టీనా చౌదరి, బి.వెంకట్, సత్య, మిలటరీ ప్రసాద్, కనపర్తి మధుకర్, జేఏ మిర్, సోమేష్ గౌడ్, అనేష్‌కుమార్, జి.భార్గవి, చాణిక్య, వసంత యామినిలతో పాటు సాంకేతిక నిపుణులు ఎం.రాంబాబు, కపిల సుబ్బారావు, సాయి కౌండిన్య, ఎన్.శ్రీనివాస్, ముత్తు, సామ్రాట్, కృష్ణ కిషోర్, హనుమాన్, మణిరత్నం, సుబ్రహ్మణ్యం, ఆలూరి సుందరరామయ్య, అరవింద్ తదితరులను సీరియల్ దర్శకుడు, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు దిలీప్‌రాజా, మంత్రులు నక్కా ఆనందబాబు, జవహర్‌లు అంబేద్కర్ పురస్కారాలను ప్రదానం చేశారు. తసీరియల్‌లోని గీతాలకు నృత్య దర్శకుడు సామ్రాట్, సుధీర్, ప్రఖ్య, టీనా చౌదరిల బృందం నృత్యం చేసి ఆకట్టుకున్నారు.

ఏసీబీ భవనానికి శంకుస్థాపన

● వెయ్యి గజాలు.. రూ.కోటిన్నర కేటాయింపు



భూమిపూజ చేస్తున్న ఏసీబీ డిప్యూటీ డైరెక్టర్ భాస్కరరావు, డీఎస్పీ దేవానంద్ శాంతో

గుంటూరు : అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి త్వరలో సొంత భవనం సమకూరనుంది. ఇందుకు గాను మెడికల్ కళాశాల ఎదుట, సీఐడీ కార్యాలయం పక్కన వెయ్యి గజాల స్థలం కేటాయించారు. అందులో రెండంతస్తుల భవనం నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇప్పటికే రూ.కోటిన్నర బడ్జెట్ కేటాయించారు. నూతన భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏసీబీ డిప్యూటీ డైరెక్టర్ జె.భాస్కరరావు, గుంటూరు ఏసీబీ డీఎస్పీ చంద్రవంశ దేవానంద్ శాంతో తదితరులు ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ప్లాన్‌ను ఉన్నతాధికారులు వారం పది రోజుల్లో ఖరారు చేయనున్నారు. 15 రోజుల్లో పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ఏసీబీ కార్యాలయం అద్దె భవనంలోనే కొనసాగుతుంది. రాజధాని జిల్లా కేంద్రంలో అన్ని విభాగాలు సొంత భవనాలను సమకూర్చుకుంటున్నాయి. దీనిలో భాగంగా ఇటీవలే సీఐడీ రీజనల్ కార్యాలయాన్ని కూడా అత్యాధునిక హంగులతో నిర్మించారు. ఇదే తరహాలో ఏసీబీ కార్యాలయాన్ని కూడా నిర్మించనున్నారు. భూమి పూజ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్, డీఎస్పీలతో పాటు ఏసీబీ సీఐలు టి.వెంకటేశ్వర్లు, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టిసీమతో డెల్టా రైతుల్లో సంతోషం

పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని

దుగ్గిరాల: పట్టిసీమ కారణంగానే డెల్టా రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పేరు చెప్పుకొంటూ సంతోషంగా ఉన్నారని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని పేర్కొన్నారు. శనివారం దుగ్గిరాల మండలం మంచికలపూడిలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడారు. సాగర్ నుంచి నీరు రాకున్నా సీఎం చంద్రబాబు ముందుచూపు కారణంగా పట్టిసీమ నుంచి సకాలంలో నీరందించారని, డెల్టా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే నంద్యాలలో టీడీపీ అభ్యర్థిని గెలిపిస్తాయన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా చేస్తున్న జగన్ వాఖ్యలను ప్రజలు నమ్మబోరన్నారు. పొరుగు రాష్ట్రానికి చెందిన శశికళతో పోల్చుకుంటూ జగన్ చేసిన నేరాలకు ఆయనకు 400 ఏళ్ల జైలు శిక్షవేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న టీడీపీకి రానున్న అన్ని ఎన్నికల్లోనూ విజయం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

ఆలయంలో అన్నదానానికి రూ.25 లక్షల విరాళం

● ప్రకటించిన నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ

అమరావతి: అమరేశ్వరాలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి నార్త్ అమెరికా తెలుగు సొసైటీ తరఫున అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ రూ.25 లక్షల విరాళం ప్రకటించారు. ఆలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. గాలిగోపురం ఎదురుగా ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటేన్, భక్తుల విశ్రాంతి మందిరాన్ని ప్రారంభించి అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆదర్శవంతమైన రాజధానిని నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ అమరేశ్వరాలయంలో అన్నదానానికి విరాళం ప్రకటించిన మోహనకృష్ణ అభినందనీయులన్నారు. గుంటూరుకు చెందిన వ్యాపారవేత్త అడకా శ్రీనివాస్ రూ.లక్ష, మండల టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కొల్నాటి కోటయ్య రూ.లక్ష, విన్నకోట గోపాలరావు రూ.20వేలు ప్ర కటించారని తెలిపారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరెడ్డితో పాటు స్థానిక నాయకులు బలరాం, మల్లాది విష్ణు, జానీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవిత్రోత్సవం..

అమరావతిలోని బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో శనివారం పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయినాయి. మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీకృష్ణ ప్రసాద్ దంపతులు, నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ, ఈవో శ్రీనివాసరెడ్డితోపాటు ఆలయపాలక మండలి సభ్యుల పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.



వాటర్ ఫౌంటేన్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీధర్, మోహనకృష్ణ తదితరులు

చిన్నాపురానికి వరాల జల్లు



బీసీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

మచిలీపట్నం- రూరల్ : ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలనే ధ్యేయంతో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్టు కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అన్నారు. పల్లెనిద్రలో భాగంగా శనివారం చిన్నాపురం గ్రామంలో పర్యటించారు. జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాస్థాయి అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలన్నారు. ప్రతి గురువారం ఆ గ్రామంలో పల్లెనిద్ర చేయాలని సూచించారు. జిల్లాలో 100 మంది జిల్లాస్థాయి అధికారులు 50 మండలాలోనూ పర్యటించి అక్కడ సమస్యలను పరిష్కారించాలన్నారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు తనిఖీ చేసి నాణ్యత, తదితర అంశాలను పరిగణించాలన్నారు.

ఉపాధి కూలీలందరికి పనుల కల్పించేలా జాబ్‌కార్డులు ఇస్తామన్నారు. సైకిళ్ల పంపిణీ జరిగాయా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు రక్త పరీక్షలు జరిపి గ్రామంలో ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చలమలశెట్టి నాగేశ్వరమ్మ గ్యాస్ కనెక్షన్ లేదని చెప్పడంతో రెవెన్యూ అధికారులను పిలిచి వెంటనే గ్యాస్ కనెక్షను ఇప్పించడని ఆదేశించారు. పింఛన్ వస్తున్నా, ప్రయాణించటానికి ఇబ్బందిగా వుందని ఓ వికలాంగుడు తెలపడంతో తక్షణమే ట్రైసైకిల్ ఇవ్వండని ఆదేశించారు. పక్కా ఇళ్లు ఎంతమందికి లేవని ప్రశ్నించగా ముగ్గురు మాత్రమే లేవనడంతో ఆ ముగ్గురికి వెంటనే గృహాలు మంజూరు చేయాలన్నారు. పశుగ్రాస క్షేత్రాల ద్వారా గడ్డిపెంచుకునేందుకు సొసైటీ అధ్యక్షుడు, రైతు చలమలశెట్టి వెంకటరమణ ముందుకు రావడంతో ఆ శాఖ నుంచి రూ.49 వేల చెక్కును అందజేశారు. వెటర్నరీ డాక్టర్ దీపక్, రమేష్‌లను అభినందించారు. పంట పొలాలను పరిశీలించారు. అనంతరం బీసీ బాలుర వసతి గృహం పరిశీలించారు. స్వీకారం కార్యక్రమం ద్వారా వసతి గృహంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. భోజనం, పుస్తకాలు, దుస్తుల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాత్రికి వసతి గృహంలో కలెక్టర్ బస చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

చక్కగా చదవాలి..

చక్కగా చదవాలని వసతిగృహ విద్యార్థులకు చెప్పారు. తరగతి వారీగా వారితో ముచ్చటించారు. తమకు స్పోర్ట్స్ పరికరాలు కావాలని ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్‌ను కోరారు. వాటిని సోమవారం నాటికి ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సత్యనారాయణ, ఆర్డీవో సాయిబాబు, డ్వామా పీడీ రాజగోపాలరావు, ఆర్‌డ బ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసరావు, ఎంపీడీవో జివి సూర్యనారాయణ, ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు లంకే నారాయణ ప్రసాద్, తలారి సోమశేఖరరావు, తహసీల్దార్ నారదముని, ఆర్ఐ బొర్రా అనురాధ, ఎంఈవో దుర్గాప్రసాద్, ఏఈలు సుగుణ, అనిల్‌కుమార్, నాగబాబు పాల్గొన్నారు.

ఇస్కాన్ ఆలయంలో 15న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

గాంధీనగర్(విజయవాడ) : శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాలు ఆగస్టు 15న ఉండవల్లి కరకట్ట వద్ద గల ఇస్కాన్ ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉపాధ్యక్షుడు శ్రీవాస్ నిమాయిదాసీ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవాల వివరాలను తెలియచేశారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారికి మంగళహారతి, శృంగారహారతి, శ్రీకృష్ణలీలామృత భాగవత ప్రవచనం, సంకీర్తనలు, రాజభోగ హారతి, ఫ్యాన్స్ డ్రస్ వేషధారణ, ఉట్టి ఉత్సవం, అభిషేకం, జన్మాష్టమి విశేష హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భారతదేశం సుసంపన్నంగా వుండాలని కోరుకుంటూ, సైనిక సోదరులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాధికదేవి దాసి, సురేంద్ర గోవింద దాసి పాల్గొన్నారు.



ఫార్మా విద్యార్థిని ప్రశ్నకు సమాధానం చెబుతున్న గౌతం సవాంగ్

సాంకేతికత అందిపుచ్చుకోవాలి

● సీపీ గౌతం సవాంగ్

జూపూడి(ఇబ్రహీంపట్నం) : ఫార్మారంగంలో ఆధునిక సాంకేతికతను నేటి యువత అందిపుచ్చుకోవాలని విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ అన్నారు. టైకీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిమ్రా విద్యాసంస్థల ప్రాంగణంలో రెండోరోజు శనివారం సదస్సుకు గౌతంసవాంగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. దేశంలో ఫార్మారంగం శరవేగంగా అభివృద్ధి చెందుతూ విద్యార్థులకు అపారమైన ఉపాధి అవకాశాలను కల్పించనున్నదన్నారు. ఏ రంగంలోనైనా వ్యక్తిగత సంరక్షణతో పాటు నిపుణుల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇలాంటి ఫార్మోరియా సదస్సులు నిర్వహించిన టైకీ ఇన్నోవేషన్స్ నిర్వాహకులు అభినందనీయులన్నారు. సదస్సులో ఫార్మ రంగ నిపుణులు విద్యార్థులతో క్లినికల్ ఛాలెంజ్ తదితర అంశాలను చర్చించారు. ప్రముఖ ఆసుపత్రులు అపోలో, కేర్, దయానంద్ సాగర్, ఎంఎన్‌సీ కంపెనీలు ఉద్యోగ మేళా నిర్వహించారు. కార్యక్రమంలో టెకీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డాక్టర్ భానుప్రతాప్, డాక్టర్ నరేన్, ఎసీపీ రామకృష్ణ, నిమ్రా విద్యాసంస్థల డైరెక్టర్ టి.నారాయణమూర్తి తదితరలు పాల్గొన్నారు.

స్వర్ణభారత్ ట్రస్ట్‌లో కొత్త కోర్సులు

ఆత్కూరు(ఉంగుటూరు) : ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో యువతకు మూడు కొత్త కోర్సులు ఈ నెల 30న ప్రారంభించనున్నట్టు స్వశక్తి డైరెక్టర్ పి.శివకుమార్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ట్రస్ట్ ఆవరణలోని స్వశక్తి భవనంలో ఆంధ్రాబ్యాంక్, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణలో భాగంగా కొత్తకోర్సులకు బృందాలను ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు. హోమ్ నర్సింగ్ కోర్సుకు పది ఉత్తీర్ణత ఉండి 18నుంచి 35 సంవత్సరాల వయస్సు యువతులు అర్హులన్నారు. శిక్షణ కాలం 60రోజులు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుకు ఇంటర్ ఉత్తీర్ణులైన 18నుంచి 30 సంవత్సరాల యువతీయువకులు అర్హులు. శిక్షణ కాలం 60రోజులు. కంప్యూటర్ హార్డ్‌వేర్ సర్వీసింగ్ కోర్సుకు పది ఉత్తీర్ణత ఉండి 18నుంచి35 సంవత్సరాల యువతి, యువకులు అర్హులన్నారు.శిక్షణకాలం 45రోజులు, ఉదయం 9.30నుంచి సాయంత్రం 5గంటలవరకు తరగతులు నిర్వహిస్తారనన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఆసక్తి గలవారు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమాచారం కోసం 08676-259665, 9440772382, 9440915708 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఉద్దేశపూర్వకంగానే జగన్ అనుచిత వ్యాఖ్యలు

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్



విజయవాడ : విద్వేషాలను రెచ్చగొట్టేలా ముఖ్యమంత్రిపై ఉద్దేశపూర్వకంగానే వైసీపీ అధినేత జగన్ అనుచిత వాఖ్యలు చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నిక నేపథ్యంలో జగన్ వాఖ్యల వెనక కుట్ర దాగిఉందని అనుమానం వ్యక్తం చేశారు. నవ్యాంధ్ర రాజధాని శ్రామికుడిగా రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్న ముఖ్యమంత్రిపై కూట్రపూరిత వాఖ్యలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. జగన్ విద్వేషపూరిత వాఖ్యలపై సమగ్ర విచారణ చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు.

వైసీపీ నేతలకు నైతిక విలువలు లేవు : లుక్కా

రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రులు దేవినేని ఉమా, యనలమలను విమర్శించే నేతిక విలువలు వైసీపీ నేతలకు లేదని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు లుక్కా సాయిరాం గౌడ్ అన్నారు. వైసీపీ నేతలు జోగి రమేష్, ఎమ్మెల్యే రోజా మంత్రులను విమర్శించి పబ్బం గడుపునే ప్రయత్నం చేస్తున్నరని మండిపడ్డారు. నిరంతరం ప్రజా సేవకు పాటు పడుతున్న తమ నాయకులను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర తెలుగు యవత కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు చంద్రబాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి కొత్తా నగేంద్రకుమార్, చందర్లపాడు నేతలు కట్టా అప్పారావు పాల్గొన్నారు.

భారీగా పోలీసులు.. రెవెన్యూ పహారా మధ్య..

యాక్షన్ ప్లాన్..!

● భారీ బందోబస్తు నడుమ బందరు రోడ్డులో ఆక్రమణల తొలగింపు

● అధికారుల మూకుమ్మడి చర్యకు ఖంగుతిన్న బాధితులు

● రెండు రోజుల్లో తొలగింపు పూర్తి చేస్తామని ప్రకటన



యంత్రాలతో ఆక్రమణలు తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

పెనమలూరు : భూసేకరణ విషయమై బందరురోడ్డు విస్తరణలో భాగంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరను కాదని బాధితులు మొండిగా వ్యవహరించడంతో అధికార యంత్రాంగం శనివారం బలవంతంగా ఆక్రమణ తొలగింపు చేపట్టింది. భారీగా పోలీసు బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో పోరంకి నుంచి తాడిగడప వరకు బందరురోడ్డుకు ఇరువైపుల వున్న ఆక్రమణలు తొలగించారు. అధికారుల యాక్షన్ ప్లాన్‌కు ఖంగుతిన్న పలువురు బాధితులు కొందరు స్వార్ధపరుల మాటలు నమ్మి మోసపోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పోరంకి గ్రామ పరిధిలో బందరురోడ్డు పక్కనున్న 383 మంది బాధితుల్లో ఎక్కువశాతం అధికారులతో చర్చలు జరిపి ప్రకటించిన ధర ప్రకారం నష్టపరిహారాన్ని అందుకున్నారు. వారిలో 108మంది మొండికేయడంతో జేసీ, సబ్‌కలెక్టర్, తాహసీల్దార్ పలు పర్యాయాలు వారితో చర్చలు జరిపారు. అయినప్పటికీ బాధితుల నుంచి వ్యతిరేకత రావడంతో యంత్రాంగం మొత్తం శనివారం ముకుమ్మడిగా వచ్చి ఆక్రమణలను తొలగించే పని చేపట్టారు. రెండ్రోజుల్లో తొలగింపు పనులు పూర్తిచేస్తామని ఎవరైనా స్వచ్ఛందంగా తొలగించుకొంటే మంచిదని అధికారులు పేర్కొన్నారు. నష్టపరిహారం పొందని బాధితులకు వారికి కేటాయించిన ధర ప్రకారం కోర్టులో జమ చేస్తామని బాధితులు కోర్టు నుంచే సొమ్ము తీసుకోవాల్సి ఉంటుందని తాహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు. తాడిగడప నుంచి సెంటర్ వద్ద తాతినేని గోపయ్య ట్రస్ట్ అకాడమి తొలగింపు వద్ద అధికారులతో కుటుంబ సభ్యులు వాదనకి దిగడంతో వారిని స్టేషన్‌కి తరలించారు. విధులకు అడ్డుతగిలితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ దామోదరావు హెచ్చరించారు.



తొలగింపును అడ్డుకుంటున్న యజమానులను నియంత్రిస్తున్న పోలీసులు

రవాణా చేతికే.. ఆన్‌లైన్ ఫ్యాన్సీ నెంబర్లు

● ఈనెల 16 నుంచి 19 వరకు అందుబాటులో ప్రీమియం నెంబర్లు ● నిర్ణీత ఫీజు చెల్లించి నమోదు చేయించుకోండి : డీటీసీ మీరా ప్రసాద్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఆన్‌లైన్ సిరీస్ ప్రీమియం (ఫ్యాన్సీ) నెంబర్లు రవాణా శాఖ చేతికి చిక్కాయి. ప్రీమియం నెంబర్లను ఆన్‌లైన్ ద్వారా కేటాయిస్తుండటంతో సంస్థ భారీగా ఆదాయం కోల్పోతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల రవాణా అధికారుల విజ్ఞప్తులు ఎట్టకేలకు ఫలించాయి. ఆన్‌లైన్ సిరీస్ ప్రీమియం నెంబర్లను రవాణా శాఖ జారీచేసే అధికారాన్ని కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం కల్పించారు. బుధవారం నుంచి ఈ నెంబర్లను రవాణాశాఖ అధికారులు అందుబాటులో ఉంచుతున్నారు. ప్రీమియం నెంబర్ల పట్ల ఆసక్తి కలిగిన వాహనదారులు నిర్ణీత ఫీజు చెల్లించి నమోదు చేసుకోవచ్చని కృష్ణా డీటీసీ ఈ మీరా ప్రసాద్ తెలిపారు. పోటీ ఏర్పడితే మోటార్ వెహికల్ రూల్ 81 ప్రకారం ఆక్షన్ నిర్వహిస్తామని, అత్యధికం మొత్తం కోట్‌చేసిన వారికి నెంబర్‌ను కేటాయిస్తామని చెప్పారు. తేదీల వారీగా అందుబాటులో ఉండే నెంబర్లను ప్రకటిస్తున్నామని, మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

కృష్ణాజిల్లాకు కేటాయించిన ప్రీమియం సిరీస్‌లు ఇవే ..

విజయవాడ	- ఏపీ 16 డీఆర్
గుడివాడ	- ఏపీ 16 డీఎస్
నందిగామ	- ఏపీ 16 డీయూ
మచిలీపట్నం	- ఏపీ 16 డీటీ
నూజివీడు	- ఏపీ 16 డీవీ
జగ్గయ్యపేట	- ఏపీ 16 డీఎక్స్

● బుధవారం (16.08.2017) వచ్చే ప్రీమియం (ఫ్యాన్సీ) నెంబర్లు ఇవే : 1, 3, 5, 6, 7, 99, 111, 123, 222, 234, 306, 333, 369, 405, 555, 789

● గురువారం (17.08.2017) వచ్చే ప్రీమియం నెంబర్లు : 9, 666, 777, 888, 444, 567, 786, 818, 909, 1188, 1234, 1314, 1818, 1899, 2277, 2772

● శుక్రవారం (18.08.2017) వచ్చే ప్రీమియం నెంబర్లు : 999, 2222, 3333, 4444, 1111, 1116, 3366, 2345, 2727, 2799, 3636, 3699, 4545, 4554, 4567

● శనివారం (19.08.2017) వచ్చే ప్రీమియం నెంబర్లు : 9999, 5555, 6666, 7777, 8888, 3456, 4455, 4599, 5678, 6836, 6633, 6789, 7227, 7722, 8118, 8811, 9009, 9099

మెట్ట రైతుకు మహర్దశ!

● త్వరలో చింతలపూడి లిఫ్ట్ పనులకు పైలాన్ ఆవిష్కరణ

● హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

● ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి దేవినేని ఉమా



పైలాన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి ఉమా

రెడ్డిగూడెం : మెట్ట రైతుకు నిరంతరం సాగునీరందించే దిశగా ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన చింతలపూడి లిఫ్ట్ నిర్మాణ పనులకు సంబంధించి ఈనెల నాల్గవ వారంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా పైలాన్‌ను ఆవిష్కరించనున్నట్టు రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని మద్దులపర్వలోని ఎన్ఎస్‌పీ కాల్వ వద్ద నిర్మించతలపెట్టిన పైలాన్ ప్రాంతాన్ని, ముఖ్యమంత్రి బహిరంగసభా ప్రాంతాన్ని మంత్రి ఉమా శనివారం పరిశీలించారు. పైలాన్ మ్యాప్, వివరాలను ఇరిగేషన్ అధికారులు మంత్రికి వివరించారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలన్నారు. అనంతరం మంత్రి ఉమా మాట్లాడుతూ చింతలపూడి ప్రాజెక్టు ద్వారా 6 నియోజకవర్గాల పరిధిలోని 33 మండలాల్లో 7లక్షల ఎకరాలకు సాగునీరు, 188 చెరువులను నీటితో నింపడమేకాకుండా 21లక్షలమంది ప్రజానీకానికి మంచినీరు అందించనున్నట్టు చెప్పారు. ప్రభుత్వ శాఖలు, రైతుల సహకారంతో ఈ ఏడాది లోపు ప్రాజెక్టును పూర్తిచేసి ఈప్రాంత రైతులకు నీరందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌పీ టీడీఎస్ వీర్రాజు, పోలవరం రైట్‌కెనాల్ ఎస్ఈ శ్రీనివాస్‌యాదవ్, పులిచింతల ఎస్ఈ వెంకటరమణ, ఈఈ అర్జునరావు, డి.ఆనంద్‌బాబు, అఫెక్స్ కమిటీ సభ్యులు ఆళ్ళ గోపాలకృష్ణ, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పుల్లయ్యచౌదరి, విస్సన్నపేట 25 డీసీ చైర్మన్ నాదెళ్ళ కేశిబాబు, తదితరులు పాల్గొన్నారు.



- పవిత్ర సంగమంలో వైభవంగా నిత్య నవహారతులు
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- 360 మంది కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు
- హాజరైన మంత్రులు దేవినేని, మాణిక్యాలరావు

దేదీప్యం

పవిత్రసంగమం(ఇబ్రహీంపట్నం): పవిత్ర సంగమంలో ప్రత్యేక నిత్య నవహారతులు వైభవంగా నిర్వహించారు. కృష్ణా, గోదావరి సంగమ ప్రదేశం వద్ద గత ఏడాది ఇదే రోజు పవిత్ర నవ హారతులు ప్రారంభించిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవం విజయవాడ దుర్గామల్లేశ్వర దేవస్థానం పర్యవేక్షణలో శనివారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర సంగమం పవిత్ర నిత్య హారతులు సమీపంలో ఓంకారం, శివ లింగాకరంలో నూనె దీపాలు వెలిగించారు. 365మంది మహిళలతో నృత్యాల కోలాటాల ప్రదర్శన నిర్వహించారు. దుర్గామాతకు కళాకారిణిలు పుష్పాంజలి సమర్పించారు. కూచిపూడి, భరతనాట్య నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు. పవిత్ర హారతులు వీక్షించేందుకు పరిసర గ్రామాల నుంచే కాకుండా విజయవాడ నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం ప్రాంతాన్ని భవిష్యత్తులో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు అన్నారు. ప్రత్యేక నవ హారతుల కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో పాటు ఆయన పాల్గొనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో పవిత్ర సంగమంలో టీడీడీ ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రంను కూడ నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను సంతరించే విధంగా తయారు చేయనున్నట్లు తెలిపారు. ఉత్తరాదిన గంగా, యమున ప్రదేశాలకు ఎంతటి ప్రాముఖ్యత ఉందో అదే మాదిరిగా తయారు చేసేందుకు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. కృష్ణా, గోదావరి జలాల నీటి ప్రాముఖ్యత పవిత్ర సంగమం విశిష్టతను ప్రజల్లోకి తీసుకవెళ్లే విధంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. నిత్య హారతులు అనేవి నిరాంటంకంగా కొనసాగుతాయని అన్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు ముఖ్యమంత్రి అపరభగీరథుడుగా పట్టీసీమ పూర్తి చేసి గోదావరి జలాలు తీసుకురావటం వల్ల నేడు కృష్ణమ్మ కళకళ లాడుతూ ప్రజల దాహార్తిని, సాగునీటి అవసరాలను తీర్చుతుందన్నారు. నదీమతల్లులకు నిత్య హారతులు కొనసాగించటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అనురాధ, దుర్గామల్లేశ్వర దేవస్థాన చైర్మన్ గౌరంగబాబు, టీడీపీ నాయకులు జంపాల సీతారామయ్య, మల్లెల అనంత పద్మనాభరావు, దుర్గామల్లేశ్వర దేవస్థాన ఈవో సూర్యకుమారి పాల్గొన్నారు.



వేద మంత్రాలు పఠిస్తున్న పండితులు



మాట్లాడుతున్న మంత్రి దేవినేని, చిత్రంలో మంత్రి మాణిక్యాలరావు, ఈవో తదితరులు



నృత్యం ప్రదర్శిస్తున్న కళాకారిణులు



హాజరైన భక్తులు





కోలాటం ప్రదర్శిస్తున్న మహిళలు



దీపాలు వెలిగించి వదులుతున్న జడ్పీ చైర్మన్ అనురాధ



అందం అదిరిపోవాలి...

పురుషుల్లో పెరుగుతున్న ఆసక్తి

నేను కొంచెం అలా బ్యూటీ పార్లర్‌కు వెళ్లి వస్తాను. ఇల్లు జాగ్రత్త అని చెప్పే రోజులు పోతున్నాయి. నేను బ్యూటీ పార్లర్‌కు వెళ్తున్నా.. మీరూ వస్తారా....అని భర్తను భార్య అడిగే రోజులు వస్తున్నాయి. యువతీయువకులకే కాదు ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న తండ్రులకూ అందంపై మమకారం పెరుగుతోంది. ఆ ఆసక్తి బ్యూటీపార్లర్ల వైపు అడుగులు వేయిస్తోంది. ఈ ట్రెండ్ ఇప్పుడు నెమ్మది నెమ్మదిగా పెరుగుతోంది. పురుషుల్లో పెరుగుతున్న అందాల ఆసక్తిపై ఆంధ్రజ్యోతి ఈవారం 'సండే స్పెషల్'...



(ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్)

ఎవరైనా సినీ నటి, రాజకీయ నాయకుడి పక్కన నిలబడే అవకాశం వచ్చినప్పుడు.. ఏదైనా ఫంక్షన్‌లో ప్రముఖులకు షేక్‌హ్యాండ్ ఇచ్చినప్పుడు... అరచేతిలో ఆండ్రాయిడ్‌తో అందరూ తీసుకునేది సెల్ఫీ. ఇటీవల ఈ సెల్ఫీ ట్రెండ్ కుర్రకారును మాత్రమే కాదు పెద్దలకూ ఇది పెరిగిపోయింది. సెల్ఫీలు తీయించుకుంటున్నారు సరే... అంతటితో ఆగకుండా స్నేహితులు, బంధువులకు వాట్సాప్ ఫేస్ బుక్‌ల్లో పోస్ట్ చేస్తున్నారు. ఇక ఆ తర్వాత పోస్టయిన కామెంట్లు చదువుకుని ముఖం చిన్నబుచ్చుకుంటున్నారు. కొంతమంది టేకిట్ ఈజీ అను కుంటున్నారు. షోరూం ప్రారంభానికి వచ్చిన నటులతోనో... మార్నింగ్‌వాక్‌కు వచ్చిన అధికారితోనో.. పాదయాత్రకు వచ్చిన రాజకీయ ప్రముఖుడితోనో.. సెల్ఫీ తీయించుకోవడం ఇప్పుడు సర్వసాధారణమైపోయింది. ఇలాంటి వాళ్ల పక్కన నిలబడి సెల్ఫీ తీసుకుంటున్నప్పుడు ఇంకాస్త అందంగా ఉంటే ఎంత బాగుంటుంది అనుకుంటున్నారు సెల్ఫీ ప్రియులు. అందుకోసం అందానికి మెరుగులు పెట్టుకుంటున్నారు. వాస్తవానికి అందానికి మగువలే అధిక ప్రాధాన్యమిస్తారు. ఇప్పుడు ఈ ట్రెండ్ పురుషులను తాకుతోంది. వారిలోనూ అందంపై ఆసక్తి పెరుగుతోంది. పట్టణాలు, నగరాల్లో మహిళలకే కాకుండా పురుషులూ బ్యూటీపార్లర్ల వైపు అడుగులు వేస్తున్నారు. ముఖంపై ఉన్న చిన్నచిన్న మచ్చలు (డార్క్‌సర్కిల్స్), డబుల్ చిన్, ముడతలను పోగొట్టుకోవాలనుకుంటున్నారు.

పెరుగుతున్న తపన

ఆహారపు అలవాట్లు... నిరంతర వ్యాయామం వల్ల కొంతమంది వయస్సు పెరిగినా ఆరోగ్యంగా కనిపిస్తారు. కానీ స్మార్ట్‌గా, అందంగా మాత్రం కనిపించలేరు. సినీతారల్లా కాకపోయినా ఎంతో కొంత అందంగా కనిపిస్తే బాగుంటుందనుకుంటున్నారు. ఇలాంటి ఆసక్తి ఉన్న వాళ్లంతా క్లీన్‌షేవ్, షార్ప్ జా లైన్, వాక్స్‌డ్‌చెస్ట్, సిక్స్ ప్యాక్ అబ్స్, ఫెయిర్ స్కిన్ వంటి ట్రీట్‌మెంట్‌ల వైపు చూస్తున్నారు. పురుషుల్లో అందంగా కనిపించాలనే తపన పెరగడంతోపాటు స్కిన్‌కేర్ ఉత్పత్తులకు సంబంధించి సెలబ్రిటీలు చేస్తున్న ప్రచారమూ తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నాయి.

ఉల్‌థెరపి

సాధారణంగా వయస్సు మీద పడుతున్న వారికి డబుల్ చిన్ లక్షణాలు కనిపిస్తాయి. జీవనవిధానంలో వచ్చిన మార్పులు, ఉద్యోగాల్లో ఒత్తిడి కారణంగా మధ్య వయస్కుల్లోనూ ఇది ఎక్కువగా కనిపిస్తోంది. ఈ సమస్యను తగ్గించుకోవడానికి ఉల్‌థెరపి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. ఇది డబుల్ చిన్‌ను పోగొట్టి సరైన ఆకృతిని తీసుకొస్తోంది. హీట్, అల్ట్రా సౌండ్ వేవ్స్ ద్వారా మెడ దగ్గర ఎక్కువగా పెరిగిన చర్మంతోపాటు దవడల దగ్గర పెరిగిన చర్మాన్ని ఇది బిగువుగా చేస్తోంది. ఈ వేవ్స్ చర్మంలోనికి చొచ్చుకుపోయి నిర్మాణ కణాలపై ప్రభావాన్ని చూపుతాయి. ఈ ట్రీట్‌మెంట్ ఫలితం రెండు నెలల తర్వాత కనిపిస్తుంది.



పోషకాల విందు

- ● ప్రకృతి ప్రసాదితం.. ఆరోగ్యానికి పె'న్నిధి'
- ● ఆహారంలో సగం ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం
- ● ఎంత ఎక్కువ తింటే అంత మంచిది
- ● వ్యాధుల ముప్పును తప్పించే దివ్యౌషధాలు



కూరగాయలు.. ప్రకృతి ప్రసాదితాలు. అపురూపమైన రంగుల, అనిర్వచనీయమైన రుచుల, అసమానమైన పోషకాల సమన్వితాలు. మార్కెట్ల నిండా కనువిందు చేస్తాయి. దండిగా పోషకాల విందు చేస్తాయి. ప్రతి కూరగాయకూ ఓ ప్రత్యేకత ఉంది. రుచిలో దేనికదే సాటి. పోషకాల పరంగా దేనికదే ఓ నిధి. శాస్త్ర పరిశోధనల్లోనూ ఇదే తేటతెల్లమైంది. కానీ మన పళ్లెంలో కూరలకు తగిన చోటు ఉండటం లేదని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. ఇందుకు పల్లె, పట్నం తేడా ఉండటం లేదు. రోజూవారీ తినాల్సినన్ని కూరగాయలు తినకపోవడం వలన వ్యాధులు మనల్ని చుట్టుముడుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కూరలు ఎక్కువగా తినాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ ఆంధ్రజ్యోతి కథనం మీకోసం..

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

రోజులో కూరగాయలు కనీసం 400 గ్రాములు తినాలనేది ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన. మనలో ఎంత మంది ఇలా తింటున్నామని లెక్కిస్తే ఎక్కడా ఏ వయస్సు వారూ ఈ స్థాయిలో తినడం లేదని భారతీయ వృక్ష సంబంధ పోషకాహార నివేదిక పేర్కొంది. ఎవరూ 280 గ్రాములకు మించి కూరగాయలు తినడం లేదని ఈ అధ్యయనంలో తేలింది. దీని ప్రభావం వల్లే మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, గుండె జబ్బులు, క్యాన్సర్ల వంటి వ్యాధులు పెచ్చుమీరుతున్నాయని నిపుణుల విశ్లేషణ. మన జీవనశైలితో పాటు ఆహారపు అలవాట్లు కూడా మారిపోతున్నాయి. మన ఆహారంలో అనర్థదాయక కొవ్వు, తీపి, పిండిపదార్థాలు అధికంగా ఉండే చిరుతిండ్లు, ఫాస్ట్‌ఫుడ్స్, పెరిగిపోతున్నాయి. ఆరోగ్యకరమైన కూరగాయలు తగ్గిపోతున్నాయి. మనం రోజూ కూరగాయలు ఎంత ఎక్కువగా తింటే వ్యాధుల ముప్పును అంతగా తప్పించుకోవచ్చని ప్రపంచ ప్రఖ్యాత వైద్య విశ్వవిద్యాలయాల నిపుణులు తమ పరిశోధనల్లో గుర్తించారు.

అంతా మంచే..

చక్కటి ఆరోగ్యానికి ఏది అవసరమో అదే కూరగాయల్లో ఉంటుంది. అనవసర క్యాలరీలు రావు. వీటిలో కొవ్వు ఉండదు. కొలెస్ట్రాల్ అసలే ఉండదు. పిండి పదార్థం చాలా కొద్ది పరిమాణంలో ఉంటుంది. కాబట్టి వీటి నుంచి అదనంగా శక్తి రాదు. అదే సమయంలో మన శరీరానికి అవసరమయ్యే విటమిన్లు ఖనిజాలు దండిగా లభిస్తాయి.

మనకు మరెక్కడా లభించని సూక్ష్మపోషకాలు, పీచు వంటి వన్నీ కూరగాయల ద్వారా లభిస్తాయి. అందుకే వీటిని పోషకగనులుగా పిలుస్తారు. మనకు అవసరమైన పిండిపదార్థాలు ధాన్యాల నుంచి లభిస్తాయి. పప్పులు, మాంసం, పాల పదార్థాల నుంచి మాంసకృత్తులు లభిస్తాయి.

రోజూ 400 గ్రాములు తినాలి

కూరలు తినాల్సిందే ..

ప్రపంచ ఆరోగ్య సంస్థ, భారత వైద్య పరిశోధన మండలి సిఫార్సుల ప్రకారం ప్రతి ఒక్కరూ రోజూ 400 గ్రాముల కూరగాయలు తినాలి. ప్రతి రోజూ ఆహారంలో దుంప కూరలు, ఆకుకూరలు, కాయగూరలు మూడూ ఉండేలా చూసుకోవాలి. భోజనం ప్లేటులో సగం కూర ఉండేలా చూసుకోవాలనేది వారి సూచన.

అన్నంతో పాటు ఏదో పొడి, పచ్చడి వంటివి వేసేసుకుని పూట గడిపేవారెందరో.. ఇది సరికాదనేది నిపుణుల మాట. ఆహారంలో బియ్యం, పప్పు, పాలు, నెయ్యి, ఎంత ముఖ్యమో కూరగాయలూ అంతే ముఖ్యం. ఉదయం అల్పాహారం నుంచే వీటికి ప్రాధాన్యమివ్వాలి. ప్రతి పూటా ప్రతి మీల్‌లోనూ ఏదో రూపంలో వీటిని భాగం చేసుకోవడానికి ప్రయత్నిస్తే మంచిదని సూచిస్తున్నారు.

ప్రతి కూరలోనూ పోషకాలు..



ప్రతి కూరగాయా ప్రత్యేకమే. ఒక్కో దానిలో ఒక్కో ప్రత్యేకత. ఏ కూరగాయల్లో ఏ పోషకాలు లభిస్తాయో తెలుసుకుందామా..

ఇనుము: మన ఆహారంలో ఇనుము లోపిస్తే రక్తహీనత సమస్య వస్తుంది. ఆకుకూరలు, కాయగూరలు, బీట్‌రూట్ వంటి వాటిలో ఇనుము అధికంగా లభిస్తుంది.

విటమిన్ సి: ఎముకలు, దంతాల చిగుళ్ల ఆరోగ్యానికి రోగనిరోధక శక్తి చెక్కుచెదరకుండా ఉండటానికి సి విటమిన్ అత్యవసరం. శరీరం ఇనుమును గ్రహించుకోవడానికి ఇది తోడ్పడుతుంది. విటమిన్ సి లోపం రాకుండా ఉండాలంటే టమోటా, తాజా ఉసిరి, వంటివి తీసుకోవాలి.

క్యాలరీలు : కూరగాయల నుంచి లభించే క్యాలరీలు చాలా తక్కువ. వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఊబకాయం, మధుమేహం అధిక బరువులను నియంత్రించుకోవచ్చు.

వృక్ష రసాయనాలు : కూరగాయల్లోని వృక్ష రసాయనాలు ప్రధానంగా పీచు, యాంటీ ఆక్సిడెంట్ల వంటివి. త్వరగా ముసలితనం ముంచుకురాకుండా కాపాడతాయి. శుక్లాలు, గుండెజబ్బులు, మధుమేహం, కీళ్లనొప్పులు.. క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా రక్షణ ఇస్తాయి.




విటమిన్ ఏ : కంటి చూపు బాగుండటానికి, రక్తనాళాల లోపలి గోడలు అవయవాల పైపొరలు ఆరోగ్యంగా ఉండటానికి విటమిన్ ఏ కీలకం. ఇది లోపిస్తే ఇన్ఫెక్షన్లు వేధిస్తాయి. అందుకే విటమిన్ ఏ సమృద్ధిగా ఉండే ముదురు ఆకుపచ్చ, పసుపు, నారింజ రంగుల్లో ఉండే కూరలు తినాలి. ఆకుకూరలు, క్యారెట్లు, టమోటాలు, చిలగడదుంపలు, బొప్పాయి వంటివి తీసుకోవాలి.

పీచు : కూరగాయలన్నింటిలోనూ దండిగా లభించే పీచు ఆహారం నిదానంగా జీర్ణమయ్యేలా చూస్తుంది. పేగుల కదలికలను మెరుగుపరిచి మలబద్ధకాన్ని దరిచేరనివ్వదు. మొలలు, పెద్దపేగుల్లో బుడిపెలు, క్యాన్సర్ కణుతులు పెరగకుండా రక్షణ ఇస్తుంది. గుండెజబ్బులు, మధుమేహం, ఊబకాయం రాకుండా దోహదపడుతుంది.



ఫోలిక్ యాసిడ్ : రక్తకణాల తయారీకి కీలకమైన పోషకమిది. ఇది లోపిస్తే రక్తంలో హోమోసిస్టీన్ స్థాయి పెరిగి, గుండెజబ్బులు ముంచుకొచ్చే ప్రమాదం ఉంది. రక్తహీనత వేధిస్తుంది. పిల్లల్లో పుట్టుకతో నాడీలోపాలు రాకుండా ఉండాలంటే గర్భిణిలకు ఫోలిక్ యాసిడ్ అత్యంత అవసరం. ఆకుకూరలు, చిక్కుడు రకాలు, పప్పులు, ఎండు పప్పులు, వంటి వాటిలో ఇది దండిగా ఉంటుంది.



పొటాషియం : ఇది రక్తపోటును నియంత్రణలో ఉచండానికి కిడ్నీలో రాళ్ల ముప్పు, ఎముక క్షీణత తగ్గడానికి తోడ్పడుతుంది. బంగాళదుంప, చిక్కుళ్లు, టమోటా, సోయాబీన్, పాలకూర వంటి వాటిలో ఎక్కువగా లభిస్తుంది.

ఫ్లేవనాయిడ్స్ : రోజూ ఏదో ఒక కూరగాయే తీసుకుంటే కావాల్సిన పోషకాలు అందవు. రకరకాల కూరగాయలు తినాలి. క్యారెట్, టొమోటా, ఇలా రంగురంగుల కాయగూరలను ఎంపిక చేసుకుంటే వీటిలోని రంగులో ఫ్లేవనాయిడ్‌లు ఉంటాయి. ఈ రంగు పదార్థాలు శరీరానికి ఉపయోగపడతాయి. శరీరంలోని కణాలను దెబ్బతీసే విశృంఖల కణాలను(ఫ్రీ రాడికల్స్) నియంత్రించే స్వభావం వీటి సొంతం. దెబ్బతిన్న కణజాలం మరమ్మతుకు, క్యాన్సర్ కణాల నియంత్రణకు ఈ రంగు పదార్థాలు బాగా ఉపయోగపడతాయి.

కూరగాయలతో చిన్నారుల ఎదుగుదల



డాక్టర్ మాగంటి శ్రీనివాస్, చిన్న పిల్లల వైద్య నిపుణుడు

పిల్లలకు చిన్ననాటి నుంచే కూరగాయలను అలవాటు చేయాలి. అన్ని రకాల కాయగూరలను వివిధ రూపాల్లో అందిస్తే చక్కగా ఎదుగుతారు. వాటిలో ఉండే పోషకాలు వేటిలోనూ దొరకవు. రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జంక్‌ఫుడ్ జోలికి వెళ్లకుండా చూడాలంటే కూరలనే వైవిధ్యభరితమైన రుచుల్లో సహజమైన రంగులు ప్రతిబింబించేలా అందించాలి.

మధుమేహం వంటి వ్యాధులు దూరం



డాక్టర్ ఎన్.ఆర్.ఎస్.వర్ధన్, ఎండీ జనరల్ మెడిసిన్


మధుమేహం, ఊబకాయం, గుండెజబ్బులు, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధుల నివారణలో కూరగాయలు పోషించే పాత్ర అద్భుతం. కొవ్వు, క్యాలరీలు తక్కువగా అందిస్తూ శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు అందించే శక్తి వీటికి ఉంది. కూరగాయల్లోని ఫైటోకెమికల్స్ శరీరాన్ని వ్యాధుల బారి నుంచి కాపాడతాయి.











ఇలా చేస్తే మంచిది..

- ● ప్రతి కూరగాయకూ ప్రత్యేకమైన రంగు, రుచి, వాసన ఉంటాయి. వాటి కంటూ ఒక రకమైన ఆమ్ల, క్షార స్వభావం ఉంటుంది. వీటి వల్ల రుచి మాత్రమే కాదు, జీర్ణప్రక్రియ కూడా చక్కబడుతుంది. కూగాయలను ఎక్కువ సమయం వండటం, వాటిలో మసాలాలు ఎక్కువ వేయడం చేస్తే వాటికి ఉండే సహజసిద్ధమైన రుచి, సువాసన నశిస్తుంది.
- ● ప్రతి కాయగూరనూ వండుకుని తినాలని రూలేం లేదు. కొన్నింటిని సలాడ్ల రూపంలో, పచ్చి కూర ముక్కల మాదిరి తీసుకుంటే మంచిది. ప్రధానంగా దోస, కీర, టమోటా, క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి, క్యాప్సికం వంటివి అలా తీసుకోవచ్చు.
- ● క్యాబేజీ ఆకులు, కాలీఫ్లవర్, పచ్చి బఠాణీ, బీన్స్ వంటివి ఒక్కసారి బాగా మరిగిన వేడి నీటిలో వేసి రెండు నిమిషాల పాటు ఉంచి తీసుకుని తినొచ్చు.
- ● కాయగూరలను ఎక్కువగా ఉడకబెట్టడం బాగా వేపుడుగా చేయడం మంచిదికాదు. దాని వల్ల వాటిలోని పోషకాలు పోతాయి. కాయగూరల్లో సహజంగానే నీరు ఉంటుంది. ఉడికించడానికి అది సరిపోతుంది. కూరలు వండే సమయం ఎంత తగ్గిస్తే అంత పోషకాల నష్టాన్ని తగ్గించవచ్చు.
- ● చిక్కుళ్లు, క్యారెట్లు, బీట్‌రూట్‌లను చాలా మంది నూనె వేసి, చాలా సేపు వేయిస్తుంటారు. వాటిని ముందే ఒక్కసారి ప్రెజర్ కుక్కర్లో ఉడికించి, చాలా కొద్ది నూనెలో తాలింపు పెట్టుకుంటే ఎక్కువ పోషకాలు పోకుండా ఉంటాయి.
- ● కూరగాయలు తరిగిన తర్వాత కడిగితే పోషకాలు పోతాయి. శుభ్రంగా కడిగిన తర్వాతే కోయాలి. చిన్న ముక్కలుగా కోయడం, మందంగా చెక్కులు తీసెయ్యడం సరికాదు. పొట్టు కింద పొరల్లోనూ బి విటమిన్లు, పీచు, బీటాకెరొటిన్ ఎక్కువగా ఉంటాయి. ఇవి రోగనిరోధకశక్తిని పెంచుతాయి.
- ● బీర, సొర, దోస, పొట్ల, క్యాప్సికం, చిక్కుడు వంటి కాయగూరల్లో గింజలు తీసేయడం సరికాదు. ఈ గింజల్లో మంచి ప్రోటీన్లు, పీచు, ఒమేగా ఆమ్లాలు, కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. కాబట్టి గింజలను తియ్యకుండానే వండుకోవాలి.
- ● కూరగాయలను ఎక్కువ నీళ్లలో ఉడికించి ఆ నీళ్లను వంచేయడం కూడా వాంఛనీయం కాదు. దాని వల్ల ఫోలిక్ ఆమ్లం, కొన్ని రకాల ఖనిజాలు వృధాగా పోతాయి.
- ● దొండ, బెండ వంటి కూరలతో వేపుడు చేసుకోవాలనుకుంటే చాలా మంది నేరుగా వాటిని మూకుడులో వేసి వేయించుతారు. దీనికంటే ముందు కొద్దిసేపు మైక్రోవేవ్ ఓవెన్‌లో ఉంచి మెత్తబడిన తర్వాత కొద్ది నూనెలో వేపుకోవచ్చు. దానివల్ల పోషకనష్టం తగ్గుతుంది.



నూతనంగా ఎన్నికైన ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ అండ్ ఎక్స్‌టెన్షన్ అధికారుల సంఘం సభ్యులు

మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

విజయవాడ: మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరిగేలా ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ అండ్ ఎక్స్‌టెన్షన్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పశ్చిమ కృష్ణ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ అండ్ ఎక్స్‌టెన్షన్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక శనివారం ఎన్జీవో కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

మందుల ప్యాకింగ్‌లపై బార్‌కోడ్ వేయాలి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

మందుల ధరలలో అవకతవకలు జరగకుండా ఉండేందుకు, ప్రభుత్వానికి కూడా మరింతగా ఆదాయం పెరిగేందుకు మందుల ప్యాకింగ్‌లపై బార్‌కోడ్‌లు ముద్రించాలని కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి.ఎస్.పట్నాయక్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. స్పందించిన కార్పొరేట్ ఎఫైర్స్ మంత్రిత్వశాఖ ఈ లేఖను పరిశీలించాల్సిందిగా ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖకు ఉత్తర్వులు పంపింది. పట్నాయక్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ, కేంద్ర మంత్రిత్వశాఖకు తాను రాసిన లేఖ పరిశీలనలో ఉండడం మంచి పరిణామమని తెలిపారు.



REAL ESTATE



➾ **విల్లాస్ & ఓపెన్** ప్లాట్లు CRDA గేటెడ్ కమ్యూనిటి నందు కలవు. మంగళగిరి, SRM, VIT మరియు పూలింగ్ ల్యాండ్ ఆనుకొని బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సెల్ : 9985085639

AJG-400317

☞ **కనిగిరి ప్రకాశం జిల్లా నందు కేవలం 6** లక్షలకే 22 సెంట్లు భూమి పట్టాదారు పుస్తకము 10 సం. మెయింటినెన్స్‌తో ఎర్రచందనం ద్వారా వచ్చే అదనపు ఆదాయం సంప్ర : **95812 70107**

AJB-392457

PLOT FOR SALE

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/–, 8,200/– మీ సొంతం. సెల్ : **99486 43388**

AJB-372

➾ **AP రాజధాని, సీడ్** యాక్సెస్ రోడ్డుకి ఇరుప్రక్కల SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్‌తో 114 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ "శ్రీ సిటి" లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌కై సంప్రః 09490450177

AJG-318

★ **కంచికచర్ల** APCRDA లే అవుట్ LP No.14/2017 VJA నుండి 2 Mts Drive Hyd హైవేకి ORRకి దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ లోన్ సౌకర్యం. ఫోన్: **9885081838**

AJH-11693

☞ ప్రసాదంపాడు, **బల్లెంవారి వీధిలో NH5** నుండి అరకిలో మీటరు, నార్త్‌రోడ్డు, తూర్పు ఫేస్ 1202 Sft, 2BHK, ఫ్లాట్ అమ్మకం. సంప్ర : **72074 08106, 88861 24506**

AJB-392322

☞ **మచిలీపట్నం, గొడుగుపేట,** పసుమర్తివారి వీధిలో 480 గం. తూర్పు ఫేస్, స్థలం అమ్మకం. సంప్రదించండి. సెల్ : **92478 42146**

AJB-392227

ఫ్లాట్స్ ఫర్ సేల్

☞ **డూప్లెక్స్ విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్** CRDA గేటెడ్ కమ్యూనిటీలో, SRM, VIT యూనివర్సిటీలకు అతి చేరువలో, సీడ్ ఏక్సిస్ రోడ్‌ని అనుకొని, 70% బ్యాంక్ లోన్ సౌకర్యం. రాజేశ్వర్ **77949 91455**

AJB-1742

☞ **AP రాజధాని గ్రామాలలో బ్యాంక్ లోను సౌకర్యం** కలిగిన ఇళ్ళు, CRDA అప్రూవల్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్ర : శివ సెల్ : **99631 82879, 84648 58028**

AJB-385945

➾ **నవ్యాంధ్ర రాజధాని** నిడమర్రు ల్యాండ్ పూలింగ్ ఎలక్ట్రానిక్ సిటీకి ఆనుకొని రాజధానికి వెళ్లే 164 అడుగులరోడ్‌కి ప్రక్కన CRDA అప్రూవల్‌తో SRM, VIT యూనివర్శిటీ దగ్గరలో లోన్ సౌకర్యంతో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్స్ కలవు. ఫోన్ : 9550695955

AJG-400314

తాదిగడప STBC వారి జెకేద్ కమ్యూనిటిలో గ్రూప్ హౌస్ నందు 2BHK & 3BHK ప్లాట్స్ అన్ని సౌకర్యాలతో గృహ ప్రవేశానికి సిద్ధంగా కలవు. 9849377033.

AJC-397062

HOUSE FOR SALE

☞ **కూచిపూడికి 2 కిలో మీటర్ల దూరంలో** పెడసనగల్లు గ్రామంలో 6 సెంట్ల స్థలంలో నిర్మించిన రేకులషెడ్ అమ్మకము. సంప్ర. సెల్ : **94943 18961, 73372 33899**

AJB-385890

☞ **విజయవాడ, 1 టౌన్, బ్రాహ్మణవీధిలో, అయ్యప్ప** అపార్ట్‌మెంట్స్ వద్ద, ముత్యాలమ్మగుడి దగ్గర 93 గ.లో గ్రౌండ్, 1st, 2nd ఫ్లోర్‌లలో పోషన్స్‌గా గల ఇల్లు అమ్మబడును. సెల్ : **92905 79009, 99660 22300**

AJB-385925

☞ **విజయవాడ, పటమట, రామలింగేశ్వరనగర్,** ఈనాడు కాలని 3వ వార్డు 120 చ.గ. తూర్పు ఫేస్ GF, 1st ఫ్లోరు సింగిల్ బెడ్‌రూమ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. సెల్ : **73373 79394**

AJB-392220

WANTED



☞ **ప్రముఖ AC షోరూంనందు పనిచేయుటకు** అనుభవంగల AC టెక్నీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సెల్: **90308 91162, 96765 13516**

AJB-375799

☞ **గొల్లపూడి, మహేశ్వరి ఐషర్ ట్రాక్టర్స్ కంపెనీ నందు** అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ మేనేజర్స్ 10th to Degree + Two వీలర్ వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం సెల్: **77299 93244, 77299 93255**

AJB-392240

☞ **Computer Operator Jobs for Freshers** / Females, Free Training Direct Placement Q : Inter / Degree / Diploma (Pass / Fail) **Contact : 98481 89218, 73866 08708**

AJB-392168

LAND FOR SALE

★ 2 Acres Agriculture Land, Thotlavalluru Village & Mandal. 100 Mtrs from 30 ft. Road, 1/2 km from 80 ft Road, 25 km from Benz Circle Vja (New Capital) for Sale @ 65 Lakhs. Very Reasonable Price, Genuine Property & Excellent for Investment. Ph: 9490831232. No Mediaters.

AJV_394974

BUSINESS OFFER

➾ **గణేష్ నాగ కుటీర పరిశ్రమ:** 23వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడి సరుకు మేమే ఇస్తాము తయారు అయినవి మేము కొంటాం. గుంటూరు. అగ్రిమెంట్ కలదు. 9505688898

AJG-400316

● మీ ఇంట్లోనే ఉంటూ నెలకు రూ. 1000/- నుండి 1500/- ఎల్.ఈ.డి, పేపర్ ప్లేట్స్, క్యాండిల్, సాక్స్ మిషన్స్ మొ॥వివరాల కొరకు మీ పేరు అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్‌ప్రైజెస్ ఫోన్: 8510998157/315 AJH-11695

వాస్తు

☞ **RK వాస్తు విద్వాన్, వాస్తులో మంచి అనుభవం** మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థలు వాస్తు లోపం వల్లన కలిగే కష్ట నష్టాలు వాటి పరిష్కారం కొరకు సంప్ర : **89905 74488**

AJB-392242

GUEST HOUSE

☞ **దుర్గానిలయం (విడిదిల్లు) A/c ఫుల్లీ ఫర్నిష్డ్** అన్ని శుభకార్యములకు అద్దెకు కలదు. పంటకాలువ రోడ్డు SBI ఎదురు న్యూ పోస్టల్ కాలనీ, పటమట VJA ✆ **98660 04748**

AJB-1644

విడిదిల్లు అద్దెకు

☞ **పటమట, దుర్గామహల్ ప్రక్కన రోడ్‌లో** నూతనంగా నిర్మించిన బిల్డింగ్, A/c, ఫర్నిచర్‌తో విడిదిల్లు, అన్ని రకముల శుభకార్యములకు అద్దెకు. సెల్ : **99633 00715**

AJB-385874

SITE FOR SALE

పోరంకి, విజ్ఞానభారతి స్కూల్ రోడ్డు నందు 37 x 252 కొలతలతో 20 Cents (South - West Roads) కలదు. మరియు 3 సెంట్లు (27 x 47), 6 Cents (60 x 50 Approx) North Facing తో అమ్మబడును.

✆ **98487 14252**

DRIVING SCHOOL

☞ **మీ సొంత కారు మీద మీ కుటుంబసభ్యుల** పర్యవేక్షణలో 10 రోజులలో పూర్తి ఫండమెంటల్స్‌తో పూర్తి డ్రైవింగ్ నేర్పబడును. **B.R. ఫండిట్ R.R.** డ్రైవింగ్ స్కూల్ సంప్ర : **94412 46637**

AJB-444

లీకేజీ సమస్యలా ?

☞ **సురక్షా వాటర్ ప్రూఫ్ సొల్యూషన్స్ 100%** గ్యారంటీ. శ్లాబ్ క్రాక్స్, వాల్ క్రాక్స్, బాత్ రూమ్స్, వాటర్ ట్యాంక్స్, బిల్డింగ్స్, అపార్ట్‌మెంట్లకు ఎటువంటి లీకేజి అయినా చేయబడును. సెల్ : **99088 59392, 95814 13311**

AJB-375798

TUITIONS

☞ **B.Tech Tuitions - All Branches** All Subjects - RAO's Engg Academy, Patamata, VJA-10. Contact : Cell : **90594 21329, 89781 01974**

AJB-385893

సోఫా రిపేరా ?

☞ **అన్ని రకాల సోఫాలు, కంప్యూటర్ ఛైర్స్ గ్యారంటీతో** రిపేరు చేయబడును. ఆర్డర్‌పై కొత్త సోఫాలు తయారు చేయబడును. కృపాజ్యోతి సోఫావర్క్స్, పటమట, రామాలయం వీధి, విజయవాడ. సెల్ : **90308 55559**

AJB-398557

EDUCATION

☞ **Distance, Regular & One Sitting for 10th & Inter** (NIOS, APOSS), ITI, Degree, PG, Polytechnic, Diploma. B.Tech, M.Tech, MBA, MCA. ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు. **88850 70701, 97042 58499**

AJB-392239

REPAIRS



☞ **ఫ్రిజ్‌లు, A/C లు అన్ని కంపెనీలవి సీనియర్** టెక్నీషియన్స్‌తో గ్యారంటీగా (మీ ఇంటి వద్దనే) రిపేర్స్ చేయబడును. పాత A/C లు కొనబడును. అమ్మబడును. Cool India Engineers, రాయుడు గారి కాంప్లెక్స్, చర్చిరోడ్, గన్నవరం. సెల్: **98851 88416, 83318 83416**

AJB-225

☞ **ఫ్రిజ్జులు, AC లు, LED, LCD లు, వాషింగ్** మెషిన్లు అన్ని కంపెనీలు మీ ఇంటివద్దనే రిపేరు చేయబడును. పాతవి AC లు కొనబడును. రాజా రిపేర్స్. సెల్ : **95539 68004**

AJB-392236


PEST CONTROL



☞ **హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్ వారి చెదల నివారణకు** వాసనలేని, మరకలుపడని 5 సం. వారంటీతో ISI కెమికల్స్‌తో చెదలను నివారించు సంస్థ. సెల్ : **94901 79238, 94417 15731**

AJB-392170

TO-LET



☞ **విజయవాడ, చిట్టినగర్, డోర్‌నెం.5-6-29/1,** కలరా హాస్పిటల్ ఎదురు బిల్డింగ్‌లో గల 30 గజములు షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్ర : కొప్పురావూరి ప్రసాదరావు : **92478 51351**

AJB-385933

☞ **డోర్.నెం.29-13-32, సూర్యారావుపేట, కాళేశ్వరరావు** రోడ్, ఇండియన్ బ్యాంక్ దాటిన తరువాత SBH వద్ద మెయిన్ రోడ్డుపై 11x17 అ., షాపు అద్దెకు కలదు. నెలకు 7000/– అద్దె. 6 నెలలు అడ్వాన్స్ సంప్ర : **92905 79009, 73827 61386**

AJB-385932

☞ **గొల్లపూడి NH-9 దగ్గరలో వేణుగోపాలస్వామి గుడి** ప్రక్కన న్యూ కన్‌స్ట్రక్షన్ 2BHK (2) 1BHK (1) అన్ని సౌకర్యములతో అద్దెకు కలదు. సంప్ర॥ సెల్: **89780 50431, 94400 86291**

AJB-398502

TO-LET / COMMERCIAL

☞ **BRTS రోడ్, తూర్పు, ఉత్తరం ఫేసింగ్** సుమారు 2000 చదరపు అడుగుల గోడౌన్స్, హాస్పిటల్స్, ఆఫీసులు, కన్సల్టెన్సీలకు అద్దెకు ఇవ్వబడును. సెల్: **94403 47666**

AJB-396

☞ **హనుమాన్‌పేట, గాంధీనగర్, NE కార్నర్** గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులు, గోడౌన్లు, షాపులకు & గవర్నర్‌పేట గ్రౌండ్‌ఫ్లోర్ ఫుల్లీ ఫర్నిష్డ్ ఈస్ట్‌ఫేస్ అద్దెకు సెల్: **98662 00491, 95151 14704**

AJB-97

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

– మేనేజర్

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి




జంతర్‌మంతర్

1. కా్రప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸......................
2. YRAE ▸......................
3. TECU ▸......................

పదాలు కనుక్కోండి



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం




పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.




ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలోమం జంతర్‌మంతర్ : 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE

ఈ గోతుల ఒప్పందమేంటి?

● నగరంలో అడ్డంగా తవ్వేస్తున్న రోడ్లు ● అధ్వానంగా మారుతున్న రహదారులు ● అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న స్థానిక నేతలు
● ఒప్పంద వివరాలు తెలియజేయాలంటూ కార్పొరేటర్ల డిమాండ్ ● వివరాలు తెలియవంటున్న అధికారులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగరంలో సీఎన్‌జీ గ్యాస్ లైన్ల పేరిట జరుగుతున్న తవ్వకాలపై పలు డివిజన్ల కార్పొరేటర్లు గుర్రుగా ఉన్నారు. కార్పొరేషన్ నుంచి ఉన్న అనుమతుల పరిధులేంటి? తవ్వకాలపై కార్పొరేషన్‌కు చెల్లిస్తున్న మొత్తమెంత? తవ్విన రోడ్ల పునర్ నిర్మాణానికి ఆ మొత్తం సరిపోతుందా? వీఎంసీ జేబులో నుంచి ఏమైనా ఖర్చవుతున్నాయా? అన్న ప్రశ్నలకు అధికారుల నుంచి సరైన జవాబు లేదు. అది ఎపుడో.. కార్పొరేషన్‌కు తాము రాక ముందు జరిగిన ఒప్పందం అంటూ తాపీగా చెప్పుకొస్తున్నారు. ఆ ఒప్పంద వివరాలు ఎవరి దగ్గర ఉన్నాయో కనిపెట్టి నేతల ముందుకు తీసుకొస్తామంటున్నారు. నగరంలో తూట్లు పడుతున్న రోడ్లను చూసినా.. అధికారులకు ఆ ఒప్పందాల వివరాలను సేకరించాలన్న స్పృహ రాకపోతే ఎలా? అంటూ నేతలు నిలదీస్తున్నారు?



రోడ్లను తవ్వుతున్న సిబ్బంది

గోతులు పడిపోతున్నాయ్..

పైపులైన్లు కోసమని వరుసగా తవ్వుతున్న రోడ్లను నాసిరకంగా పూడుస్తున్నారు. చిన్నపాటి వర్షాలకే అక్కడ గోతులు పడిపోయి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రమాదాలకు గురయిన స్థానికులు కార్పొరేటర్లకు పదే పదే ఫిర్యాదులు చేస్తున్నారు. తవ్వకాలపై సమాచారం లేని నాయకులు స్థానికుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తలలు పట్టుకుంటున్నారు. అధికారులను ప్రశ్నించినా.. సరైన జవాబు రావడం లేదు. మూడు నెలల క్రితం ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు తన డివిజన్లో మొదలైన తవ్వకాలపై స్థానికులనుంచి అందిన సమాచారంతో నిర్వాహకులను నిలదీశారు. తమకు వీఎంసీతో ఒప్పందం ఉందని చెప్పడం మినహా మరే సమాధానాలు తెలియజేయని గ్యాస్ కంపెనీ సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులను నిలుపుదల చేయించారు. అప్పటి నుంచి అధికారులను ఆయన ప్రశ్నిస్తున్నా.. ఇంతవరకు సమాధానాలు ఇవ్వలేదు.

అవగాహన లేమి

కార్పొరేషన్ పరిధిలో జరిగే ఏ ఒక్క పని కూడా అధికారులకు తెలియకుండా జరగదు. అలాంటిది ఈ తవ్వకాలపై ఏ ఒక్క అధికారీ స్పందించడం లేదు. అవన్నీ తాము కార్పొరేషన్‌కు రాకముందే జరిగిన ఒప్పందాలని, తెలుసుకునేందుకు కాస్త సమయం పడుతుందని ఇంజనీరింగు అధికారులు చెప్పుకొస్తున్నారు. మూడు నెలలుగా స్థానిక నేతలు ప్రశ్నిస్తున్నా.. అధికారులు సమాచార సేకరణపై దృష్టి పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

మరో పక్క ఏ చిన్న తప్పు జరిగినా అగ్గి మీద గుగ్గిలమయ్యే మేయర్ కోనేరు శ్రీధర్ కూడా ఈ తవ్వకాలపై అధికారులను ప్రశ్నించకపోవడం విశేషం. ఇదే విషయంపై స్థానిక నేతలు, కార్పొరేటర్లు మేయర్‌ను సైతం ప్రశ్నించారు. తవ్వకాలపై కార్పొరేటర్లకు ఎందుకు తెలియజేయలేదని ఎన్ని సార్లు అడిగినా.. తనకే ఆ విషయం తెలియదంటూ మేయర్ చెప్పుకొస్తున్నారే తప్ప అధికారులను ప్రశ్నించడంలేదని పలువురు కార్పొరేటర్లు వాపోతున్నారు.

దీంతో తవ్వకాలపై అనుమానాలు తీవ్రమవుతున్నాయి. అసలు ఒప్పందంలో ఏముంది? కార్పొరేషన్‌కు కిలోమీటరు, సీసీ రోడ్డు, బీటీ రోడ్డు అంటూ ఎక్కడ తవ్వినా.. ఇంత మొత్తంలో చెల్లించాలన్న నిబంధనల మేరకు సొమ్ము కార్పొరేషన్‌కు చేరుతుందా? చేరితే పునఃనిర్మాణాలకే ఉపయోగిస్తున్నారా? లేదా దారి మళ్లుతున్నాయా? ఇపుడు ఇవే ప్రశ్నలు కార్పొరేషన్ చుట్టూ చక్కర్లు కొడుతున్నాయి.



లక్ష్మీ గణపతి హోమంలో నెయ్యి పోస్తున్న పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివానందలహరి

23 నుంచి శతచండీయాగం

గుణదల: రాష్ట్రం సుభీక్షంగా ఉండాలని కోరుకుంటూ ఈనెల 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు పాంచాహ్నిక దీక్షగా తిరుపతి లోని శిల్పారామం ఆవరణలో శతచండీయాగం నిర్వహించనున్నట్లు అరుణాచల అన్నపూర్ణేశ్వరీ ట్రస్ట్ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివానందలహరి తెలిపారు. చండీయాగం విజయవంతం కావాలని కోరుకుంటూ ప్రసాదంపాడు గ్రామంలోని టయోట షోరూమ్ పక్కన ఉన్న అమ్మవారి పీఠం వద్ద శనివారం లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. మైలవరపు విజయ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి హోమం వేదమంత్రాల నడుమ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శివానందలహరి మీడియాతో మాట్లాడుతూ ఈ యాగంలో పాల్గొనదలచిన దంపతులకు ఉచితంగా పూజా సామగ్రి అందజేయనున్నట్లు చెప్పారు. హోమంలో పాల్గొనదలచినవారు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ముందుగా వారి పేర్లను 9738333333, 9848656608, 9246922468 నెంబర్లకు ఫోన్‌చేసి రిజిష్టరు చేసుకోవాలని తెలిపారు. శతచండీయాగం కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీఅరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ ట్రస్టు సభ్యులు కళావతి, గోపీచంద్, శ్రీనివాస్, చక్రవర్తి, ఎస్.వి.రావు పాల్గొన్నారు.



పార్కుకు చేరిన మొక్కలు

స్క్రాప్ స్కల్ప్చర్ పార్కుకు నూతన శోభ

● పార్కుకు చేరిన వందల మొక్కలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

స్క్రాప్ స్కల్ప్చర్ పార్కుకు నూతన శోభ వచ్చింది. పచ్చదనంతో కళకళలాడుతోంది. పాత బస్టాండు ఆవరణలో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న స్క్రాప్ స్కల్ప్చర్ పార్కు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీనికి తోడు శనివారం తీసుకొచ్చిన వందల మొక్కలు ప్రయాణికుల చూపు తిప్పనివ్వలేదు. నిన్న మొన్నటి వరకు ఎర్ర మట్టితో పచ్చదనం లేక ఎండి పోయినట్లు నిస్సారంగా ఉండే ఆ పార్కు నేడు పచ్చదనంతో శోభను సంతరించుకుంది. వాటితో పాటు ఆ పార్కులో ప్రత్యేక అలంకరణతో విద్యుత్ దీపాలు, బెంచీలు, వాటర్ ఫౌంటెన్లు తదితర సౌకర్యాలను కల్పించనున్నట్లుగా అధికారులు వివరిస్తున్నారు.

ఉద్యోగుల కరువు భత్యం పెంచడంపై హర్షం

విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యాన్ని 3.668 శాతం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ పశ్చిమకృష్ణ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.విద్యాసాగర్, ఎండి.ఇక్బాల్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి గతుల నేపథ్యంలో డీఏ పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించి కరువు భత్యాన్ని పెంచారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం డీఏ బకాయిలు విడుదల చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు.



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపడుతున్న వాలంటీర్లు

చోడవరంలో ఇంటింటి సర్వే

కానూరు (పెనమలూరు రూరల్): అంతర్జాతీయ యువజనోత్సవం సందర్భంగా కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం ఘనంగా యువజనోత్సవ వేడుకలను నిర్వహించారు. వీఆర్ సిద్ధార్థలోని ఈసీఈ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చోడవరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వేలో భాగంగా ప్రభుత్వ పథకాలు, వాటి వినియోగం, డ్వాక్రా మహిళల స్థితిగతులు, ఆదాయ వనరులు, ఎన్టీఆర్ ఆరోగ్య పథకం, ఇంకుడు గుంతల ఏర్పాటు, పారిశుధ్యం తదితర వివరాలను సేకరించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ హేమలత, అధ్యాపకులు అరుణ, రాఘవేంద్ర రావు, యు.వి. నారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కొల్లా నరేంద్ర పాల్గొన్నారు.

బీ, సీ కేటగిరి మెడికల్ సీట్ల భర్తీకి ముగిసిన రెండో విడత కౌన్సెలింగ్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

డాక్టర్ ఎన్‌టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో బీ,సీ కేటగిరీ ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి రెండు రోజులపాటు నిర్వహించిన రెండో విడత కౌన్సెలింగ్ శనివారం రాత్రితో ముగిసింది. సహాయ రిజిస్ట్రార్ అనురాధ పర్యవేక్షణలో కౌన్సెలింగ్ పూర్తయింది. మొత్తంగా ఈసారి అటు ఏ కేటగిరీ, ఇటు బీ, సీ కేటగిరీ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

షెడ్యూలు మేరకు నిర్వహించిన కౌన్సెలింగ్‌లో చివరిగా సీ కేటగిరీలో అన్ని కళాశాలల్లోను కలిపి 142 ఎంబీబీఎస్ సీట్లు మిగిలాయి. బీడీఎస్‌లో బీ కేటగిరీలో 125. సీ కేటగిరీలో 160 సీట్లు మిగిలాయి. ఈ సీట్ల భర్తీకి మూడో విడత కౌన్సెలింగ్‌పై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

‘ఈ’ బెట్... ఓ పెద్ద మోసం

● తమిళనాడులోని పుదుకొట్టాయ్ కేంద్రంగా ఆపరేషన్
● ఇదో సైబర్ వల ● ఆ మాయలో యువత పడొద్దు: సీపీ సవాంగ్

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)



క్రికెట్ వెర్రి ఎంత తలకెక్కేసిందంటే... సోషల్ మీడియాలో మెసేజ్ వస్తే చాలు టక్కున బెట్‌కు రెడీ అయ్యే స్థాయికి చేరిపోయింది. ఇటీవల క్రికెట్ అంతా ‘ఈ’ బెట్టింగ్ చుట్టూ తిరుగుతోంది. రోజుకో యాప్,పూటకో గ్రూపు సోషల్ మీడియాలో పుట్టుకొస్తున్నాయి. ‘క్రికెట్ బెట్టింగ్ ఆడండి. డబ్బులు గెలుపొందండి. ధనవంతులుగా మారండి’ అని క్రికెట్ ప్రెడిక్షన్, బెట్టింగ్ టిప్స్ బై ఈగిల్ పేరుతో వేల సంఖ్యలో మెసేజ్‌ల వస్తున్నాయి. ఇదంతా బెట్టింగ్ కాదని, ఓ సైబర్ మాయ అని పోలీసులు గుర్తించారు. తమినాడులోని చెన్నై, పుదుకొట్టాయ్ కేంద్రంగా కొన్ని ముఠాలు వాట్స్‌యాప్, టెలిగ్రామ్‌ల్లో ఈ పోస్టింగ్‌లు పెట్టి యువకులను ఆకర్షిస్తున్నారని తేల్చారు.

ఈ మాయలో పడి యువకులు డబ్బులు పోగొట్టుకోవద్దని విజయవాడ పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్ స్పష్టం చేశారు. కొంతమంది సైబర్ నేరగాళ్లు ఈవిధంగా మోసాలు చేస్తున్నారని తెలిపారు. అదే సమయంలో యువతకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ‘క్రికెట్ ప్రెడిక్షన్, బెట్టింగ్ టిప్స్‌కు సంబంధించిన మెసేజ్‌లను ఇతరులకు షేర్ చేసిన వారిని వదలం’అని తెలిపారు.

మలేరియా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

చిట్టినగర్: స్థానిక ప్రజలకు పారిశుధ్య పనులలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా వ్యాధుల ప్రబలకుండా నగర కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ అన్నారు. శనివారం అదనపు కమిషనర్ ఇంజనీరింగ్, ప్రజారోగ్య సిబ్బందితో కలసి జక్కంపూడి హౌసింగ్ కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంలో స్థానికులనువివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు బ్లాక్‌లను సందర్శించి అక్కడ జరుగుతున్న పైపులైన్ మరమ్మతులు తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంలో జ్వరాలు తగ్గిందిలేనిది అడిగి తెలుసుకొని, మలేరియా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలనీ ప్రారంభంలో, బస్టాండ్ ప్రాంతంలో జేసీబీ, పుస్‌కాట్‌లతో చేపడుతున్న పనులను పరిశీలించి ఎక్కడ మురుగు నిల్వకుండా పల్లంగా ఉన్న ప్రాంతాలను చదును చేయాలని సూచించారు. స్థానికులు బ్లాక్‌ల మధ్య చెత్త వ్యర్థాలు వేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ గోపీ నాయక్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, హెల్త్ ఆఫీసర్ రాజు, బయాలజిస్ట్ ఏ.నూకరాజు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి అర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధ దాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

పురస్కారాలు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.


దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకున్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకున్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పుజారా 3, కోహ్లీ 5, రహనే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్పికర్ మైమైటి యాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ప్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:
- స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్
- వాటర్ ట్యాంక్
- లిక్విడ్ పంప్
- వాటర్ చిల్లర్
- ఎయిర్ కంప్రెషర్
- వాటర్ హీటింగ్ సిస్టం
- సెమి ఆటోమేటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం
- ష్రింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం
- ఇతర పరికరాలు

ముడి పదార్థాలు
- పాలిమర్
- ఎఇఎస్
- యాసిడ్ స్లరి
- ఎస్ఎల్ఎస్
- ఎస్ఎల్ఇఎస్
- యూరియా
- ఫైన్ సాల్ట్
- కాస్టిక్ సోడా
- పర్ఫ్యూమ్స్
- కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్దిష్ట నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్స్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:
ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)
పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10 : 15 AM (2) 02:30 PM (3) 11 : 30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours

Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600\times\left(\frac{194481}{160000} - 1\right)$

$= 1600\times\frac{34481}{160000} = ₹\,344.81$

$S.I = \frac{1600\times2\times10}{100} = ₹\,320$

∴ Required difference
= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5} = 25$ days.
Let Alka x days to complete the work.

$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2 + x - 3 = 0$

$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$

$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of x.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$

$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\,42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168}\times20\times2.5 = ₹\,12.5$

5. (5) Required probality

$= \frac{6c_1\times24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$

$= \frac{6\times24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10) :

6. (1) No. of male who likes Physics

$= 1800\times\frac{17}{100}\times\frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800\times\frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$

= 57.48% ≈ 57%

7. (2) Required total

$= 1800\times\left(\frac{23+12+27}{100}\right)$

$= 1800\times\frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800\times\left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800\times\left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$= 1800\times\frac{13}{100}\times\frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$= 1800\times\frac{8}{100}\times\frac{75}{100} = 108$

∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
= $150t$ km
Distance travelled by second train
= $200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t + 200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375 + 600$
$\Rightarrow 350t = 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
= $2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7}\times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7
= 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P

∴ $S.P = 50000\times\frac{95}{100}$

= ₹ 47,500

S.P of members

$= 47{,}500\times\frac{85}{100} = ₹40{,}375$

and additional discount for cash payment

$= 40{,}375\times\frac{97}{100}$

= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15}+\frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2\times\frac{13}{30}$

$= \frac{13}{15}$

∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$

$= \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4+\frac{1}{2} = 4\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
పరీక్ష ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు
గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18
ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7
క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200
రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

జీవన దాతలు



- తాను మరణిస్తూ ఇంకొకరికి జీవితం
- దానాలలో కెల్లా అవయవదానమే మిన్న
- నేడు అవగాహన దినోత్సవం

అన్ని దానాల్లో కన్నా మిన్న అవయవదానం. మనిషి చని పోయిన (బ్రెయిన్‌డెడ్) తరువాత శరీరం నుంచి ఎనిమిది రకాల అవయవాలను తీసుకోవచ్చు, వాటిని ఎనిమిది మందికి అమరిస్తే పునర్జన్మనిచ్చినట్లవుతుంది. దేశవ్యాప్తంగా గణాంకాలు పరిశీలిస్తే ఏటా ఐదు లక్షల మంది అవయవాలు పని చేయని కారణంగా మృత్యువాత పడుతున్నారు. అవయవ దానం చేస్తే వారి జీవితాల్లో వెలుగు నింపినట్టే. గుండె, లంగ్స్, కిడ్నీ, లివర్, పాంక్రియాస్, ఇన్‌స్టెంటైన్, కార్నియాలను. దానం చేయవచ్చు, మృత దేహాలను పరిశోధనల నిమిత్తం బోధనాసు పత్రులకు ఇవ్వవచ్చు. అవయవాలు పాడై బాధపడుతున్న వ్యక్తులకు వారికి అవసరమైన అవయవాలను ఇవ్వొచ్చు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అవయవదానం గొప్ప అవకాశం ఈ విషయంలో అనేక అపోహలు, అనుమానాలు వున్నాయి. వాటిని తొలగించడానికి ప్రతి ఒక్కరిని అవయవదానం చేసేవారిగా సమాయత్తం చేయడమే అవయవదాన దినోత్సవ లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా ఆగస్టు 13న అవయవదాన అవగాహన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అయితే అంతకు ముందు దీనిపై పెద్దగా దృష్టి ఉండేది కాదు, ఇప్పుడు అవయవదానం ఎంతో ప్రాముఖ్యత పొందింది. అవయవాలను అమర్చడం కూడా చాలా సులభమయ్యింది. ఇప్పుడున్న లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా సుమారు 4000 మందికి కిడ్నీలు, 500 మందికి లివర్లు వారి బంధవులు ఇచ్చినవి కావడం విశేషం.

విశాఖపట్నం కేంద్రంగా గూడూరు సీతామహలక్ష్మి అవయదానంపై సోషల్ మీడియా ద్వారా, ఇంకా ఇతరత్రా మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. 2009లో తమిళనాడులో కెడావర్ ట్రాన్స్ ప్లాంటేషన్ విజయవంతం కావడంతో అవయవదానంపై విస్తృత స్థాయిలో ప్రచారం లభించింది. మూడు సంవత్సరాల క్రితం విజయవాడలో మణికంఠ అనే యువకుడు అవయవదానం చేయడం, అతని మృతదేహానికి భారీ స్థాయిలో అంత్యక్రియలు జరపడం, అతని శరీరం నుంచి తీసిన గుండెను తరలిస్తున్నపుడు అడుగడుగునా నీరాజనాలు పలకడం వంటి కార్యక్రమాల ద్వారా అవయవదానంపై మరింత మందికి స్ఫూర్తి నిచ్చింది..


అవయవ దాత మణికంఠ (పాత చిత్రం)

అయితే ఇంకా ఎంతో మంది వీటి అవసరం ఉన్నవారు ఉన్నారు.అయితే ప్రస్తుతం అవయవాల కోసం నిరీక్షిస్తున్న వారి సంఖ్య చాలానే వుంది. వీరిని ఆదుకునే దేవుళ్ళకోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

మోహన్ ఫౌండేషన్, గిఫ్ట్ యువర్ ఆర్గాన్ ఫౌండేషన్, షతాయు, గిఫ్ట్ ఎ లైఫ్, ధధీచి మిషన్, నోట్టో వంటి సంస్థలు అవయవదానంపై విస్తృత ప్రచారం చేస్తున్నాయి.

అవయవదానం ఎవరి దగ్గర తీసుకోవాలి

దగ్గరి బంధువులు, బంధువులు కాకపోయినా బాగా తెలిసిన వ్యక్తులు, స్వచ్ఛందంగా దానమిచ్చేవారి నుంచి అవయవాలను తీసుకోవచ్చు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తులకైతే వైద్యుల బృందం పలుసార్లు పరీక్షలు నిర్వహిస్తోంది. పూర్తిగా బ్రెయిన్‌డెడ్ అయిన తరువాత ఆ వ్యక్తికి చెందిన సమీప బంధువుల అనుమతి మేరకు అవయవాలను తీసుకోవచ్చు.. బ్రెయిన్‌డెడ్‌ను నిర్ధారించేందుకు ఆరు గంటలకొకసారి నిపుణులైన బృందం పలు పరీక్షలు చేస్తుంది. ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్ యాక్ట్ పరిధిలో వైద్యుడు, ట్రాన్స్‌ప్లాంట్ కో ఆర్డినేటర్, కౌన్సిలర్‌లు బంధువులను ఒప్పించాల్సి ఉంటుంది. జీవన్‌దాన్ ద్వారా అవయవదానం జరగాలి.

తగిన సమయంలోనే అమర్చాలి

గుండెను 4 నుంచి 6 గంటల లోపల, లంగ్స్‌ను 4 నుంచి 8 గంటల లోపల, ఇనిస్టెంటైన్ 6 నుంచి 10 గంటల లోపల, లివర్‌ను 12 నుంచి 24 గంటలలోపు, కిడ్నీలను 24 నుంచి 48 గంటల లోపు వేరొకరికి అమర్చాల్సి ఉంటుంది, అవి పనిచేసేలా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటారు.

330 కిడ్నీలు కావాలి



2015 మేలో జీవన్‌దాన్ ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 330 మంది కిడ్నీల కోసం, 46 మంది లివర్, 11 మంది హార్ట్ కోసం నిరీక్షిస్తున్నారు. అయితే 87 మంది దాతలు కూడా రిజిస్టరయ్యారు. కృష్ణా, గుంటూరు, ఒంగోలు జిల్లాల్లో కిడ్నీలు 123, లివర్ 20, హార్ట్ 9 మందికి కావాలని రిజిస్టర్ అయ్యారు. తూర్పు ,ªఎశ్చిమ గోదావరి, విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో కిడ్నీలు 135, లివర్ 26, గుండె ఇద్దరికి కావాలని రిజిస్టరయ్యారు. నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో కిడ్నీలు 72 మందికి కావాల్సి ఉంది, గతం కంటే కూడా ఇప్పుడు అవయవదానంపై బాగా అవగాహన వచ్చింది, సాంకేతికత పెరగడం, పెద్ద ఎత్తున ప్రచారం జరగడం వల్ల అవయవాలు కావాల్సిన వారికి మేలు చేకోరుతోంది.

కృష్ణమూర్తి
(జీవన్‌దాన్ కేంద్ర నిర్వాహకులు)

టిష్యూల దానం

కణాల (సెల్స్) సమూహాన్ని టిష్యూగా పరిగణిస్తారు. ఇవి మనిషి శరీరంలో ఒక్కో ప్రత్యేక విధానంలో పని చేస్తాయి. కార్నియా, ఎముకలు, చర్మం, బ్లడ్ వెస్సల్స్, నరాలు, టెండన్ తదితర టిష్యూలను ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్న వ్యక్తుల జీవనం సాఫీగా సాగిపోతోందని వైద్యులు చెబుతున్నారు.

లివింగ్ ఆర్గాన్ డొనేషన్

18 సంవత్సరాల వయస్సు తక్కువ గాని వ్యక్తులు స్వచ్ఛందంగా కొన్ని ఆర్గాన్‌లను తొలగించు కునేందుకు చట్ట ప్రకారం అవకాశం ఉంది. ఒక కిడ్నీ, లివర్ పార్ట్, పాంక్రియాస్‌లో భాగం దానం చేయొచ్చు. లివర్ విషయానికివస్తే దానమిచ్చిన వ్యక్తికి, దానం తీసుకున్న వ్యక్తికి కూడా కొంతకాలం తరువాత లివర్ రీ జనరేట్ అవుతుంది, ఇదే విధంగా పాంక్రియాస్‌లో సగ భాగం కూడా బాగా పనిచేస్తుంది.

ఆటో లైసెన్స్ ఎల్‌ఎల్‌ఆర్ మేళా

- జిల్లా వ్యాప్తంగా ఈ నెల 19 నుంచి 24 వరకు
- ఎనిమిదో తరగతి సర్టిఫికెట్ లేదా సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి
- లైసెన్స్‌లేని వారు పట్టుబడితే జైలు , జరిమానా తప్పదు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): రవాణాశాఖ లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లు ఎల్‌ఎల్‌ఆర్‌లు తీసుకునేలా 'ఆటో లైసెన్స్ ఎల్‌ఎల్‌ఆర్ మేళా' నిర్వ హిస్తోంది ఈ నెల 19వ తేదీ నుంచి 24 వరకు జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ కార్యాలయాల పరిధిలో ఈ మేళాలు నిర్వహిస్తారు. లైసెన్స్ లేని వారు పట్టుబడితే కోర్టుకు పంపిస్తారు. లైసెన్స్ లేని వాహన చోదకులు, వాటి యజమానులకు కూడా మూడు రోజుల జైలు, జరిమానాలు విధిస్తు న్నాయి. లైసెన్స్‌లు లేని ఆటో డ్రైవర్లకు మరో అవకాశం ఇవ్వాలని రవాణా శాఖ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ) మీరా ప్రసాద్ 'ఆటో లైసెన్స్ ఎల్‌ఎల్‌ఆర్ మేళా' నిర్వ హించాలని నిర్ణయించారు. గత అనుభ వాలను దృష్టిలో వుంచుకుని ఈ సారి జిల్లా వ్యాప్తంగా ఆయా రవాణా శాఖ కార్యాలయాల పరిధిలో మేళాలు నిర్వ హించాలని నిర్ణయించారు.

నాన్ ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్ ఏడాది పూర్తి చేసుకున్న 20 సంవత్సరాల వయస్సు కలిగిన వారు, ట్రాన్స్‌పోర్ట్ ఆటో లైసెన్స్ ఎల్‌ఎల్‌ఆర్ కోసం వచ్చే వారు 8వ తరగతి పాసైన సర్టిఫికెట్‌ను తీసుకు రావాలి. సర్టిఫికెట్ లేకపోతే పాసైనట్టు స్వయంగా ఒక డిక్లరేషన్‌ను ఇవ్వాల్సి ఉంటుంది.

ఎల్‌ఎల్‌ఆర్ మేళా నిర్వహించే తేదీలు

క్ర.సంఖ్య	కార్యాలయం	నిర్వహించు తేదీ
1.	విజయవాడ	19.08.2017
2.	గుడివాడ	21.08.2017
3.	మచిలీపట్నం/ఉయ్యూరు	22.08.2017
4.	నూజివీడు	23.08.2017
5.	నందిగామ/జగ్గయ్యపేట	24.08.2017

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా షేక్ అన్వర్


కృష్ణయ్యకు పుష్ప గుచ్ఛం ఇస్తున్న షేక్ అన్వర్

కబేళా : బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా విద్యాధరపురం చెరువు సెంటర్‌కు చెందిన షేక్ అన్వర్ నియమితులయ్యారు.తన నివాసంలో ఆయన విలేకరులతో మాటాడారు. బీసీ సంక్షేమం సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కేశవ శంకర రావు నుంచి ఢిల్లీలో మంగళవారం నియామక పత్రం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు వారికి కృతజ్ఞ తలు తెలిపారు.

పాఠశాలల డిజిటలైజేషన్, అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు

ఎన్‌ఆర్‌ఐల సహకారం


కోమటి జయరాం

పామర్రు : ప్రాథమికోన్నత పాఠశాలల్లో డిజిటలైజేషన్, భవన నిర్మాణం, శ్మశానవాటికల అభివృద్ధికి ప్రవాస భారతీయులు సహకరించేలా చూస్తున్నామని ఉత్తర అమెరికాలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం తెలిపారు. అడ్డాడలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఏపీలోని 13 జిల్లాల నుంచి సుమారు నాలుగు లక్షల కుటుంబాలు అమెరికాలో ఉంటున్నాయని, స్వగ్రామాల అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేసేందుకు అనుసంధానకర్తగా తాను వ్యవహరిస్తానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు ఐదు వేల హైస్కూల్స్ ఉండగా, ఇప్పటివరకు 2400 పాఠశాలల్లో డిజిటలైజేషన్ పూర్తి చేశామన్నారు. మరో ఏడాదిలో అన్ని పాఠ శాలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించు కున్నామన్నారు. అడ్డాడలో శ్మశానవాటిక అభివృద్ధికి అనిల్ వీరపనేని విరాళ మిచ్చారని, పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. సుమారు 100 గ్రామాల్లో శ్మశానవాటికల అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన వివరించారు. ప్రవాస భారతీయులు ఒక్కొక్కరి నుంచి ఐదు వేల డాలర్లు సేకరించి, వారి సహకారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఆయన తెలిపారు.

పీఓడబ్ల్యూ ధర్నా



రేషన్ కార్డుల రద్దు యోచన నిరసిస్తూ లెనిన్ సెంటర్‌లో ధర్నా చే స్తున్న పీఓడబ్ల్యూ, ఐఎఫ్‌టీయూ నేతలు

విజయవాడ సెంట్రల్ : చంద్రబాబు ప్రభుత్వం రేషన్ కార్డులు, రేషన్ దుకాణాలు రద్దుకు యత్నిస్తున్నారని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు నూతలపాటి విష్ణు ఆరోపించారు. రేషన్ కార్డుల సమస్యపై పీవోడబ్ల్యూ, భారత కార్మిక సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) నగర కమిటీల ఆధ్వర్యంలో శనివారం లెనిన్ సెంటర్‌లో ధర్నా చేశారు. విష్ణు మాట్లాడుతూ గత రెండు నెలలుగా పంచదార, కిరోసిన్ సరఫరా నిలిపివేశారని, బియ్యం కూడా ఆపివేసి డబ్బులు బ్యాంకుల్లో జమ చేస్తారని తెలుస్తోం దనీ, దీని వెనుక రేషన్ కార్డులు, షాపుల రద్దు ఆలోచన ఉందని ఆమె తెలిపారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రామారావు మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో వేలిముద్రలు పడటంలేదన్నారు. మూడు సార్లు రేషన్ తీసుకోని కార్డులు రద్దు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఎల్.వి. కుటుంబరావు, పీఓడబ్ల్యూ నగర అధ్యక్షురాలు కె. విజయ, కార్యదర్శి పి.ప్రేమలత, నేతలు పి.వెంకటేష్, వంశీకిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

18న కలెక్టరేట్‌ల వద్ద ధర్నా

విజయవాడ సెంట్రల్ : రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత రుణ మాఫీ నిధులు వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని, కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రామచంద్రయ్య,ప్రసాద్‌లు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 2017-18 బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత రుణ మాఫీ కోసం రూ. 3600 కోట్లు కేటాయించిందనీ, ఇంతవరకు నిధులు విడుదల చేయలేదన్నారు.

రోజా క్షమాపణ చెప్పాలి

విజయవాడ : నైతిక విలువలు మరిచి ప్రభుత్వంపై టీడీపీ నేత లపై తప్పుడు విమర్శలు చేస్తున్న వైసీపీ ఎమ్మెల్యే రోజా బహిరంగ క్షమాపణలు చెప్పాలని టీడీపీ నగర అర్బన్ మహిళా అధ్యక్షురాలు తాడి శకుంతల డిమాండ్ చేశారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ విలువలు లేని వైసీపీలో కొన సాగుతున్న రోజా విలువల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమాను బంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	నేనేరాజు నేనేమంత్రి
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	బొబ్బిలిసింహం
జయరామ్	జయ జానకి నాయక
కళ్యాణచక్రవర్తి	పోకిరి
కపర్ధి	ఫిదా
నవరంగ్	లై
నీలిమ	నేనే రాజు నేనే మంత్రి
రాజ్	జయ జానకి నాయక/నేనేరాజు నేనేమంత్రి/లై
రామ్‌గోపాల్	నేనేరాజు నేనేమంత్రి
రాజకుమారి	లై
రాఘవేంద్ర	లై
స్వర్ణప్యాలెస్	ఫిదా
శకుంతల	లై
శైలజ	లై
శ్రీనివాసమహల్	నేనేరాజు నేనేమంత్రి
స్వాతి	లై
సౌమ్య	జయ జానకి నాయక
వెంకటేశ్వరప్యాలెస్	గౌతమ్‌నంద
వెంకటస్వర్ణప్యాలెస్	నేనేరాజు నేనేమంత్రి
యువరాజ్	జయ జానకి నాయక/ నేనేరాజు నేనే మంత్రి/లై

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	జయ జానకి నాయక/నేనేరాజు నేనేమంత్రి/లై
స్వర్ణలక్ష్మి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	జయ జానకి నాయక

పటమట

దుర్గామహల్	నేనేరాజు నేనేమంత్రి
రామకృష్ణ	ఫిదా
వినాయక్	లై
విజయలక్ష్మి (కానూరు)	లై

పోరంకి

బాలాజీ సినీవిల్లా	లై
వెంకటకృష్ణ	నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస	జయ జానకి నాయక

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	లై
శ్రీచంద్ర	జయ జానకి నాయక
శ్రీరామచంద్ర	నేనేరాజు నేనేమంత్రి

గన్నవరం

శాంతి	లై
శ్రీవెంకటేశ్వర	నేనేరాజు నేనేమంత్రి

ఇబ్రహీంపట్నం

బాలాజీ	లై
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నేనేరాజు నేనేమంత్రి
శివకృష్ణ(కొండపల్లి)	జయ జానకి నాయక

ఊర్వశి ఐనాక్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్
మీరజ్ సినిమాస్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై
వైస్క్రీన్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై
పీవీఆర్ సినిమాస్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా
క్యాపిటల్ సినిమాస్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా, ఎమోజిమూవీ
ఎల్ఈపీఎల్ఐనాక్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	82, 89, 99	ఫారం ధర	78
చికెన్ విత్ స్కిన్	158	రిటైల్ ధర	92
చికెన్ స్కిన్‌లెస్	168	చికెన్ విత్ స్కిన్	129
		చికెన్ స్కిన్‌లెస్	152

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.52

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,00,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,900
వెండి (కిలో)	రూ.40,600
వెండి (10 గ్రా)	రూ.406



స్వచ్ఛ భారత్‌పై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు

ఎల్బీఆర్‌సీఈలో ముగిసిన స్వచ్ఛ పక్వాడ్ వారోత్సవాలు

మైలవరం టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్‌కు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అప్పారావు తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ నుంచి ప్రారంభమైన స్వచ్ఛ పక్వాడ్ వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి పి. అశోక్‌రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

ముగిసిన వర్క్‌షాప్

స్థానిక ఎల్బీఆర్‌సీఈలో మెకానికల్, ఏరోస్పేస్ విభాగాల ఆధ్వర్యంలో కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ యూసింగ్ యాన్సిస్ అనే అంశంపై ఐదు రోజులపాటు నిర్వహించిన వర్క్‌షాప్ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా బెంగళూరు ఎఆర్‌కె ఇన్ఫోసొల్యూషన్స్ సీనియర్ అప్లికేషన్ ఇంజనీర్ గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ యాన్సిస్ సాఫ్ట్‌వేర్ ప్రపంచ మార్కెట్‌లో ప్రస్తుతం చాలా విలువల్ని సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు, మెకానికల్ విభాగాధిపతి పిచ్చిరెడ్డి,ఏరోస్పేస్ విభాగాధిపతి లోవరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సిటీ డైరీ

సభ
విషయం: ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ పి.ఎం.భార్గవ సంతాప సభ
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రం, రాఘవయ్య పార్కు

ప్రారంభం
విషయం: సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో రెండురోజుల ఈశాన్య దక్షిణ రాష్ట్రాల రచయితల సభలు ప్రారంభం
సమయం: ఉదయం 11 గంటలకు
వేదిక: ఐఎమ్ఏ హాల్

నృత్యం
విషయం: కృష్ణాలీలల కూచిపూడి నృత్యం
సమయం: సాయంత్రం6.30గంటలకు
వేదిక: కోదండ రామాలయం , హెచ్‌బి కాలనీ

ఆవిష్కరణ
విషయం: విరసం ఆధ్వర్యంలో పుస్తకాల ఆవిష్కరణ
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: బుక్‌ఫెస్టివల్ సొసైటీ హాల్, సివిల్ కోర్టుల దగ్గర

ఉత్సవం
విషయం: సంభవ్ కళామందిర్ అర్వరి గ్రూప్ ఆధ్వర్యంలో కళా ఉత్సవం
సమయం: సాయంత్రం 6 గంటలకు
వేదిక: తుమ్మలపల్లి కళాక్షేత్రం

వైద్యశిబిరం
విషయం: వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం
సమయం: ఉదయం11.30 గంటలకు
వేదిక: కమ్యూనిటీ హాల్ , బుడమేరు మధ్యకట్ట

పంపిణీ
విషయం: వృద్ధులకు, దివ్యాంగులకు పెన్షన్ పంపిణీ
సమయం: సాయంత్రం4.30గంటలకు
వేదిక: వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం, కనకదుర్గానగర్, సింగ్‌నగర్

సమ్మేళనం
విషయం: పూర్వవిద్యార్థుల సమ్మేళనం
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: పాలిటెక్నిక్ కాలేజీ

సమ్మేళనం
విషయం: రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనం
సమయం: మధ్యాహ్నం 3 గంటలకు
వేదిక: శ్రీ కోదండ రామాలయం, కంకిపాడు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేబీఎన్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ పి.కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ వి.నారాయణరావు, ఇషా ఫౌండేషన్ ప్రతినిధులు

నదుల పరిరక్షణ అందరి బాధ్యత

కేబీఎన్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమూర్తి

వన్‌టౌన్: నదుల పరిరక్షణ సమాజంలోని అందరి బాధ్యత అని కేబీఎన్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణమూర్తి అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం, ఇషా ఫౌండేషన్‌సంయుక్త ఆధ్వర్యంలో నదుల పరిరక్షణ- విద్యార్థుల భాగస్వామ్యం అంశంపై రెండు రోజులుగా జరుగుతున్న అవగాహన సదస్సు శనివారం ముగిసింది.ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ ప్రకృతి, పర్యావరణాలపై మానవులు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. నదులను పరిరక్షించుకోవటానికి ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ యోగా గురువు జగ్గీవాసుదేవ్ నదుల పరిరక్షణపై ఉద్యమాన్ని చేపడుతున్నారన్నారు. దానిలో విద్యార్థులను భాగస్వామ్యం చేయటానికి సంకల్పించారన్నారు. అందులో అందరూ పాల్గొనాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ నదులను నిర్లక్ష్యం చేయటం, వాటిని ఆక్రమించుకోవటం వలన ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. అనంతరం జగ్గీవాసుదేవ్ కన్యాకుమారి నుంచి ఢిల్లీ వరకు చేపట్టనున్న పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇషా ఫౌండేషన్ ప్రతినిధులు పార్వతీ, పద్మజ, కళాశాల అకడమిక్ డైరెక్టర్ జే.పాండురంగారావు పాల్గొన్నారు.

చైనా ఉత్పత్తులను నిషేధిద్దాం

స్వదేశీ జాగరణ్ మంచ్ పిలుపు



వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధులు

గాంధీనగర్: రండి... చైనా ఉత్పత్తుల నిషేధం కోసం...మరో క్విట్ ఇండియా లాంటి ఉద్యమాన్ని చేపడదాం...అంటూ స్వదేశీ జాగరణ్ మంచ్ సంస్థ పిలుపునిస్తోంది. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ కో- ఆర్డినేటర్ కోట శ్రీకృష్ణ భగవాన్ మాట్లాడుతూ చైనా దేశం నుంచి వచ్చే ప్రతి వస్తువు నాసిరకమేనని తెలిపారు. ఇలాంటి నాసిరకం వస్తువుల వలన ప్రజలు నష్టపోవడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలకు ఊతమిస్తూ పాకిస్తాన్ దేశానికి ఆర్థిక సహాయం చేస్తున్న చైనా ఉత్పత్తుల బహిష్కరణకు, అవగాహన కల్పించటానికి ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకోవాలని కోరారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి రాష్ట్ర, దేశ వ్యాప్త ఉద్యమాలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంస్థ ప్రతినిధులు ఉప్పలపాటి రఘురామరాజు, శ్రీనివాసరావు, హరిబాబు పాల్గొన్నారు.



విరాళాలు ఇచ్చిన భక్తులకు అమ్మవారి చిత్రపటం బహుకరిస్తున్న ఆలయ సిబ్బంది

దుర్గగుడి అన్నదాన పథకానికి విరాళాలు

వన్‌టౌన్: దుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానం అన్నదాన పథకానికి పలువురు భక్తులు వేర్వేరుగా శనివారం ఆలయ సిబ్బందికి విరాళాలను అందజేశారు. నగరానికి చెందిన కోడూరు లక్ష్మి కుటుంబ సభ్యులు రూ.1,01,116లు, కుదుళ్ళ భాగ్యశ్రీ కుటుంబ సభ్యులు రూ.1,00,116 లను అన్నదాన పథకానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారికి అమ్మవారి దర్శనానికి తోడ్కొని వెళ్ళి పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులు వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, లడ్డూప్రసాదం బహుకరించారు.



వేదపండితుల ఆశీస్సులు తీసుకుంటూ నూతన వధూవరులు

నూతన వధూవరులతో ఆలయ ప్రాంగణం

శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం మంచి ముహూర్తం ఉండటంతో ఎక్కువ పెళ్ళిళ్లు జరిగాయి. శనివారం నూతన వధూవరులు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం నూతన వధూవరులతో కళకళలాడింది. దర్శనం అనంతరం ఆలయ సిబ్బంది వారికి ఆలయ ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీస్సులు, కుంకుమ ప్రసాదం, గాజులు, శక్తి కంకణములు అందజేశారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్.తిరుమలైకుమార్

క్రీడాస్ఫూర్తితో ఆడాలి

లబ్బీపేట స్పోర్ట్స్ : ప్రతిభ వుంటే ఎన్ని అడ్డంకులు వచ్చినా ఫలితాలు తప్పకుండా వస్తాయని పారా ఒలింపియన్ ఎస్.తిరుమలై కుమార్ అన్నారు. 12వ డీఆర్ఎం కమ్ వాలీ బాల్ టోర్నమెంట్ శనివారం క్వార్టర్ ఫైనల్స్ జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలన్నారు. క్వార్టర్ ఫైనల్స్‌లో ఎలక్ట్రికల్ (జీఎస్) జట్టు 25-15, 24-11 తేడాతో అకౌంట్స్ జట్టు పై, ఇంజనీరింగ్ జట్టు 25-16, 25-14 తో ఎలక్ట్రికల్ (టీఆర్ఎస్‌వో) పై, మెకానికల్ (పిఅండ్ డబ్ల్యూ) జట్టు 25-19, 25-18 తేడాతో ఆపరేటింగ్ జట్టుపై, డీఎల్ఎస్ జట్టు 25-16, 25-19 తేడాతో కమర్షియల్‌పై విజయం సాధించి సెమీ ఫైనల్స్‌కు చేరాయి. సోమవారం సెమీ ఫైనల్స్ జరగనున్నాయి.

ఘనంగా ఏఐవైఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం

విజయవాడ సెంట్రల్: అందరికీ ఉన్నత విద్య అందిననాడే రాజ్యాంగ లక్ష్యం నెరవేరినట్లని సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐవైఎఫ్) 81వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం హనమాన్‌పేటలోని దాసరి భవన్ వద్ద విద్యార్థి పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దోనేపూడి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మూసివేత, హాస్టళ్ల మూసివేత విద్యారంగాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకేనన్నారు. ఏఐఎస్ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి బి. ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను గాలికి వదిలేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి పి. చరణ్‌సాయి పాల్గొని ప్రసంగించారు.

● పచ్చని పరవశం



చోడవరం సమీపంలో కనిపించిన పల్లె సోయగాలను ఆంధ్రజ్యోతి కెమెరా క్లిక్‌మనిపించింది.



ప్రయాణాల సందడి

● కలిసి వచ్చిన వరుస సెలవులు ● ముహూర్తాలూ అధికమే ● బస్సులు, రైళ్లు కిటకిట

(ఆంధ్రజ్యోతి, విజయవాడ / గాంధీనగర్)

వరస సెలవులు.. శుభముహూర్తాలు.. అన్నీ కలిసి వచ్చాయి. బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో పెళ్లిళ్లకు వెళ్లే వారు ప్రయాణమయ్యారు. హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లో స్థిరపడిన వారంతా విజయవాడకు వస్తున్నారు. ఇక్కడున్న వారంతా దూర ప్రాంతాలకు పయనమయ్యారు. నగర రహదారులకు పెళ్లి కళ వచ్చేసింది. రెండో శనివారం, ఆదివారం సాధారణంగానే ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు. సోమవారం కృష్ణాష్టమి. ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం... ఇలా అనుకోని విధంగా నాలుగు రోజులు సెలవులు రావడం ఉద్యోగులకు కలిసి వచ్చింది. సాధారణంగా సంక్రాంతి సమయంలో బంధువుల నివాసాలకు, సొంత ఊర్లకు వెళుతుంటారు. ఈసారి ముహూర్తాలు ఎక్కువగా ఉండడంతో బంధు జనం అంతా సొంత ఊర్లకు కదిలారు. ఒక్క విజయవాడలోనే శని, ఆదివారాలలో రెండువందలకు పైగా వివాహాలు జరుగుతున్నట్లు అంచనా. దీంతో ఈ వివాహాలకు ఇటు నుంచి అటు, అటునుంచి ఇటు వచ్చి పోయే వారితో రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి. బస్సుస్టేషన్, రైల్వే స్టేషన్లు కిటకిటలాడాయి, రైళ్లల్లో, ఆర్టీసీ బస్సులలో, ప్రైవేట్ ట్రావెలింగ్ బస్సుల్లో ఎక్కడా ఒక్క సీటు కూడా ఖాళీలేదు. సొంతకార్లు, కిరాయి కార్లతో రహదారులు నిండిపోయాయి. టోల్‌గేట్ల వద్ద వాహనాల బారులు క్లియర్ కావడానికి గంటకు పైగా సమయం పట్టింది. హోటళ్ళు, కల్యాణమండపాలు కిటకిటలాడాయి. ఆలయాల్లోనూ రద్దీ పెరిగింది.





ప్రయాణికులతో రద్దీగా ఉన్న పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న యువజన సంక్షేమ శాఖ సిఈవో యుగంధర్, తరుణ్ కాకాని తదితరులు

సాహిత్యాసక్తి పెరగాలి

● యువ దినోత్సవంలో గోళ్ల నారాయణరావు

విజయవాడ కల్చరల్ : యువత చదువు, ఉద్యోగంతో పాటు కళలు, సాహిత్యం పట్ల ఆసక్తి పెంచుకోవాలని, తద్వారా సమాజంలో శాంతి వర్ధిల్లుతుందని ఆంధ్రా ఆర్ట్స్ అకాడమి ప్రధాన కార్యదర్శి గోళ్ళ నారాయణ అన్నారు. కానూరులోని పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యువదినోత్సవం కార్యక్రమం శనివారం రాష్ట్ర ప్రభుత్వ యువజన సంక్షేమ శాఖ, జిజ్ఞాస సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో యువతను ఉద్దేశించి నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచన, విజ్ఞానం కలిగించే మన సంప్రదాయ కళలవైపు మొగ్గు చూపించాలన్నారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ సిఈఓ యుగంధర్ మాట్లాడుతూ, యువత సహనం పెంపొందించుకోవాలన్నారు. దీనికి శ్రద్ధ, క్రమశిక్షణ అవసరమన్నారు.

ప్రొఫెసర్ రామచంద్రరావు మాట్లాడుతూ రాయలకాలంలో వ్యక్తి ఉన్నతమార్గంలో పయనించేందుకు 24 మార్గాలను అప్పట్లో పండితులు సూచించారని అందులో 12 అంశాలు సంపాదన కోసం, మరో ఆరు అంశాలు సంపాదన మార్గాలను తెలియజేసేవిగా, మరో ఆరు కళలను ప్రోత్సహించే విధంగా ఉండేవని అన్నారు. అమరావతి ఎంగ్ ఇండియన్ సంస్థ చైర్మన్ తరుణ్‌కాకాని, సామాజిక వేత్త ఎం.దీప్తి, యువజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ రామకృష్ణ తదితరులు కార్యక్రమంలో మాట్లాడారు.

నగరంలో హ్యాపీ సండే నేడు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగరంలోని బీఆర్టీఎస్ రోడ్డు వద్ద గల శారదా కళాశాల వద్ద ఆదివారం నగర పాలక సంస్థ అధికారుల ఆధ్వర్యంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. యువతను ఉర్రూతలూగించే విధంగా ఆటలు, పాటలు, నృత్యాలతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేస్తున్నారు. ఉదయం ఆరు గంటల నుంచి ప్రారంభమయ్యే హ్యాపీసండే కార్యక్రమాలకు నగర ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరవ్వాలని కార్పొరేషన్ అధికారులు కోరుతున్నారు.

శాస్త్ర సాంకేతికంగా విద్యార్థులు అభివృద్ధి చెందాలి

హనుమాన్‌జంక్షన్: శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన దేశం అగ్రగామిగా ఉండాలంటే విద్యార్థిదశ నుంచే విద్యార్థులు ఆ రంగాల పట్ల ఎంతో పరిజ్ఞానం కలిగి ఉండాలని, చైతన్య టెక్నోస్కూల్ ప్రిన్సిపాల్ కె.వి రమేష్ అన్నారు. ఇటీవల నాసా నిర్వహించిన టాలెంట్ పోటీల్లో చైతన్య టెక్నోస్కూల్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థులకు నాసా సంస నుంచి వచ్చిన సర్టిఫికెట్లను శనివారం నాడు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ప్రతిభా పాటవాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ కిరణ్‌కుమార్, నాసా ఇన్‌చార్జి వివేక్, ఏవో రమణ తదితరులు పాల్గొన్నారు.

భారమైన చెరకు సాగు..!

● గణనీయంగా పెరిగిన వ్యయం
● గిట్టుబాటు ధర రాక రైతు విలవిల



(హనుమాన్‌జంక్షన్ రూరల్)

నానాటికి చెరకుసాగు భారమవుతోంది. ఎన్నో ఆశలతో సాగు చేస్తున్న రైతన్నకు నిరాశే మిగులుతోంది. సాగు వ్యయం గణనీయంగా పెరిగినా అందుకు తగ్గట్లు ధరలు లేకపోవడంతో రైతులు విలవిల్లాడుతున్నారు. బాపులపాడు మండలంలో అధికశాతం మెట్ట ప్రాంతంలో చెరకు సాగవుతోంది. ఇప్పటి వరకు వ్యవసాయశాఖ లెక్కల ప్రకారం 500 ఎకరాలు మొక్కతోట కాగా 2,800 ఎకరాలు చెరకుతోట సాగవుతున్నట్లు అంచనాలు ఉన్నాయి. కాగా రైతులకు సాగు వ్యయం నానాటికి పెరుగుతోంది. ఎకరాకు సగటున 30 టన్నుల చెరకు ఉత్పత్తి అవుతుండగా టన్నుకు రూ.2,800 మాత్రమే కర్మాగారం అందించడంతో ఎకరా చెరకు 30టన్నులు ఉత్పత్తిచేస్తే రూ.84 వేలు రైతుకి అందుతుండగా, సగటున ఎకరాకు 30 టన్నులు చెరకు ఉత్పత్తి చేయటానికి కాను, రూ. 1.25లక్షలు వ్యయం అవుతోంది.

దీంతో రైతులు ఎకరాకు రూ.40వేలకుపైగా నష్టాలను చవిచూస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస గిట్టుబాటుధర లేకపోవడంతో తీవ్రంగా నష్ట పోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు.

పెరిగిన సాగు వ్యయం

ఎకరం చెరకు సాగుకు దుక్కికి రూ.5వేలు బోదెలు రూ.6వేల నుంచి రూ.7వేలు, చెరకు విత్తనం నాలుగు టన్నులు రూ.10వేల నుంచి రూ.12వేలు, మొక్కనాటేందుకు సగటున రూ.35 వేలు , జనకట్టుడు, ఎరువులు, పురుగుమందులు, కలుపు నివారణ, ఫెస్టిసైడ్, నరుకుడు, తోలకంతో కలిపి ఎకరాకు సగటున రూ.లక్షా 25వేల వరకు ఖర్చవుతోందని రైతులు వివరించారు.

టన్ను చెరుకు రూ.2,800

- కేన్‌మేనేజర్ వెంకట్రావు

చెరకు టన్నుకు రూ.2,800 చొప్పున రైతులకు అందిస్తున్నామని డెల్టాషుగర్స్ కేన్‌మేనేజర్ వెంకట్రావు తెలిపారు. టన్ను చెరకుకు రూ.2, 600 ప్రభుత్వ మద్దతు ధర కాగా మరో రూ.200 లు కర్మాగారం అదనంగా రైతులకు అందిస్తోందని, రైతు శ్రేయస్సే లక్ష్యంగా తమ సంస్థ పని చేస్తుందని ఆయన తెలిపారు.

మానవతా సేవలను విస్తృతం చేయాలి

హనుమాన్‌జంక్షన్: మానవతా స్వచ్ఛంద సంస్థ సేవలను మరింత విస్తృతం చేయాలని వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్. రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం బొమ్ములూరు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మానవతా సంస్థ బ్యానర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మానవతా సంస్థ కృష్ణా - పశ్చిమగోదావరి జిల్లాల్లో నిర్వహిస్తున్న ప్రజాహిత కార్యక్రమాలు బాగున్నాయని ప్రజల నుంచి ప్రశంసలు వస్తున్నాయని, వీటిని మరింత విస్తృతపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ జంక్షన్‌శాఖ ఛైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు, పొట్లూరి వెంకటశేషాచలం, నారగాని కొండలరావు, వడ్డీ రాజేశ్వరరావు, నరహరశెట్టి బాబూరావు, కొట్నాని రామచంద్రరావు, వేగిరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్టు

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం బొమ్ములూరు లో కోడిపందాలు ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను హనుమాన్‌జంక్షన్ ఎస్సై తులసీధర్ అదుపులోకి తీసుకున్నారు. శనివారం గ్రామంలో కోడిపందాలు జరుగుతున్నాయని సమాచారం అందటంతో సిబ్బందితో దాడిచేశారు. ఈ దాడిలో రూ.11,100 నగదుతో పాటు ఒక కోడిపుంజును స్వాధీనం చేసుకున్నారు.



ఫ్లైవోవర్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్‌అండ్‌బీ అధికారులు

ఫ్లైవోవర్ నిర్మాణం అంచనాలు సిద్ధం

ఉంగుటూరు: తేలప్రోలు-ఆగిరిపల్లి ఆర్‌అండ్‌బీ రహదారిపై ఫ్లైవోవర్ పనులకు సన్నాహాలు మొదలయ్యాయి. శనివారం ఆర్ అండ్‌బీ చీఫ్ ఇంజినీరు సుబ్బారావు నేతృత్వంలో అధికారుల బృందం తేలప్రోలులో ఫ్లైవోవర్ అంచనాలను సిద్ధం చేసేందుకు రోడ్డు మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రైల్వే, ఆర్‌అండ్‌బీ సంయుక్త ఆధ్వర్యంలో ఫ్లైవోవర్ నిర్మాణం పనులకు అంచనాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ రహదారిలో రద్దీ ఎక్కువ ఉండటంతో త్వరితగతిన పనులు ప్రారంభించేందుకు రైల్వే అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ శేషుకుమార్, ఏఈ శివశంకర్ పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి

పెద్ద అవుటపల్లి(ఉంగుటూరు): పేదలు, వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరు సేవా భావం అలవర్చుకోవాలని కళాశాల డైరెక్టర్ రాజశేఖరావు అన్నారు. తేలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో పెద్ద అవుటపల్లి తంబి ఆశ్రమంలో శనివారం దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థులు తమ స్నేహితుల నుంచి పాత బట్టలను సేకరించి వృద్ధులకు, నిరుపేదలకు పంపిణీ చేశారు.పేదల పట్ల సేవా గుణం కలిగి ఉండటాన్ని కళాశాల డైరెక్టర్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ జివికె ఎస్‌వి ప్రసాద్‌లు అభినందించారు.



సీఎం సహాయనిధి అందజేస్తున్న పడమట సురేష్

సీఎం సహాయనిధి అందజేత

గన్నవరం : పేదలు వైద్యానికి దూరం కాకూడదనే ప్రతి ఒక్కరికి సీఎం సహాయనిధిని మంజూరు చేయటం జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో కేసరపల్లికి చెందిన కోలవెన్ను ఆంజనేయులుకు మంజూరైన సీఎం సహాయనిధి రూ.40వేలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అనారోగ్యంతో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికి ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. మండలంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల వారికి సీఎం సహాయనిధిని అందించటం జరుగుతుందన్నారు. కార్య క్రమంలో సీడీసీ ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ గొన్నూరు సీమయ్య, చింతల వెంకటేశ్వరరావు, అన్నే శీను తదితరులు పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

గన్నవరం : టీటీడి ఆధ్వర్యంలో ఈ నెల 14న కృష్ణాష్టమి సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నట్లు టీటీడీ హిందూ ధార్మిక మండలి అధ్యక్షుడు మండవ వెంకట ప్రభాకరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో ఉదయం గోపూజతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. కృష్ణ భగవాన్‌కి పంచామృత అభిషేకం, విశేషపూజలు నిర్వహిస్తామని, జిల్లాలో 16 ప్రదేశాల్లో ఈ పూజా కార్యక్రమాలు టీటీడి ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలిపారు. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బెల్టు, మొబైల్ మద్యం షాపులు నిర్వహిస్తే చర్యలు



ర్యాలీ చేస్తున్న ఎక్సైజ్ సీఐ పాండు రంగారావు

ముస్తాబాద(గన్నవరం) : బెల్టు, మొబైల్ మద్యం షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ జి.పాండురంగారావు హెచ్చరించారు. మండల పరిధిలోని ముస్తాబాద మర్రిచెట్టు సెంటర్ నుంచి శనివారం బెల్టు తీద్దాం-ప్రగతి సాధిద్దాం నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలో మొబైల్ మద్యం అమ్మకాలు సాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇప్పటికే నిఘా ఏర్పాటు చేశామన్నారు. దొరికితే రూ.లక్ష జరిమానాతో పాటు ఆరు నెలలు జైలు శిక్ష ఉంటుందన్నారు. దీంతో పాటు మద్యం సీసాలు ఇచ్చిన షాపును సీజ్ చేయటం జరుగుతుందని చెప్పారు. ఎవరైనా మద్యం అమ్మితే తమకు సమాచారం అందించవచ్చని, ఇచ్చిన వారి పేర్లు బయటకు చెప్పమని తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో బెల్టు లేకుండా చేశామన్నారు. గ్రామస్తుల సహకారంతో మొబైల్ బెల్టు కూడా త్వరలోనే లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అలాగే పురుషోత్తపట్నం సెంటర్‌లో కూడా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై సత్యవాణి, సిబ్బంది పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

కేసరపల్లి(గన్నవరం) : మండల పరిధిలోని కేసరపల్లి ఏలూరు కాలువ సమీపంలోని కోదండ రామాలయంలో శనివారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు, మండవ ప్రభాకరరావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనగుడి కార్యక్రమంలో భాగంగా నగర సంకీర్తన జరిపారు. ఆలయాలను శుద్ధి చేయటమే హిందూధర్మ ప్రచార పరిషత్ లక్ష్యమన్నారు. ఈ కార్య క్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు రాజుల పాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గండికోట శంకర్, సోమయ్య, రంగారావు, కొండేటి భక్తవత్సలరావు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

గన్నవరం : స్థానిక వీఎస్ సెయింట్ జాన్స్ ఎన్‌సీసీ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోరుతూ శనివారం ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ బ్రదర్ బాలశౌరి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు.ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించటం అభినందనీయమని పేర్కొన్నారు.


పర్యావరణ ర్యాలీలో విద్యార్థులు

పల్లెలకూ పాకిన గంజాయి

●పోలవరం కాల్వ కట్టపై దమ్మర దమ్..
●విజయవాడ నుంచి వస్తున్న గంజాయి
●నిఘా పెట్టాలంటున్న స్థానికులు

విజయవాడ రూరల్ : గంజాయి అలవాటు గ్రామీణ ప్రాంతలకు పాకింది. విజయవాడ నగరానికి సమీపంలోని గ్రామాలను గంజాయి వ్యాపారులు టార్గెట్ చేసుకుంటున్నారు. తమకు తెలిసిన ఒకరిద్దరి ద్వారా గ్రామాల్లోని యువతను గంజాయి మత్తులో జోగేలా చేస్తున్నారు. రూరల్ మండలం నున్నలో ఇటీవల గంజాయి వినియోగం విపరీతంగా పెరిగింది. 15 ఏళ్ల వయస్సు నుంచి 20 ఏళ్ల వరకు వయస్సున్న యువతను వ్యాపారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. నున్నలోని పోలవరం కుడి ప్రధాన కాల్వ కట్టపై ప్రతి రోజూ సాయంత్రం గంజాయి అమ్మకాలు సాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పదుల సంఖ్యలో కుర్రకారు కాల్వ కట్టపై గంజాయి పీల్చుతూ మత్తులో జోగుతున్నారని ఈ ప్రాంత రైతులు తెలిపారు. కాల్వ కట్ట పొడవునా నలుగురైదుగురు గ్రూపులుగా ఉండి గంజాయి తాగుతున్నారు. ఇటీవలే నున్న రూరల్ పోలీసులు గంజాయి మత్తులో ఘర్షణకు దిగిన యువతపై కేసు నమోదు చేశారు. అయినప్పటికీ ఎక్కడా గంజాయి అమ్మకాలు ఆగటంలేదు. విజయవాడ నుంచి గంజాయి విక్రేతలు నున్న వచ్చి గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. పోలవరం కాల్వ కట్టపై నిఘా ఏర్పాటు చేసి గంజాయి మత్తు నుంచి యువతను కాపాడాలని కోరుతున్నారు.

విద్యాభివృద్ధికి దోహదపడాలి

ఎంపీపీ దేవినేని రాజా

ఈడుపుగల్లు (కంకిపాడు): విద్యాభివృద్ధికి మంచినేని చారిటబుల్ ట్రస్టు చేస్తున్న కృషి అభినందనీయమని ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. ఈడుపుగల్లు పీబీపీఆర్ జూనియర్ కళాశాలలో మంచినేని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం నోట్ పుస్తకాలు, మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదన్నారు.

పేద విద్యార్థులకు విద్యనందించేందుకు మంచినేని పరమేష్ వివేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ట్రస్టు చైర్మన్ మంచినేని పరమేష్, సర్పంచ్ షేక్ మాబు సుభాని, ఎంపీటీసీ సభ్యురాలు అనుమోలు ఝాన్సీలక్ష్మి, టీడీపీ నాయకులు పుట్టగుంట రవి, షకార్, అనుమోలు నవీన్, ప్రిన్సిపాల్ రామాంజనేయులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

గన్నవరం: విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఎఐ ఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు సాగిస్తుందని జిల్లా అధ్యక్షుడు ఉన్నం అనిల్ కుమార్ అన్నారు. శనివారం సంఘం 81వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక వెంకటేశ్వర కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. అనీల్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం ఉవ్వెత్తున జరుగుతున్న తరుణంలో ఉద్యమం పొత్తిళ్లలో ఉక్కు పిడికిలి బిగించి స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని సంఘం ఆవిర్భావించిందన్నారు. నాటి నుంచి నేటి వరకూ అలుపెరగని సమస్యలపై పోరాటం చేస్తూ విద్యార్థుల పక్షాన నిలబడి పరిష్కారానికి కృషి చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అల్లా మార్గం అనుసరణీయం

పీఠాధిపతి ముఫ్తీ అబ్దుల్ వహాబ్

కేసరపల్లి(గన్నవరం) : అల్లా చూపిన మార్గంలో నడిచిన వారికి సకల సౌభాగ్యాలు చేకూరు తాయని పీఠాధిపతి ముఫ్తీ అబ్దుల్ వహాబ్ అన్నారు. కేసరపల్లి శివారు దుర్గాపురం ఈద్గా జామ మసీద్‌లో మౌలానా హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా నుంచి హాజీ యాత్రకు వెళ్లే 230 మందికి విందు శనివారం ఇచ్చారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ప్రసంగిస్తూ ఇస్లాం మతాన్ని ఆవలంభించే వారికి ఆధ్యాత్మిక, సామాజిక వ్యక్తిగత, న్యాయ ధర్మ, శిక్ష వంటి అంశాలన్నింటికి పరమ పవిత్రమైన ఖురాన్ గ్రంథమే ఆధారమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన సౌదీ అరేబియా మక్కాలో నెలకొని ఉన్న పరమ పవిత్ర దైవ గృహం కాబా క్షేత్రాన్ని దర్శించటంతో పునీతులు అవుతారన్నారు. ప్రతి ముస్లిం జీవితంలో ఒక్కసారైన హాజీ యాత్ర చేయటం వలన ఆ కుటుంబానికి మేలు చేకూరుతుందన్నారు.

రంజాన్, బక్రీద్ శుభ సందర్భాల సమయంలోనే హాజీ యాత్ర చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి హబీబుల్లా, యూత్ వెల్ఫేర్ రాష్ట్ర నాయకులు ఫారుక్ షబ్లీ ఎం యూసఫ్, ఎండిఎస్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయేల్, షరపుద్దీన్ అహ్మద్, అబ్దుల్ రహీం, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎస్‌కె ఎంఎంఎ అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.


ఆన్‌లైన్ సర్వేను పరిశీలిస్తున్న డీఎల్పీవో చంద్రశేఖర్

ప్రతి ఇంటిని ఆన్‌లైన్ సర్వే చేయాలి

కంకిపాడు: ప్రతి ఇంటిని ఆన్‌లైన్ సర్వే చేయాలని విజయవాడ డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కంకిపాడులో ఆన్‌లైన్‌లో ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం దళిత వాడలో పర్యటించారు. అక్కడ చేపడుతున్న పారిశుధ్య పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడా మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. ఇన్‌చార్జి కార్యదర్శి ఐ.సు ధాకర్, గుమస్తాలు కూర్మారావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.


బీమా సొమ్ము అందజేస్తున్న రాణి

బీమా సొమ్ము అందజేత

దావాజీగూడెం(గన్నవరం) : మండల పరిధిలోని దావాజీగూడెం పామర్తి నగర్‌కు చెందిన కూనపురెడ్డి సత్యన్నారాయణ మృతి చెందగా చంద్రన్న బీమా నుంచి రూ.5వేలు శనివారం మండల సమైక్య ప్రధాన కార్యదర్శి గొంది రాణి అందజేశారు. చంద్రన్న బీమా చేయించుకోవటం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. సహజ మరణం పొందినా, ప్రమాదంలో గాయపడినా, మృతి చెందిన బీమా వర్తిస్తుందన్నారు. ఇంకా చేయించుకోవాల్సిన వారు డ్వాక్రా సంఘాల వారిని కలిసి రూ.15 చెల్లించాలని తెలిపారు. బీమా మిత్ర తులసి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

హ్యాపీ సండే భారం భరించలేం

విజయవాడ రూరల్ : పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారాన్ని మోపే హ్యాపీ సండే కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తా శ్రీనివాసరావు డిమాండు చేశారు. ప్రతి వారం హ్యాపీ సండే నిర్వహించటం వల్ల వేలాది సెలవు దినాన్ని కోల్పోవటమే కాకుండా తమపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు నివేదించినా ఏమాత్రం పట్టించుకోవటంలేదని తెలిపారు. విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సంఘం జిల్లా సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో హ్యాపీ సండే నిర్వహణ, కార్యదర్శులపై అదనపు భారం తదితర వాటిపై చర్చించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ హ్యాపీ సండే కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులపై రెవెన్యూ, మండల పరిషత్ అధికారుల పెత్తనం పెరిగిపోయిందన్నారు. ఈ సమా వేశంలో సంఘం గౌరవాధ్యక్షుడు డీవై దాసు, రాష్ట్ర నాయకుడు రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, విజయవాడ డివిజన్ అధ్యక్షుడు జీబీ శ్రీనివాసరావు, కోశాధికారి కోటేశ్వరరావు, నాయకులు మస్తాన్‌రావు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవాలి

గుణదల: భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను చిన్న నాటి నుంచే ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రో-వైస్ ఛైర్మన్ పరిమి నరేంద్రబాబు తెలిపారు. కృష్ణాష్టమి వేడుకను ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రో-వైస్ ఛైర్మన్ పరిమి నరేంద్రబాబు మాట్లాడుతూ చిన్నారులు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవడంతోపాటు పండుగల విశిష్టతల గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఎస్.బి.రావు, ప్రిన్సిపాల్ జి.మాలా తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్‌లో

గన్నవరం : స్థానిక రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్‌లో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులు గోపికల వేషాలు, విద్యార్థులు కృష్ణుని వేషధారణాలతో అలరించారు. సంప్రదాయ బద్ధంగా దుస్తులు ధరించారు. ఉట్టి కొట్టి కార్యక్రమంలో ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం వేడుకలతో శోభాయామానంగా మారింది. కృష్ణాష్టమి విశిష్టతను ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో ఏవో వి.పద్మజ, ఎన్.వంశీధర్, కె.రామచంద్రరావు పాల్గొన్నారు. నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో వేడుక నిర్వహించారు.

నున్న రవీంద్ర భారతిలో..

నున్న (విజయవాడ రూరల్): విజయవాడ రూరల్ మండలం నున్న రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో ఈ వేడుకలలో పాల్గొని అలరించారు.


ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నృత్య ప్రదర్శనలు


నున్న రవీంద్రభారతి విద్యార్థులు..


బహుమతులు అందజేస్తున్న డాక్టర్ రాజేశ్వరీ

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

గన్నవరం : చదువులో రాణించే విద్యార్థులకు ప్రోత్సహకాలు వెతుక్కుంటూ వస్తాయని వికెఆర్ కళాశాల అడ్మినిస్ట్రేటీవ్ డైరెక్టర్ డాక్టర్ కొడాలి రాజేశ్వరీ అన్నారు. శనివారం స్థానిక కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు-నాయకత్వ లక్షణాలపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో రాజేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో నాయకత్వ లక్షణాలు ఉంటాయన్నారు. వారి స్వభావం, ప్రత్యేక లక్షణాల ఆధారంగా బయట పడతాయని చెప్పారు. అనంతరం పలువురు విద్యార్థులకు మెరిట్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విజయభాస్కర్ పాల్గొన్నారు.

రేపు, ఎల్లుండి నాడి శోధనపై ఉచిత శిక్షణ

కానూరు (పెనమలూరు రూరల్): అశోక్ నగర్‌లోని ఇండియన్ ఓంలో ఈ నెల 14, 15 తేదీల్లో ఆరోగ్య జీవితానికి నాడి శోధన అనే అంశంపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఇండియన్ ఓం వ్యవస్థాపకుడు మాకాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ శిక్షణకు ఆల్టర్నేటివ్ మెడిసిన్‌లో డిప్లొమా, డిగ్రీ, యోగా నిపుణులు, ఫిజియో థెరపిస్టులు, వైద్య రంగంలో పనిచేస్తున్న వైద్యులు అర్హులని తెలిపారు.


పరీక్షలు చేస్తున్న వైద్యులు

200 మందికి వైద్య పరీక్షలు

కానూరు (పెనమలూరు రూరల్): ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కానూరులో శనివారం 200 మందికి ఉచితంగా వైద్య పరీ క్షలు నిర్వహించారు. బీపీ, షుగరు, రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు దోనేపూడి రవికిరణ్, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


నాగన్నగూడెంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

నాగన్నగూడెంలో 150 మందికి..

ఉయ్యూరు: నగర పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డు నాగన్నగూడెంలో శనివారం యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు, అచ్యుతా డయాబెటిక్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 150 మందికి వైద్య పరీ క్షలు చేసి మందులు అందజేశారు. షుగరువ్యాధి, ఆహారపు అలవాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. డెంగ్యూ లక్షణాలు, ఈ వ్యాధి వ్యాప్తికి కారణాలు తెలియచేసి నివారణకు గ్రామంలో హోమియో మందులు పంపిణీ చేశారు. డాక్టర్ కమల్ రాజేష్ వైద్యసేవలందించారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

వైభవంగా గంగానమ్మ విగ్రహ ప్రతిష్ఠ

గండిగుంట (ఉయ్యూరు): గండిగుంట బైపాస్ సమీపంలో నూతనంగా నిర్మించిన గంగానమ్మ ఆలయంలో శనివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి విశేష పూజలు, హోమం భక్తిశ్రద్ధలతో జరిపారు. ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ పాల్గొని గంగానమ్మకు పూజలు చేశారు. రాష్ట్రంలో పాడిపంటలతో సుభిక్షం, సస్యశ్యామలంగా ఉండాలని అమ్మ వారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

ఉచిత షుగర్ పరీక్ష శిబిరం నేడు

ఈడుపుగల్లు (కంకిపాడు): ఈడుపుగల్లులో ఆదివారం ఉదయం 9 గంటలకు ఉచిత షుగర్ పరీక్ష శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ షేక్ మాబు సుభాని చెప్పారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలి కోరారు.


గొడవర్రులో మొక్కల పంపిణీ రేపు

గొడవర్రు (కంకిపాడు): మండలంలోని గొడవర్రు పశు సంవర్థక శాఖ కార్యాలయంలో సోమవారం ఉదయం 8.30 గంటలకు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పశు వైద్యాధికారి మాధవరావు చెప్పారు.



ఉన్నా లేనట్టే!

• నామమాత్రంగా సర్పంచ్‌లు • చక్రం తిప్పుతున్న ఉప సర్పంచ్‌లు
• ఏడాదిలో ముగియనున్న పంచాయతీల పాలన





పెనమలూరు: గ్రామ పంచాయతీల పాలన మరో ఏడాదిలో ముగియనున్నది. గడిచిన నాలుగేళ్లలో సర్పంచ్‌లు నామమాత్రం కాగా ఉప సర్పంచ్‌లు పెత్తనం చెలాయిస్తూ రిమోట్ పాలన సాగించారంటూ ప్రజలు నుంచి విమర్శలు వస్తున్నాయి. రిజర్వేషన్‌లో భాగంగా మండలంలోని పది గ్రామాలు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించడంతో ఆయా వర్గాల మహిళలు, పురుషులు సర్పంచ్‌లయ్యారు. ఉప సర్పంచ్‌లు వివిధ వర్గాల వారు కావడంతో పంచాయతీ పాలనపై పట్టు సాధించగలిగారు. అభివృద్ధి విషయానికి వస్తే రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడటంతో పాటు, సమర్థవంతమైన ఎమ్మెల్యే ఈ మండల వాసి కావడంతో అసరమైన ప్రభుత్వ నిధులు తీసుకొచ్చారు. మేజర్ పంచాయతీలైన రెండు గ్రామాల్లో అవినీతి అక్రమాలకు అదుపు లేకుండా పోయింది. మరోసారి అవకాశం వస్తుందో? లేదోనని అడ్డగోలుగా అక్రమ కట్టడాలకు ప్లాన్లు మంజూరు చేయడం, కామన్ సైట్లు గుట్టుచప్పుడు కాకుండా విక్రయించి జేబులు నింపుకున్నారు. ఒక నాయకుడు పంచాయతీలను తన గుప్పెట్లో పెట్టుకొని రూ.కోట్లు గడించాడని విమర్శలు వస్తున్నాయి. పంచాయతీల అధికారాలకు సీఆర్డీఏ చెక్‌పెట్టడంతో ఇప్పటి వరకు దోచుకున్న వారి చేతులు కట్టిసినంత పని అయింది. దీంతో వేరే మార్గాన్ని వెతుక్కొని బినామీ పేర్లతో కాంట్రాక్ట్ పనులు చేస్తున్నారు. కొన్ని పంచాయతీల్లో ఆవగింజంత అభివృద్ధి చేసి గుమ్మడి కాయంత ప్రచారం చేపట్టారు. ఈ ఏడాది స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్ని గ్రామాల్లో పాదయాత్ర చేయడంతో మింగుడుపడని కొంతమంది పెత్తందారులు కనీసం ఆయనకు సహకరించకపోవడం విశేషం. ఈ నాలుగేళ్లలో జరిగిన సభలు, సమావేశాల్లో సర్పంచ్‌లను వేదికపై ఉత్సవ విగ్రహాల్లా కూర్చోబెట్టి, ఉప సర్పంచ్‌లు, ఏ పదవి లేని పెత్తందారులు నడిపించారు. ఒక పంచాయతీలో అయితే సర్పంచ్‌కు మౌనం తప్ప నోటి మాట ఉండదు. ఆ గ్రామ అధికారి సైతం ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన్ని కలవాలని, ఆయన ఒక స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ (గ్రామ దత్తతదారుడు) అంటూ చెప్పడంతో ఆ గ్రామస్థులు నాలుగేళ్లు ఇబ్బందులు పడ్డారు. ఒక మేజర్ పంచాయతీలో ఉప సర్పంచ్ పెత్తనానికి అడ్డుకట్ట వేసి అధికార పార్టీ గూటికి చేరి పాలన సాగిస్తున్న సర్పంచ్ అవినీతి, అక్రమాలపై చెక్ పవర్ కూడా రద్దయింది. కాగా ఈసారి విజయవాడ మున్సిపాలిటీలో మండలంలోని కొన్ని గ్రామాలను విలీనం చేస్తే పంచాయతీ పాలనకు స్వస్తి పలకక తప్పదు. ఇప్పటికైనా ఉప సర్పంచ్‌లు రిమోట్ పాలనకు స్వస్తి పలికి సర్పంచ్‌లకు అధికారాలు ఇచ్చి ప్రజలు మన్ననలు పొందాలని కోరుతున్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి పథకాలు

ఉయ్యూరు: పశుపోషకుల సమగ్రాభివృద్ధి, సంక్షేమం, పాడి పరిశ్రమ, పశు సంపద అభివృద్ధికి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుంది. పాడి పరిశ్రమ సమృద్ధికి క్షీరసాగర్, సుఫలం, లేగదూడల పెంపకానికి సునందిని, కోళ్ల పరిశ్రమలో భాగంగా మన కోడి పథకాలు అమలులో ఉన్నాయి. రైతులు, పశుపోషకుల ప్రో త్సాహానికి ఈ పథకంలో పాడి పశువులను కొనేందుకు ఆర్థిక సాయం చేస్తుంది. పాల దిగుబడి పెరిగేందుకు బలవర్థకమైన దాణా, పశుగ్రాసం పెంచేందుకు పొలం లేని వారికి కౌలు నిమి త్తం ఆర్థిక సాయం అందించి ఊరూర పశుగ్రాస క్షేత్రాలు, పశువుల ఆరోగ్యం కోసం మందులు అందజేస్తుంది.



క్షీరసాగర పథకం

ఈ పథకంలో రైతు కుటుంబానికి రెండు పాడి పశువులు లభిస్తాయి. ఏడాది కాలం పాటు పశువులకు బీమా రక్షణ, ఆరు నెలల పాటు రోజుకు రెండు కిలోల సమీకృత దాణా, పశువు, దూడకు ఆరోగ్య సంరక్షణ మందులు ఇస్తారు. ఒక పాడి పశువుకు యూనిట్ ఖరీదు రూ.9 వేలుకాగా అందులో ప్రభుత్వం రూ.6,900 సబ్సిడీ ఇస్తుంది. మిగిలినది రైతు భరించాల్సి ఉంటుంది.

సునందిని పథకం

పాడి పశువులుకు సరైన పోషణ చేయడం ద్వారా అధిక పాల దిగుబడినిచ్చేవిగా తయారు చేయాలన్నది ఈ పథకం లక్ష్యం. ఈ పథకంలో నాలుగు నుంచి ఆరు నెలల వయస్సు కలిగిన పెయ్యి దూడలను ఎంపిక చేసి 75 శాతం రాయితీపై బీమా, దాణా, వంద శాతం రాయితీపై ఆరోగ్య సంరక్షణ మందులు సరఫరా చేస్తారు. నమోదు చేసుకున్న దూడలకు 30 నెలల వయస్సు వచ్చే వరకు బీమా వర్తిస్తుంది.

మన కోడి

గ్రామీణ ప్రాంతాల్లో పెరటి దొడ్లలో పెంచుకునేందుకు ఈ పథకం కింద వనరాజ జాతి కోడి పిల్లలు అందజేశారు. ఎంపిక చేసిన వారికి నాలుగు వారాల వయస్సు కలిగిన 45 కోడిపిల్లలను రెండు విడతల్లో ఇస్తారు. వీటికి మేత, నీటి తొట్టెలు అందజేస్తారు. ఈ పథకం యూనిట్ ఖరీదు రూ.4560 కాగా ఇందులో రూ.3,750 ప్రభుత్వం సబ్సిడీ, మిగిలినది లబ్ధిదారుని వాటాగా ఉంటుంది.

పశుగ్రాసం పెంచేందుకు

పశుగ్రాసం పెంచేందుకు ఎన్ఆర్ఈజీఎస్, స్వయం సహాయక సంఘాలు, ఉపాధి హామీ రైతులకు ఖర్చుల కింద రూ.15,117 కౌలు కింద ఎకరాకు రూ.24,000 ఇస్తారు. బహు వార్షిక కౌలు మూడు సంవత్సరాలకు రూ.77,204 చెల్లిస్తారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి..



రాష్ట్రంలో రైతులు, పశుపోషకులకు నెలసరి ఆదాయం సమకూర్చుకునేందుకు, పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తుంది. గ్రామాల్లో పశువుల సంఖ్య, పాల దిగుబడి పెం చేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. మరిన్ని వివరాలకు గ్రామాల్లోని పశువైద్యాధికారిని సంప్రదించవచ్చు.

షణ్ముఖరావు
అసిస్టెంట్ డైరెక్టర్, పశు సంవర్థక శాఖ

హ్యాపీ సండే భారం భరించలేం

గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం

విజయవాడ రూరల్: పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారాన్ని మోపే హ్యాపీ సండే కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రతి వారం హ్యాపీ సండే నిర్వహించటం వల్ల వేలాది సెలవు దినాన్ని కోల్పోవటమే కాకుండా తమపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు నివేదించినా ఏమాత్రం పట్టించుకోవటం లేదని తెలిపారు. విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సంఘం జిల్లా సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో హ్యాపీ సండే నిర్వహణ, కార్యదర్శులపై అదనపు భారం తదితర వాటిపై చర్చించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ హ్యాపీ సండే కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులపై రెవెన్యూ, మండల పరిషత్ అధికారుల పెత్తనం పెరిగిపోయిందన్నారు.

ఈ సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షుడు డీవై దాసు, రాష్ట్ర నాయకుడు రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, విజయవాడ డివిజన్ అధ్యక్షుడు జీబీ శ్రీనివాసరావు, కోశాధికారి కోటేశ్వరరావు, నాయకులు మస్తాన్‌రావు పాల్గొన్నారు.



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 37, వంకాయలు 25/20, బెండకాయలు 17, మిర్చి 30, కాకరకాయలు 15, బీరకాయలు 14, క్యాబేజి 18, క్యారెట్ 57, దొండకాయలు 14, బంగాళదుంపలు 13, ఉల్లిపాయలు 31, గోరుచిక్కుడు 22, దోసకాయలు 14, సొర కాయ 7/6, పొట్లకాయ 10/8, అరటికాయ 8/7, చామదుంపలు 26, ములగకాయ ఒకటి 6/5, కంద 24, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 29, కీరదోస 19, బీన్స్ 61, క్యాప్సికమ్ 48, చిలగడ దుంప 24, కొత్తిమీర కట్ట 10/5, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 22, నిమ్మకాయలు డజను 12/10, కోడిగుడ్డు ఒకటి 3-45 (నిన్నటివి)


సాగు నీటి కోసం ఎదురు చూస్తున్న పంట పొలాలు

సాగని సాగు

- పట్టిసీమ నుంచి నీరొస్తున్నా అధికారుల నిర్లక్ష్యం
- రెగ్యులేటర్ వద్ద నీటిని నిల్వ చేయకుండా దిగువకు వదిలేస్తున్న వైనం
- సాగునీటి కోసం బోర్లు లేని, కాలువ చివరి భూములు ఎదురుచూపులు
- అష్టకష్టాలు పడుతున్న రైతన్నలు

కంకిపాడు: మండలంలోని పలు గ్రామాల్లో సాగు నీరందక రైతులు కష్టాలు పడుతున్నారు. పట్టిసీమ నుంచి ప్రభుత్వం సాగు నీరందిస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు చేరువ కాలేకపోతున్నాయి. రైవస్ కాలువ కింద కోమటిగుంట రెగ్యులేటర్ పరిధిలో జగన్నాథపురం, కోమటిగుంట, తెన్నేరు, మంతెన, ఉప్పులూరు, వేల్పూరు గ్రామాల్లో రైతులు వేల ఎకరాలు సాగు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో సుమారు రెండు వేల నుంచి మూడు వేల ఎకరాలు సాగవుతున్నాయి. బోర్ల కింద పంట పొలాలకు స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయిస్తున్నారు. అయితే కాలువలకు దూరంగా, బోర్లు లేని పంట పొలాలు మాత్రం సాగు నీటి కోసం ఎదురు చూస్తూనే ఉన్నాయి. మరోవైపు కోమటిగుంట రెగ్యులేటర్ వద్ద ఏడు అడుగుల నీటిని నిల్వ ఉంచితే గాని ఎగువ పొలాలకు నీరందదని రైతులు గగ్గోలు పెడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. రెగ్యులేటర్ వద్ద నీటిని నిల్వ చేయకుండా దిగువకు వదిలేస్తున్నారు. ఎగువ ప్రాంతంలో రైతులకు సాగు నీటి కష్టాలు తప్పడం లేదు. కోమటిగుంట రెగ్యులేటర్ వద్ద గతంలో అనేకమార్లు రైతులు ఆందోళన చేసినా పట్టించుకునే వారే కరువయ్యారు. పట్టిసీమ నీటిని సకాలంలో ప్రభుత్వం విడుదల చేస్తున్నప్పటికీ మండలంలో రైతులు సాగు నీటి కోసం కష్టాలు పడుతున్నారు. ఆయా గ్రామాల నీటి సంఘాల అధ్యక్షులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.


కోమటిగుంట రెగ్యులేటర్ వద్ద మూడు అడుగుల మేర ఉన్న నీరు (అంతర్‌చిత్రం)లో మూడు అడుగులు


నీరు లేని పంట కాలువ

లిఫ్ట్‌ఇరిగేషన్ నుంచి సాగు నీరు



వేల్పూరు గ్రామ రైతులకు సాగు నీరందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు రెండు వేల ఎకరాల్లో సాగునీరందని పంట పొలాలు సుమారు వందకు పైగానే ఉన్నాయి. మరోవైపు ఈ గ్రామ రైతులకు మరో వారం రోజుల్లో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు నీరందించేందుకు చర్యలు చేపడుతున్నాం.

- కొణిజేటి రాజాబాబు, వేల్పూరు రైతు

పునాదిపాడులోనూ అందని నీరు



గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వ హయాంలో రైతులకు సకాలంలో సాగు నీరందించారు. అయితే ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వల్ల కంకిపాడు చెరువు కాలువ బాగు చేయకపోవడంతో రైతులకు చుక్క నీరందలేదు. బోర్ల కింద పంట పొలాలు సాగు చేయగా, పంట కాలువ కింద పంట పొలాలు బీడులయ్యాయి.

- మద్దాలి సాయిబాబు, పునాదిపాడు రైతు

అధికారులు స్పందించాలి



ప్రభుత్వం రైతులకు సకాలంలో సాగునీరందించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల అవి రైతులకు చేరువ కాలేకపోతున్నాయి. ఓ వైపు వేల్పూరులో రైల్వే డబ్లింగ్ కారణంగా కల్వర్టులు మూసి వేసిన ప్పటికీ ఇరిగేషన్ అధికారులు రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు. కాల్వల వంక తొంగి చూడటం లేదు.

- యలమంచిలి రాజా


ఆన్‌లైన్ సర్వేను పరిశీలిస్తున్న డీఎల్పీవో చంద్రశేఖర్

ప్రతి ఇంటిని ఆన్‌లైన్ సర్వే చేయాలి

కంకిపాడు: ప్రతి ఇంటిని ఆన్‌లైన్ సర్వే చేయాలని విజయవాడ డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కంకిపాడులో ఆన్‌లైన్‌లో ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం దళితవాడలో పర్యటించారు. అక్కడ చేపడుతున్న పారిశుధ్య పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడా మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. ఇన్‌చార్జి కార్యదర్శి ఐ.సుధాకర్, గుమస్తాలు కూర్మారావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.


నోట్ పుస్తకాలు, మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రాజా

విద్యాభివృద్ధికి దోహదపడాలి

ఈడుపుగల్లు (కంకిపాడు): విద్యాభివృద్ధికి మంచినేని చారిటబుల్ ట్రస్టు చేస్తున్న కృషి అభినందనీయమని ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. ఈడుపుగల్లు పీబీపీఆర్ జూనియర్ కళాశాలలో మంచినేని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం నోట్ పుస్తకాలు, మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదన్నారు. పేద విద్యార్థులకు విద్యనందించేందుకు మంచినేని పరమేష్ వివేషం గా కృషి చేస్తున్నారని చెప్పారు. ట్రస్టు చైర్మన్ మంచినేని పరమేష్, సర్పంచ్ షేక్ మాబు సుభాని, ఎంపీటీసీ సభ్యురాలు అనుమోలు ఝాన్సీలక్ష్మి, టీడీపీ నాయకులు పుట్టగుంట రవి, షకార్, అనుమోలు నవీన్, ప్రిన్సిపాల్ రామాంజనేయులు పాల్గొన్నారు.

గోపి కుటుంబానికి న్యాయం చేయాలి

గొడవర్రు (కంకిపాడు): పెత్తందారి చేతిలో హత్యకు గురైన గోపి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కాం గ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చాట్ల విలాసరావు డిమాండ్ చేశారు. గొడవర్రులోని గోపి కుటుంబ సభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోపి హత్యకు కారణమైన బొబ్బా బోసుపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బొబ్బా బోసుపై పోలీసులు నమోదు చేసిన 306 సెక్షన్‌ను మార్చి 302 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుడైన గోపి తండ్రికి పింఛన్‌తో పాటు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని, నష్ట పరిహారం కింద రూ.10 లక్షలు, బీసీ కార్పొరేషన్ నుంచి మరో రూ.10 లక్షలు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనగల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల వ్యాఖ్యలపై ఖండన

తోట్లవల్లూరు: వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం తగదని ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. తోట్లవల్లూరులో శనివారం ఎంపీపీ విలేకరులతో మాట్లాడారు. జగన్‌ని అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని అంటున్న టీడీపీ నాయకులు నైతిక విలువల గురించి ఎందుకు మాట్లాడతారని ప్రశ్నించారు. అసెంబ్లీలో జగన్ అంతు చూస్తాం, పాతరేస్తాం, సైకో అని ఇష్టానుసారంగా టీడీపీ ఎమ్మెల్యేలు మట్లాడిన విషయాన్ని మార్చిపోయారా అన్నారు.


పట్టాదారు పాస్‌పుస్తకాన్ని అందజేస్తున్న తహసీల్దార్ వి.మురళీకృష్ణ

'మీ ఇంటికి - మీ భూమి' సభకు విశేష స్పందన

పోరంకి (పెనమలూరు): పోరంకి పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభకు రైతుల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామ సర్పంచ్ వి.స్వరూపరాణి అధ్యక్షత వహించారు. తహసీల్దార్ వి.మురళీకృష్ణ హాజరై రైతుల సమస్యలు పరిష్కరించారు. గ్రామానికి చెందిన 50 మందికి కౌలు రైతు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. అడంగల్‌లో పేర్లు మార్పునకు 12 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. భూ సర్వే జరిపించాలని ఇద్దరు రైతులు కోరగా వారం రోజుల్లో సర్వే చేస్తామన్నారు. కోర్టు వివాదాల్లో ఉన్న భూముల సమస్యను పరిష్కరించాలని కొందరు రైతులు కోరగా తాము ఏమీ చేయలేమని రెవెన్యూ సిబ్బంది తేల్చి చెప్పారు. రుణాల విషయమై బ్యాంకర్లు ఇబ్బందులు పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఏఏ బ్యాంకర్లో వివరాలు సేకరించి వారితే చర్చిస్తామని, అవసరమైతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో తోటకూర వెంకట సుబ్బారావు, కార్యదర్శి దివి బాపూజీ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనం నేడు

కంకిపాడు: కంకిపాడులోని శ్రీ కోదండ రామాలయంలో ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘం ప్రతినిధులు అవనిగడ్డ వెంకటేశ్వరరావు చెప్పారు.

కార్పొరేషన్ల రుణాలకు 18 నుంచి ఇంటర్వ్యూలు

కంకిపాడు: వివిధ కార్పొరేషన్ల నుంచి మంజూరు చేయనున్న రుణాలకు ఈ నెల 18వ తేదీ నుంచి మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ దేవినేని రాజా తెలిపారు. స్థానిక విలేకరులతో శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ (క్రిస్టియన్), ముస్లిం మైనా ర్టీలకు చెందిన 337 మందికి రుణ అర్హత కల్పించనున్నట్లు చెప్పారు. అందుకు గాను 960 మంది అర్జీలు పెట్టుకున్నట్లు తెలిపారు. వీరందరికి ఈ నెల 18వ తేదీ నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇంటర్వ్యూలకు వచ్చే వారు ఒరిజనల్ సర్టిఫికెట్లు తీసుకురావాలని చెప్పారు. ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కిరోసిన్, కందిపప్పు సరఫరా చేయాలి

తోట్లవల్లూరు: తెల్లరేషన్ కార్డుదారులందరికీ ప్రతినెలా కిరోసిన్, కందిపప్పు, పంచదార అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి కోరారు. మండల ఆహార సలహా సంఘం సమావేశం తహసీల్దార్ జి.భద్రు అధ్యక్షతన శనివారం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ అందరికీ గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చామని కిరోసిన్ నిలిపివేయడం తగదన్నారు. కరెంటు లేనప్పుడు దీపం వెలిగించే వారికి కిరోసిన్ అవసరమన్నారు. బియ్యం మాత్రమే ఇవ్వడం వల్ల డీలర్లకు కమీషన్ నెలకు రూ.2వేలు వస్తున్నాయని, దీనిని రూ.10వేలకు పెంచాలని అన్నారు. డీలర్లు మాట్లాడుతూ రూ.2వేల ఆదాయంతో కుటుంబం గడవటం లేదన్నారు. సర్వర్ సమస్యలతో కార్డుదారులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తహసీల్దార్ జి.భద్రు మాట్లాడుతూ ఒక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆహార సల హా సంఘం సమావేశం నిర్వహిస్తామన్నారు. రైతు పెద్ది పాపారావు, వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు. చాలా కాలం తరువాత ఏర్పా టు చేసిన మండల ఆహార సలహా సంఘం సమావేశానికి సభ్యులు డుమ్మా కొట్టారు. రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు గైర్హాజరయ్యారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఆదివారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ వెంకన్న ఆదివారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

జగన్ విమర్శలు హాస్యాస్పదం

చిట్టినగర్ : ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధ్యక్షుడు జగన్ విమర్శలు చేయ్యడం హాస్యాస్పదంగా ఉందని టీడీపీ మైనార్టీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి షేక్‌హుస్సేన్ బాషా (బాషి) అన్నారు. వించిపేట మైనార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాకిస్తాన్ తీవ్ర వాది లా మతిభ్రమించి మాట్లాడుతున్నాడన్నారు. ఎన్నికల కమిషన్ ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సువ్వారి రాంబాబు మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల్లో ప్రజలు టీడీపీని గెలిపించి తగిన రీతిలో గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు డి.సైదులు, సోమి వెంకటేశ్వర్లు, నూర్ ఆహ్మద్ పాల్గొన్నారు.

చవితి పందిళ్ల కోసం రాటాల ప్రతిష్ఠ

కృష్ణలంక : కృష్ణలంకలో పలుచోట్ల వినాయక చవితి పందిరి ఏర్పాటు కోసం రాటాలను శనివారం నిర్వాహకులు ప్రతిష్ఠ చేశారు. సత్యం హోటల్ సెంటర్ వద్ద టీడీపీ డివిజన్ అధ్యక్షుడు వేములపల్లి రంగారావు అధ్వర్యంలో నిర్వాహకులు రాటాను ప్రతిష్ఠించారు. 15 ఏళ్లుగా గణేష్ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో వినాయక చవితి పందిరిని ఏర్పాటు చేసి తొమ్మిదిరోజుల పాటు పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సూర్యదేవర నాగేశ్వరరావు, పెండ్యాల రవీంద్రనాథ్, తుర్లపాటి మల్లేశ్వరరావు, బొబ్బా వాసు, యలవర్తి సత్యం, చాపరాల వెంకట్రావు, నందమూరి ప్రసాద్, వూటుకూరి జయసింహ, పోడూరి పవన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వీధిలో 19 ఏళ్లుగా చవితి పందిరిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు వల్లూరు మధు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ యువనేత దేవినేని అవినాష్, కార్పొరేటర్ జి.నర్సింహారావు, సంకా దుర్గాప్రసాద్, వేణు, మహేష్, వేములపల్లి రంగారావు, సుంకర పెద్దబ్బాయి, కోటిబాబు, వెన్నా శంకరరావు, పవన్ పాల్గొన్నారు.



గ్రంథాలయ శాస్త్ర పితామహుడు రంగనాథన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎల్. వెంకటేశ్వరరావు తదితరులు

ప్రపంచ గ్రంథాలయ దార్శనికుడు రంగనాథన్

పటమట : ప్రపంచ గ్రంథాలయ దార్శనికుడు రంగనాథన్ అని ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల గ్రంథపాలకుడు ఎల్.వెంకటేశ్వరరావు అన్నారు. భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ జయంతి, లైబ్రెరియన్స్ డే సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంఘం జిల్లాశాఖ ఆధ్వర్యంలో శనివారం బెంజిసర్కిల్ సమీపంలోని సర్వోత్తమ భవన్‌లో సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటేశ్వరరావు ముందు రంగనాథ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎనిమిది దశాబ్దాల క్రితమే వందేళ్ల నాటి గ్రంథాలయ స్థితిగతులను ఊహించి అందుకు తగిన ప్రతిపాదనలు రూపొందించిన మహోన్నత వ్యక్తి రంగనాథన్ అన్నారు. ఆయన రూపొందించిన పంచసూత్రాలు నేటికీ మార్పులు చెందకుండా అమలు కావడం విశేషమన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు వి.కేశవరావు మాట్లాడుతూ రంగనాథన్ సిద్ధాంతాల ద్వారా నిమిషాల వ్యవధిలో సమాచారాన్ని అందించడం సులభ మైందన్నారు.

ప్రతి విద్యార్థి స్వచ్ఛభారత్ అవశ్యకత వివరించాలి

లబ్బీపేట : సమాజానికి స్వచ్ఛభారత్ అవశ్యకతను వివరించే బాధ్యత ప్రతి విద్యార్థిపై వుందని అది వారికే సాధ్యమని సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విజయలక్ష్మి అన్నారు. కళాశాలలో శనివారం విద్యార్థినీలు, అధ్యాపకులు స్వచ్ఛబారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌ను సాధించడానికి స్వచ్ఛమహిళా సిద్ధార్థ తొలి అడుగు కావాలని ఆకాంక్షించారు.



భవానీపురంలో మొక్కనాటి నీళ్లుపోస్తున్న కార్పొరేటర్ హబీబుల్లా



మరుపిళ్ల చిట్టి స్కూల్లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ ఆదిలక్ష్మి

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

● ఘనంగా 'వనం-మనం'

చిట్టినగర్ : పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి అన్నారు. 'వనం-మనం'లో భాగంగా శనివారం 37వ డివిజన్ కొత్తపేట మరుపిళ్ల చిట్టి ఇంగ్లీషు మీడియం స్కూల్లోని శానిటరీ కార్యాలయ ప్రాంగణంలో నగరపాలక సంస్థ సిబ్బందితో కలిసి ఆమె మొక్కలు నాటారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ సిబ్బంది, సీపీఎం నేతలు పాల్గొన్నారు.

27వ డివిజన్‌లో...

విద్యాధరపురం : ప్రతి ఒక్కరు ఇంటి ముందు, రోడ్ల పక్కన మొక్కలు నాటి పెంచి కాలుష్యాన్ని నివారించాలని 27వ డివిజన్ కార్పొరేటర్ షేక్ హబీబుల్లా అన్నారు. 'వనం-మనం'లో భాగంగా శనివారం భవానీపురం కరకట్ట సౌత్‌రోడ్డులో ఆయన మొక్కలు నాటి నీళ్ల పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి డివిజన్ పచ్చగా ఉండడానికి మొక్కలు నాటాలన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికీ మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సలీం, మేస్త్రి శ్రీను, స్థానికులు నాగేశ్వరరావు, రాజయ్య పాల్గొన్నారు.

అజిత్‌సింగ్‌నగర్‌లో...

అజిత్‌సింగ్‌నగర్ : భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమా జం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం 'వనం-మనం' మహోద్యమంలా కొనసాగిస్తోందని డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు అన్నారు. శివారు ప్రాంతాలు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీటుగా అభివృద్ధి చెందాయన్నారు. 53వ డివిజన్ అజిత్‌సింగ్‌నగర్ లెనిన్‌సెంటర్‌లో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, రోడ్డు వెంట ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి, ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు. వచ్చే వేసవికి ఈ మొక్కలు ఎండవేడిమిని తగ్గించి, ప్రజలకు ఉపసమనం కలిగిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు జి.శేషంరాజు, నేతలు ఎం.నవీన్, ప్రజారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

54వ డివిజన్‌లో...

అజిత్‌సింగ్‌నగర్ మస్జీద్ రోడ్డులో జరిగిన 'వనం-మనం'లో కార్పొరేటర్ మహ్మద్ కరీమునిసా మొక్కలు నాటారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, మైనార్టీ నేత ఎం.డి.రుహుల్లా పాల్గొన్నారు.

విశాలాంధ్రాకాలనీలో...

పాయకాపురం : 58వ డివిజన్‌లోని విశాలాంధ్రకాలనీలో శనివారం 'వనం-మనం' జరిగింది. కార్పొరేటర్ పైడి తులసి స్థానిక మహిళలతో కలిసి కాలనీలోని పలుచోట్ల మొక్కలునాటారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షుడు మొతుకూరి ఖాసీం, నేతలు పైడి శ్రీను పాల్గొన్నారు.

సీతారామపురంలో...

గుణదల : మొక్కలు నాటడం సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి పోలవరపు చంద్రబాబు అన్నారు. 'వనం-మనం'లో భాగంగా సీతారామపురంలోని పలుకాలనీల్లో ఇంటింటికీ వెళ్లి శనివారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు.



లెనిన్‌సెంటర్‌లో మొక్కలు నాటుతున్న డిప్యూటీ మేయర్ వెంకటరమణారావు



మస్జీద్‌రోడ్డులో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ కరీమునిసా



ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తున్న తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చంద్రబాబు



విశాలాంధ్రకాలనీలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ తులసి

స్పీడ్‌బ్రేకర్ నిర్మించరూ...!

కబేళా : ఊర్మిళనగర్ శివారులోని స్పీడ్‌బ్రేకర్ శిథిలమై పోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరునెలలు గడుస్తున్నా ఇంతవరకు కొత్తదాన్ని ఏర్పాటు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రోడ్డు రద్దీ గా ఉంటుందని, టిప్పర్లు వేగంగా వస్తున్నాయని అంటున్నారు. వాహనాల వేగానికి కళ్లెం వేయాలంటే వెంటనే శిథిలమై పోయిన స్పీడ్‌బ్రేకర్ స్థానంలో కొత్తది వేయాలని కోరుతున్నారు.


ఊర్మిళనగర్ శివారులో శిథిలమైన స్పీడ్‌బ్రేకర్

క్లిక్.. పోస్ట్
Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్


జీప్లస్‌త్రీ గృహసముదాయాల వద్ద అస్తవ్యస్తంగా పరిసరాలు

దోమలు బాబోయ్ దోమలు

● న్యూఆర్ఆర్‌పేటలో పారిశుధ్యం అధ్వానం
● రోడ్లపైనే మురుగు, అస్తవ్యస్తంగా పరిసరాలు

అజిత్‌సింగ్‌నగర్ : దోమలపై దండయాత్ర అంటూ కార్పొరేషన్ ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ 52వ డివిజన్ న్యూరాజరాజేశ్వరిపేటలో జనంపై దోమలు దండయాత్ర సాగిస్తూనే ఉన్నాయి. డ్రెయిన్లు అస్తవ్యస్తంగా మారడంతో జీప్లస్‌త్రీ గృహసముదాయా ల పరిసరాల్లోని మురుగు రోడ్లపైనే ప్రవహిస్తోంది. రోజుల తరబడి అలాగే ఉండడంతో దోమలార్వా వృద్ధి చెందుతోంది. దోమల తో కంటిపైకునుకు ఉండడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తునారు. న్యూఆర్ఆర్‌పేటకు కిలోమీటరు దూరంలో ఉన్న జక్కంపూడి జీప్లస్‌త్రీ గృహసముదాయాల్లో మలేరియా ప్రబల డంతో స్థానికులను ఆ భయం వెంటాడుతోంది. కార్పొరేషన్ ప్రజా రోగ్యశాఖ స్పందించి పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతోపాటు దోమల నివారణకు మలేరియా విభాగం యాంటిలార్వా ఆపరేషన్ నిర్వహించాలని స్థానికులు కోరుతునారు.

నడవాలంటే ముక్కుమూసుకోవాలసిందే..

న్యూఆర్ఆర్‌పేట జీప్లస్‌త్రీ గృహసముదాయాల రోడ్లపై నడవాలంటే ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అపార్టుమెం ట్ల నుంచి లీకవుతున్న మురుగు రోడ్లపై చేరి డ్రెయిన్లుగా మారా యి. ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తునారు.



రక్తదానం చేస్తున్న యువత

నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

గాంధీనగర్ : 'రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి...'నినాదంతో నేస్తం ఫౌండేషన్ సంస్థ రోటరీ రెడ్‌క్రాస్ కార్యాలయం లో శనివారం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ కారెం శ్రవణ్‌కుమార్, గాదె ఉషారాణి, సందీప్, మణి పోలవరపు తదితరులు పాల్గొన్నారు. యువత వ్యసనాలకు లోనుకాకుండా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోము కృష్ణమూర్తి అభినందించారు. 82మంది యువతీ, యువకులు రక్తదానం చేసినట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు.


గోపికా కృష్ణుని వేషధారణలో ఆటపాటల్లో చిన్నారులు


భవానీపురం భాష్యం పబ్లిక్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

కన్నుల పండువగా కృష్ణాష్టమి వేడుకలు

చిట్టినగర్ : కొత్తపేట తేలప్రోలు రాజా ఇంగ్లీషు మీడియం స్కూల్లో శనివారం కృష్ణ జన్మాష్టమి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. బుడిబుడి నడకలు, ఆటపాటలతో చిలిపి చేష్టలతో అలనాటి బృందావనాన్ని కళ్లకు కట్టినట్లు కనువిందు చేశారు. ఉట్టికోట్టే కార్యక్రమంలో చిన్నికృష్ణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాలలోని కృష్ణుని ప్రతిమకు పూజలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఉట్టికొడుతున్న కృష్ణుడి వేషధారణలోని చిన్నారి

బ్రాహ్మణవీధిలో...

వన్‌టౌన్ : పాతబస్తీ బ్రాహ్మణవీధిలో కృష్ణ జయంతి సందర్భంగా ఈనెల 16వ తేదీన కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గంగా సమేత వసంతమల్లికార్జునస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బి.భాస్కర్రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవమూర్తుల ఊరేగింపులో భాగంగా ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.

భవానీపురంలో 16న...

విద్యాధరపురం : భవానీపురంలోని పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం జరిగాయి. ఆదివారం సెలవు కావడం తో ముందుగానే ఈ కార్యక్రమాన్ని పాఠశాలలు నిర్వహించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారులై ఆటపాటలతో అలరించారు. భవానీపురం బైపాస్‌లోని బాష్యం పబ్లిక్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ ఎ.జె.నరసింహారావు, ప్రిన్సిపాల్ వై.చంద్రశేఖర్, స్కూల్ ఇన్‌చార్జ్, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

ఆర్టీసీ వర్కుషాపు రోడ్డులోని రవీంద్రభారతి స్కూల్లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అంకమరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. విద్యాధరపురం పరిసర ప్రాంతాల్లోని పలు పాఠశాలల్లో కూడా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.

ఊర్మిళానగర్‌లో ఈనెల 15న

కబేళా : ఊర్మిళానగర్ సమీపంలో ఈనెల 15వ తేదీన కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లెబోయిన కొండ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కృష్ణుని పుట్టినరోజు సందర్భంగా ఏటా ఈ వేడుక లు జరిపిస్తున్నట్లు తెలిపారు. 15వ తేదీ ఉదయం పూజా కార్యక్రమాలు, అన్నసమారాధన, సాయం త్రం ఉట్టికొట్టే కార్యక్రమం, ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు.

సత్యనారాయణపురంలో...

సత్యనారాయణపురం : సత్యనారాయణపురం బీఆర్టీఎస్ రోడ్డులోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలకు విచిత్రవేషధారణ పోటీలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ ప్రసాద్ శ్రీకృష్ణష్టామి విశిష్టత వివరించారు. అనంతరం చిన్నికృష్ణులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని అలరించారు. కార్యక్రమంలో ఏజీఎం మురళీకృష్ణ, ఏఏజీఎం నరేంద్ర, డీన్ ఈశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ పద్మజారిణి పాల్గొన్నారు.

పటమటలో...

పటమట : శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించకుని పటమటలోని వివిధ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో అలరించారు. శ్రీకృష్ణుడు, గోపికలను తలపిస్తూ చిన్నారులు వేషాలు ధరించారు. వివిధ పాత్రలు పోషిస్తు నాటకాలు ప్రదర్శిం చారు. కృష్ణుడి వేషంలో గోపికలను ఆటపట్టిస్తు ఉల్లాసంగా వేడుకలు నిర్వహించారు. సిటిజన్స్ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో యూకేజీ, ఎల్‌కేజీ విద్యార్థులు, కృష్ణుడు, గోపిక వేషధారణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిటిజన్స్ పాఠశాలలో వివిధ వేషధారణలో పాల్గొన్న విద్యార్థులు


బీఆర్టీఎస్ రోడ్డులోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో చిన్నారులు



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదివారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం వెళ్లారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆదివారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం



జీప్లస్‌త్రీ గృహసముదాయాల వద్ద అస్తవ్యస్తంగా పరిసరాలు

దోమలు బాబోయ్ దోమలు

● న్యూఆర్ఆర్‌పేటలో పారిశుధ్యం అధ్వానం
● రోడ్లపైనే మురుగు, అస్తవ్యస్తంగా పరిసరాలు

అజిత్‌సింగ్‌నగర్ : దోమలపై దండయాత్ర అంటూ కార్పొరేషన్ ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ 52వ డివిజన్ న్యూరాజరాజేశ్వరిపేటలో జనంపై దోమలు దండయాత్ర సాగిస్తూనే ఉన్నాయి. డ్రెయిన్లు అస్తవ్యస్తంగా మారడంతో జీప్లస్‌త్రీ గృహసముదాయా ల పరిసరాల్లోని మురుగు రోడ్లపైనే ప్రవహిస్తోంది. రోజుల తరబడి అలాగే ఉండడంతో దోమలార్వా వృద్ధి చెందుతోంది. దోమల తో కంటిపైకునుకు ఉండడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. న్యూఆర్ఆర్‌పేటకు కిలోమీటరు దూరంలో ఉన్న జక్కంపూడి జీప్లస్‌త్రీ గృహసముదాయాల్లో మలేరియా ప్రబల డంతో స్థానికులను ఆ భయం వెంటాడుతోంది. కార్పొరేషన్ ప్రజా రోగ్యశాఖ స్పందించి పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతోపాటు దోమల నివారణకు మలేరియా విభాగం యాంటిలార్వా ఆపరేషన్ నిర్వహించాలని స్థానికులు కోరుతునారు.

నడవాలంటే ముక్కుమూసుకోవాలసిందే..

న్యూఆర్‌ఆర్‌పేట జీప్లస్‌త్రీ గృహసముదాయాల రోడ్లపై నడవాలంటే ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అపార్టుమెం ట్ల నుంచి లీకవుతున్న మురుగు రోడ్లపై చేరి డ్రెయిన్లుగా మారా యి. ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



లెనిన్‌సెంటర్‌లో మొక్కలు నాటుతున్న డిప్యూటీ మేయర్ వెంకటరమణారావు



మస్జీద్‌రోడ్డులో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ కరీమునిసా

కాలుష్య రహిత సమాజమే లక్ష్యం

● నందన వనాలుగా శివారు కాలనీలు ● వనం-మనంలో డిప్యూటీ మేయర్ వెంకటరమణారావు

అజిత్‌సింగ్‌నగర్ : భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమా జం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం 'వనం-మనం' మహోద్యమంలా కొనసాగిస్తోందని డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు అన్నారు. శివారు ప్రాంతాలు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీటుగా అభివృద్ధి చెందాయన్నారు. 53వ డివిజన్ అజిత్‌సింగ్‌నగర్ లెనిన్‌సెంటర్‌లో శనివారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని, రోడ్డు వెంట ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి, ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు. వచ్చే వేసవికి ఈ మొక్కలు ఎండవేడిమిని తగ్గించి, ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు జి.శేషంరాజు, నేతలు ఎం.నవీన్, ప్రజారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

54వ డివిజన్‌లో...

అజిత్‌సింగ్‌నగర్ మస్జీద్ రోడ్డులో జరిగిన 'వనం-మనం'లో కార్పొరేటర్ మహ్మద్ కరీమునిసా మొక్కలు నాటారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, మైనార్టీ నేత ఎం.డి.రుహుల్లా పాల్గొన్నారు.

విశాలాంధ్రాకాలనీలో...

పాయకాపురం : 58వ డివిజన్‌లోని విశాలాంధ్రకాలనీలో శనివారం 'వనం-మనం' జరిగింది. కార్పొరేటర్ పైడి తులసి స్థానిక మహిళలతో కలిసి కాలనీలోని పలుచోట్ల మొక్కలునాటారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షుడు మొతుకూరి ఖాసీం, నేతలు పైడి శ్రీను పాల్గొన్నారు.

సీతారామపురంలో...

గుణదల : మొక్కలు నాటడం సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి పోలవరపు చంద్రబాబు అన్నారు. 'వనం-మనం'లో భాగంగా సీతారామపురంలోని పలుకాలనీల్లో ఇంటింటికీ వెళ్లి శనివారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు.

చిట్టినగర్‌లో...

చిట్టినగర్ : పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి అన్నారు. 'వనం-మనం'లో భాగంగా శనివారం 37వ డివిజన్ కొత్తపేట మరుపిళ్ల చిట్టి ఇంగ్లీషు మీడియం స్కూల్లోని శానిటరీ కార్యాలయ ప్రాంగణంలో నగరపాలక సంస్థ సిబ్బందితో కలిసి ఆమె మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు పాల్గొన్నారు.



విశాలాంధ్రకాలనీలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ తులసి



ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తున్న తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చంద్రబాబు

27వ డివిజన్‌లో...

విద్యాధరపురం : ప్రతి ఒక్కరు ఇంటి ముందు, రోడ్ల పక్కన మొక్కలు నాటి పెంచి కాలుష్యాన్ని నివారించాలని 27వ డివిజన్ కార్పొరేటర్ షేక్ హబీబుల్లా అన్నారు. 'వనం-మనం'లో భాగంగా శనివారం భవానీపురం కరకట్ట సౌత్‌రోడ్డులో ఆయన మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి డివిజన్ పచ్చగా ఉండడానికి మొక్కలు నాటాలన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సలీం, మేస్త్రి శ్రీను, స్థానికులు నాగేశ్వరరావు, రాజయ్య పాల్గొన్నారు.



భవానీపురంలో మొక్కనాటి నీళ్లుపోస్తున్న కార్పొరేటర్ హబీబుల్లా



మరుపిళ్ల చిట్టి స్కూల్లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ ఆదిలక్ష్మి



రక్తదానం చేస్తున్న యువత

నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

గాంధీనగర్ : 'రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి...'నినాదంతో నేస్తం ఫౌండేషన్ సంస్థ రోటరీ రెడ్‌క్రాస్ కార్యాలయం లో శనివారం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ కారెం శ్రవణ్‌కుమార్, గాదె ఉషారాణి, సందీప్, మణి పోలవరపు తదితరులు పాల్గొన్నారు. యువత వ్యసనాలకు లోనుకాకుండా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోము కృష్ణమూర్తి అభినందించారు. 82మంది యువతీ, యువకులు రక్తదానం చేసినట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

స్పీడ్‌బ్రేకర్ నిర్మించరూ...!

కబేళా : ఊర్మిళనగర్ శివారులోని స్పీడ్‌బ్రేకర్ శిథిలమై పోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరునెలలు గడుస్తున్నా ఇంతవరకు కొత్తదాన్ని ఏర్పాటు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రోడ్డు రద్దీ గా ఉంటుందని, టిప్పర్లు వేగంగా వస్తున్నాయని అంటున్నారు. వాహనాల వేగానికి కళ్లెం వేయాలంటే వెంటనే శిథిలమై పోయిన స్పీడ్‌బ్రేకర్ స్థానంలో కొత్తది వేయాలని కోరుతున్నారు.


ఊర్మిళనగర్ శివారులో శిథిలమైన స్పీడ్‌బ్రేకర్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విజయవాడ, ఆంధ్రజ్యోతి : విద్యుత్ మరమ్మతుల కారణంగా గవర్నర్‌పేట సెక్షన్‌లో పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ మురళీమోహన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మ్యూజియం రోడ్డు, గోపాలరెడ్డిరోడ్డు, బీసెంట్ రోడ్డు, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, ప్రకాశం రోడ్డు, పెద్దిబొట్ల వారివీధి, దుర్గయ్యవీధి, హెల్ప్‌హాస్పటల్ ప్రాంతం, కోదండరామిరెడ్డివీధి, చెరుకుపల్లివారివీధి, ఐవీప్యాలెస్, సివిల్ కోర్టు ఏరియా, ఆంధ్రాహాస్పటల్ ఏరియా, ఈసీటీ ఏరియా, వెంకటేశ్వరరావువీధి ప్రాంతాల్లో ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.


గ్రంథాలయ శాస్త్ర పితామహుడు రంగనాథన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎల్. వెంకటేశ్వరరావు తదితరులు

ప్రపంచ గ్రంథాలయ దార్శనికుడు రంగనాథన్

పటమట : ప్రపంచ గ్రంథాలయ దార్శనికుడు రంగనాథన్ అని ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల గ్రంథపాలకుడు ఎల్.వెంకటేశ్వరరావు అన్నారు. భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ జయంతి, లైబ్రేరియన్స్ డే సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంఘం జిల్లాశాఖ ఆధ్వర్యంలో శనివారం బెంజిసర్కిల్ సమీపంలోని సర్వోత్తమ భవన్‌లో సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటేశ్వరరావు ముందు రంగనాథ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎనిమిది దశాబ్దాల క్రితమే వందేళ్ల నాటి గ్రంథాలయ స్థితిగతులను ఊహించి అందుకు తగిన ప్రతిపాదనలు రూపొందించిన మహోన్నత వ్యక్తి రంగనాథన్ అన్నారు. ఆయన రూపొందించిన గ్రంథాలయ శాస్త్ర పంచసూత్రాలు నేటికీ మార్పులు చెందకుండా అమలు కావడం విశేషమన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు వి.కేశవరావు మాట్లాడుతూ రంగనాథన్ సిద్ధాంతాల ద్వారా నిమిషాల వ్యవధిలో సమాచారాన్ని అందించడం సులభమైందన్నారు.

మహిళలలో మైగ్రేన్ అధికం

● డాక్టర్ చేకూరి మురళి



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డాక్టర్ మురళి

పటమట : పురుషుల్లో కంటే స్త్రీల్లో మైగ్రేన్ (పార్శ్వ) అధికంగా వస్తుందని డాక్టర్ చేకూరి మురళి తెలిపారు. వాసవ్య నర్సింగ్ హోమ్‌లో శనివారం 'పార్శ్వ నొప్పి' అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తలనొప్పుల్లో మైగ్రేన్ అధిక బాధను కలిగిస్తుందన్నారు. ఇది నిద్రలేచిన దగ్గర నుంచి బాధిస్తుం దన్నారు. వికారం అనిపిస్తూ, వెలుగును భరించలే కుండా చేస్తుందన్నారు. దీనిపై అవగాహన ఉంటే చాలావరకు ఉపశ మనం పొందవచ్చన్నారు.

మైగ్రేన్ వచ్చిన వాళ్లలో నిద్రలేకపోయినా, ఉదయం అల్పాహారం తీసుకోకపోయినా తీవ్రమయ్యే అవకాశం ఉంటుందన్నారు. మందులతోపాటు జీవనశైలిలో మార్పులు చేసుకుంటే బాధ తగ్గించుకోవచ్చన్నారు.

రాత్రిపూట 6-8 గం టలు నిద్రపోవడం, సమయానికి భోజనం తీసుకోవడం, వ్యాయామం చేయడం, దురలవాట్లకు దూరంగా ఉండటం మైగ్రేన్ నివారణకు అవసరమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మారు, తదితరులు పాల్గొన్నారు.


బీఆర్టీఎస్ రోడ్డులోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో చిన్నారులు


భవానీపురం భాష్యం పబ్లిక్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

కన్నుల పండువగా కృష్ణాష్టమి వేడుకలు

సత్యనారాయణపురం : సత్యనారాయణపురం బీఆర్టీఎస్ రోడ్డులోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలకు విచిత్రవేషధారణ పోటీలు నిర్వహించారు.

చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ ప్రసాద్ శ్రీకృష్ణష్టామి విశిష్టత వివరించారు. అనంతరం చిన్నికృష్ణులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని అలరించారు. కార్యక్రమంలో ఏజీఎం మురళీకృష్ణ, ఏఏజీఎం నరేంద్ర, డీన్ ఈశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ పద్మజారిణి పాల్గొన్నారు.


ఉట్టికొడుతున్న కృష్ణుడి వేషధారణలోని చిన్నారి

చిట్టినగర్‌లో...

చిట్టినగర్ : కొత్తపేట తేలప్రోలు రాజా ఇంగ్లీషు మీడియం స్కూల్లో శనివారం కృష్ణ జన్మాష్టమి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. బుడిబుడి నడకలు, ఆటపాటలతో చిలిపి చేష్టలతో అలనాటి బృందావనాన్ని కళ్లకు కట్టినట్లు కనువిందు చేశారు. ఉట్టికోట్టే కార్యక్రమంలో చిన్నికృష్ణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాలలోని కృష్ణుని ప్రతిమకు పూజలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బ్రాహ్మణవీధిలో...

వన్‌టౌన్ : పాతబస్తీ బ్రాహ్మణవీధిలో కృష్ణ జయంతి సందర్భంగా ఈనెల 16వ తేదీన కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గంగా సమేత వసంత మల్లికార్జునస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బి.భాస్కర్రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవమూర్తుల ఊరేగింపులో భాగంగా ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.

భవానీపురంలో 16న...

విద్యాధరపురం : భవానీపురంలోని పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం జరిగాయి. ఆదివారం సెలవు కావడం తో ముందుగానే ఈ కార్యక్రమాన్ని పాఠశాలలు నిర్వహించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారులై ఆటపాటలతో అలరించారు. భవానీపురం బైపాస్‌లోని బాష్యం పబ్లిక్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ ఎ.జె. నరసింహారావు, ప్రిన్సిపాల్ వై.చంద్రశేఖర్, స్కూల్ ఇన్‌చార్జ్, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

ఆర్టీసీ వర్కుషాపు రోడ్డులోని రవీంద్రభారతి స్కూల్లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అంకమరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. విద్యాధరపురం పరిసర ప్రాంతాల్లోని పలు పాఠశాలల్లో కూడా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.

ఊర్మిళానగర్‌లో ఈనెల 15న

కబేళా : ఊర్మిళానగర్ సమీపంలో ఈనెల 15వ తేదీన కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లెబోయిన కొండ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కృష్ణుని పుట్టిన రోజు సందర్భంగా ఏటా ఈ వేడుక లు జరిపిస్తున్నట్లు తెలిపారు. 15వ తేదీ ఉదయం పూజా కార్యక్రమాలు, అన్నసమారాధన, సాయం త్రం ఉట్టికొట్టే కార్యక్రమం, ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు.

పటమటలో...

పటమట : శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించకుని పటమటలోని వివిధ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో అలరించారు. శ్రీకృష్ణుడు, గోపికలను తలపిస్తూ చిన్నారులు వేషాలు ధరించారు. వివిధ పాత్రలు పోషిస్తు నాటకాలు ప్రదర్శిం చారు. కృష్ణుడి వేషంలో గోపికలను ఆటపట్టిస్తు ఉల్లాసంగా వేడుకలు నిర్వహించారు. సిటిజన్స్ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో యూకేజీ, ఎల్‌కేజీ విద్యార్థులు, కృష్ణుడు, గోపిక వేషధారణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిటిజన్స్ పాఠశాలలో వివిధ వేషధారణలో పాల్గొన్న విద్యార్థులు

ఇండియన్ స్ప్రింగ్‌లో...

ఇండియన్ స్ప్రింగ్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో ప్రైమరీ విద్యార్థులు పాల్గొన్నారు. గోపికల వేషధారణలో పలు గీతాలను ఆలపిస్తూ ఆకట్టుకున్నారు. నృత్య ప్రదర్శనలతో ఆహుతులను అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శ్రీకృష్ణుని జన్మదిన విశిష్టతను, భగవద్గీత సారాంశాన్ని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.లక్ష్మణ్, ప్రైమరీ ఇన్‌చార్జ్ కొల్లి సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


గోపికా కృష్ణుని వేషధారణలో ఆటపాటల్లో చిన్నారులు



ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ ఆదివారం గుంటూరు టీడీపీ కార్యాలయంలో అందుబాటులో వుంటారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండరు



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆదివారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు


ఇండియన్ స్ప్రింగ్స్‌లో


నలందా విద్యా నికేతన్‌లో చిన్ని కృష్ణులు, గోపికలు




గోపికల వేషధారణలో ముద్దులొలికే చిన్నారులు

పటమట : శ్రీకృష్ణాష్టమిని పుర స్కరించుకుని పటమట ప్రాంతంలోని వివిధ పాఠశాలల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో అలరించారు. శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు అలరించారు. సిటిజన్స్ హైస్కూల్‌లో యుకేజీ, ఎల్‌కేజీ విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేషధారణతో ఆకట్టుకున్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం ఉట్టికొట్టె కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇండియన్ స్ప్రింగ్స్‌లో.

ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో ప్రైమరీ విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణతో ఆహూతులను ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణాష్టమి విశిష్టత, భగవద్గీత సారాంశాన్ని వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్. లక్ష్మణ్, ప్రైమరీ ఇన్‌చార్జి కొల్లి సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నలందా విద్యా నికేతన్‌లో..

బెంజిసర్కిల్ : గాయత్రినగర్‌లోని నలందా విద్యా నికేతన్‌లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. నందనవనంలో చిన్నికృష్ణులు, చిన్నారి గోపికల్లా విద్యార్థులు వేషధారణ చేసి ఆకట్టుకున్నారు. రెండు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు నట్‌కట్ కృష్ణ - చార్మింగ్ గోపిక పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విజయవాడ ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షుడు శ్రీరామ్ మురారి దాస్ హాజరయ్యారు. వైస్ ప్రెసిడెంట్ శ్రీవాస్ నిమయ్‌దాస్, పలు పోటీల న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. డాక్టర్ ఎం. సునీత శ్రీకాంత్, ఎమ్ పద్మిని దేవి, పాఠశాల హెచ్‌ఎమ్ మాదల పద్మజ తదితరులు పాల్గొన్నారు.


సిటిజన్స్ హైస్కూల్‌లో

విద్యార్థులకు టీకాలు



రాణిగారితోట : చిన్నారులకు తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు తమ పాఠశాల విద్యార్థులకు టీకాలు వేయించినట్లు కృష్ణలంక రవీంద్రభారతి స్కూల్ ప్రిన్సిపాల్ కె.శామ్యూల్‌రాజ్ తెలిపారు. పాఠశాలలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ టీకాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో 4 టీమ్‌ల సిబ్బంది వెయ్యి మంది విద్యార్థులకు వేశారు. స్కూల్ డైరక్టర్ వి.వంశీకృష్ణ, క్యాంపస్ ఇన్‌చార్జ్ నవీన్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినాయక చవితి పందిళ్ల కోసం రాటా ప్రతిష్ఠ


ఎస్‌బీఐ వీధిలో వినాయక చవితి పందిరి వేయడానికి రాటా ప్రతిష్ఠిస్తున్న దేవినేని అవినాష్ తదితరులు

కృష్ణలంక : పలుచోట్ల వినాయక చవితి పందిర్ల ఏర్పాటు కోసం రాటాలను శనివారం నిర్వాహకులు ప్రతిష్ఠించారు. సత్యం హోటల్ సెంటర్ వద్ద డివిజన్ టీడీపీ అధ్యక్షుడు వేములపల్లి రంగారావు అధ్వర్యంలో నిర్వాహకులు రాటాను ప్రతిష్ఠించారు. 15 సంవత్సరాలుగా గణేష్ మహోత్సవ కమిటీ అధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వేములపల్లి తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వీధిలో 19 సంవత్సరాలుగా చవితి పందిరిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, టీడీపీ డివిజన్ సెక్రటరీ వల్లూరు మధు తెలిపారు.

నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

గాంధీనగర్ : 'రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి...'నినాదంతో నేస్తం ఫౌండేషన్ సంస్థ రోటరీ రెడ్‌క్రాస్ కార్యాలయం లో శనివారం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ కారెం శ్రవణ్‌కుమార్, గాదె ఉషారాణి, సందీప్, మణి పోలవరపు తదితరులు పాల్గొన్నారు. యువత వ్యసనాలకు లోనుకాకుండా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోము కృష్ణమూర్తి అభినందించారు. 82మంది యువతీ, యువకులు రక్తదానం చేసినట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

జగన్ విమర్శలు హాస్యాస్పదం

చిట్టినగర్ : ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధ్యక్షుడు జగన్ విమర్శలు చేయ్యడం హస్యాస్పదంగా ఉందని టీడీపీ మైనార్టీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి షేక్‌హస్సేన్ బాషా (బాషి) అన్నారు. వించిపేట మైనార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాకిస్తాన్ తీవ్ర వాది లా మతిభ్రమించి మాట్లాడుతున్నాడన్నారు. ఎన్నికల కమిషన్ ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు డి.సైదులు, సోమి వెంకటేశ్వర్లు, నూర్ ఆహ్మద్ పాల్గొన్నారు.

దార్శనికుడు రంగనాథన్/ జయంతి వేడుకల్లో గ్రంథ పాలకుడు వెంకటేశ్వరరావు


గ్రంథాలయ శాస్త్ర పితామహుడు రంగనాథన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వెంకటేశ్వరరావు తదితరులు

పటమట : ప్రపంచ గ్రంథాలయ దార్శనికుడు రంగనాథన్ అని ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల గ్రంథ పాలకుడు ఎల్.వెంకటేశ్వరరావు అన్నారు. భారత గ్రంథా లయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి, లైబ్రెరియన్స్ డే సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బెంజ్ సర్కిల్ సమీపంలోని సర్వోత్తమ భవన్‌లో శనివారం సభ నిర్వహించారు. వెంకటేశ్వరరావు రంగనాథ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రంగనాథన్ రూపొందించిన గ్రంథాలయ శాస్త్ర పంచసూత్రాలు నేటికీ మార్పు చెందకుండా అమలు కావడం విశేషమన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంఘం జిల్లాశాఖ అధ్యక్షుడు వి.కేశవరావు మాట్లా డుతూ రంగనాథన్ సిద్ధాంతాల ద్వారా నిమిషాల వ్యవధిలో సమాచారాన్ని అందించడం సులభ మైందన్నారు.

నాడి శోధనపై ఉచిత శిక్షణ

రేపు, ఎల్లుండి

జానూరు (పెనమలూరు రూరల్): అశోక్ నగర్‌లోని ఇండియన్ ఓంలో ఈ నెల 14, 15 తేదీల్లో ఆరోగ్య జీవితానికి నాడి శోధన అనే అంశంపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఇండియన్ ఓం వ్యవస్థాపకుడు మాకాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు ఆల్టర్నేటివ్ మెడిసిన్‌లో డిప్లొమా, డిగ్రీ, యోగా నిపుణులు, ఫిజియో థెరపిస్టులు, వైద్య రంగంలో పనిచేస్తున్న వైద్యులు అర్హులని తెలిపారు.

ఉచిత షుగర్ పరీక్ష శిబిరం నేడు

ఈడుపుగల్లు (కంకిపాడు): ఈడుపుగల్లులో ఆదివారం ఉదయం 9 గంటలకు ఉచిత షుగర్ పరీక్ష శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ షేక్ మాబు సుభాని చెప్పారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలి కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విజయవాడ, ఆంధ్రజ్యోతి : విద్యుత్‌మరమ్మతుల కారణంగా మొగల్రాజపురం ప్రాంతంలో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ మురళీమోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బందరురోడ్డు, మాంటిస్సోరి కాలేజీ రోడ్డు , టెంపుల్ వీధి, దండమూడిరాజగోపాలరావు స్టేడియం, టీటీడీ కళ్యాణ మండపం, సీపీ ఆఫీసు, కలక్టర్ ఆఫీస్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని ఆయన తెలియజేశారు.

రోడ్లపై మట్టి దిబ్బలు

● కాస్త వర్షానికే మునిగిపోతున్న రోడ్లు



కార్ ట్రావెల్స్ రోడ్డులో

మొగల్రాజపురం : మొగల్రాజపురం ప్రాంత రోడ్లలో మట్టి దిబ్బలు నెలల తరబడి అలాగే వుండటం వల్ల వర్షం వచ్చినప్పుడు ఆ మట్టంతా కాల్వలోకి చేరుతోంది. కాల్వలు పూడుకుపోతున్నాయి. నీరు వెళ్లేదారి లేక రోడ్ల మీదకు చేరుతున్నాయి. కొత్తగా భవనాలు నిర్మించే వారు, మరమ్మ తులు చేస్తున్న వారు వ్యర్థాలను అలాగే రోడ్డు మీద డంప్ చేసేస్తున్నారు. సిద్ధార్థ కాన్వెంట్ ఎదురుగా వున్న మూడు రోడ్లలో ఇదే దుస్థితి. వర్షం పడితే మట్టి కరిగి సైడు కాల్వల్లోకి చేరుతోంది. కార్పొరేషన్ సిబ్బంది కూడా కల్వర్టుల వద్ద చెత్తను తొలగిస్తారు కానీ ఈ వీధుల్లో ఉన్న మట్టి దిబ్బలను తొలగింపుపై దృష్టి పెట్టడం లేదు. అధికారులు స్పందించి మట్టి దిబ్బలను తొలగించే కార్యక్రమం చేపట్టాలని వాహనదారులు స్థానికులు కోరుతున్నారు.



సిద్ధార్థ కాన్వెంట్ దగ్గర చౌదరి ప్యాకర్స్ రోడ్డులో

మహిళల్లో మైగ్రేన్ అధికం

● డాక్టర్ చేకూరి మురళి



మాట్లాడుతున్న డాక్టర్ మురళి

పటమట : పురుషుల్లో కంటే స్త్రీలల్లో మైగ్రేన్ (పార్శ్వ) అధికంగా వస్తుం దని డాక్టర్ చేకూరి మురళి తెలిపారు. వాసవ్య నర్సింగ్ హోమ్‌లో శనివారం 'పార్శ్వ నొప్పి' అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లా డుతూ తలనొప్పుల్లో మైగ్రేన్ అధిక బాధను కలిగిస్తుం దన్నారు. ఇది వస్తే వికారం అనిపిస్తూ, వెలుగును భరించలేకుండా చేస్తుంద న్నారు. దీనిపై అవగాహన ఉంటే చాలావరకు ఉపశ మనం పొందవచ్చునన్నారు.

మైగ్రేన్‌నిద్ర లేకపోయినా, ఉదయం అల్పాహారం తీసుకోకపోయినా తీవ్రమయ్యే అవ కాశం ఉంటుందని తెలిపారు.. మందులతోపాటు జీవనశైలిలో మార్పులు చేసుకుంటే బాధ తగ్గించుకోవచ్చన్నారు. రాత్రిపూట 6-8 గంటలు నిద్రపోవడం, సమయానికి భోజనం తీసు కోవడం, వ్యాయామం చేయడం, దురలవాట్లకు దూరం గా ఉం డటం మైగ్రేన్ నివారణకు అవసరమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మారు, తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజమే లక్ష్యం

● నందన వనాలుగా శివారు కాలనీలు ● వనం-మనంలో డిప్యూటీ మేయర్ వెంకటరమణారావు



లెనిన్‌సెంటర్‌లో మొక్కలు నాటుతున్న డిప్యూటీ మేయర్ వెంకటరమణారావు

అజిత్‌సింగ్‌నగర్ : భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమా జం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం 'వనం-మనం' మహోద్యమంలా కొనసాగిస్తోందని డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు అన్నారు. శివారు ప్రాంతాలు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీటుగా అభివృద్ధి చెందాయన్నారు. 53వ డివిజన్ అజిత్‌సింగ్‌నగర్ లెనిన్‌సెంటర్‌లో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, రోడ్డు వెంట ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి, ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు. వచ్చే వేసవికి ఈ మొక్కలు ఎండవేడిమిని తగ్గించి, ప్రజలకు ఉపసమనం కలిగిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు జి.శేషంరాజు, నేతలు ఎం.నవీన్, ప్రజారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర కాలనీలో...

పాయకాపురం : 58వ డివిజన్‌లోని విశాలాంధ్రకాలనీలో శనివారం 'వనం-మనం' జరిగింది. కార్పొరేటర్ పైడి తులసి స్థానిక మహిళలతో కలిసి కాలనీలోని పలుచోట్ల మొక్కలునాటారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షుడు మొతుకూరి ఖాసీం, నేతలు పైడి శ్రీను పాల్గొన్నారు.

సీతారామపురంలో...

గుణదల : మొక్కలు నాటడం సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి పోలవరపు చంద్రబాబు అన్నారు. 'వనం-మనం'లో భాగంగా సీతారామపురంలోని పలుకాలనీల్లో ఇంటింటికీ వెళ్లి శనివారం మొక్కలు పంపిణీ చేశారు.

● అజిత్‌సింగ్‌నగర్ మస్జీద్ రోడ్డులో జరిగిన 'వనం-మనం'లో కార్పొరేటర్ మహ్మద్ కరీమునిసా మొక్కలు నాటారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, మైనార్టీ నేత ఎం.డి.రుహుల్లా పాల్గొన్నారు.

విద్యార్థులదే 'స్వచ్ఛ' భారత్ బాధ్యత



పాఠశాల గదులను శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

లబ్బీపేట : సమాజానికి స్వచ్ఛభారత్ అవశ్యకత ఉందని వివరించే బాధ్యత ప్రతి విద్యార్థిపై వుందని అది వారికే సాధ్యమని సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విజయలక్ష్మి అన్నారు. కళాశాలలో శనివారం విద్యార్థినులు, అధ్యాపకులు స్వచ్ఛబారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌ను సాధించడానికి స్వచ్ఛమహిళా సిద్ధార్థ తొలి అడుగు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలోని అన్ని విభాగాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వచ్ఛ తరగతి బహుమతులను విద్యార్థినులకు అందజేశారు.

హ్యాపీ సండే భారం భరించలేం

గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం

విజయవాడ రూరల్: పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారాన్ని మోపే హ్యాపీ సండే కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రతి వారం హ్యాపీ సండే నిర్వహించటం వల్ల వేలాది సెలవు దినాన్ని కోల్పోవటమే కాకుండా తమపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు నివేదించినా ఏమాత్రం పట్టించుకోవటం లేదని తెలిపారు. విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సంఘం జిల్లా సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో హ్యాపీ సండే నిర్వహణ, కార్యదర్శులపై అదనపు భారం తదితర వాటిపై చర్చించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ హ్యాపీ సండే కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులపై రెవెన్యూ, మండల పరిషత్ అధికారుల పెత్తనం పెరిగిపోయిందన్నారు.

ఈ సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షుడు డీవై దాసు, రాష్ట్ర నాయకుడు రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, విజయవాడ డివిజన్ అధ్యక్షుడు జీబీ శ్రీనివాసరావు, కోశాధికారి కోటేశ్వరరావు, నాయకులు మస్తాన్‌రావు పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

కానూరు (పెనమలూరు రూరల్): ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కానూరులో శనివారం 200 మందికి ఉచితంగా వైద్య పరీ క్షలు నిర్వహించారు. బీపీ, షుగరు, రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు దోనేపూడి రవికిరణ్, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.